RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న | కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 90 | గురువారం , జూలై 17 , 2025 , | పేజీలు -20 | వెల : 5/-




తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు

# చెక్

- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం
- సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ
- ఇచ్చిపుచ్చుకునే వాతవరంలో చర్చలు జరిగాయన్న నిమ్మల

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావర ణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను మిగతా 2లో...

దసరా నాటికి ఉప్పల్

## ఫ్లై ఓవర్ పూర్తి



- పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక మిగతా 2లో...



## పహల్గామ్ దాడిలో సంచలన విషయాలు

- హంతక మూఠా సంతోషంతో గాల్లోకి నాలుగు రౌండ్లు కాల్పులు

**శ్రీనగర్,జూలై16 :** పహల్గామ్ ఉగ్ర దాడి యావత్తు దేశాన్ని కాకుండా ప్రపంచాన్ని కలవరపాటుకు చేసింది. నలుగురు ముష్కరులు తుపాకులతో చెలరేగిపోయారు. మహిళలు, పిల్లల్ని వదిలేసి భర్తలను చంపేశారు. ఇలా 26 మందిని ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్నారు. ఇక ఈ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన స్థానికులను అరెస్ట్ చేశారు. అలాగే సంఘటనాస్థలిలో ఉన్న ప్రత్యక్ష సాక్ష్యులను అధికారులు విచారించారు. అయితే పహల్గామ్‌లో ఉగ్రవాదులు తమ పని పూర్తి చేశాక.. సంతోషంతో గాల్లోకి నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షి ఒకరు అధికారులకు వెల్లడించాడు.

బనకచర్లపై భేటీలో

## చర్చకు రాలేదు

- అపెక్స్ కమిటీ కాదు కనక ప్రస్తావించలే
- కృష్ణా, గోదావరి జలాలపై ఉన్నతస్థాయి కమిటీ
- టెలమెట్రీల ఏర్పాటుకు ఇరు రాష్ట్రాలు అంగీకరాం
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం మిగతా 2లో...

## ఢిల్లీ స్కూళ్లకు బాంబు బెదిరింపులు

- ఫేక్ బెదిరింపులకు పాల్పడ్డ 12 ఏళ్ళ బాలుడి అరెస్ట్

**న్యూఢిల్లీ,జూలై16:** దేశ రాజధాని ఢిల్లీలో పలు స్కూళ్లకు వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. బుధవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. బుధవారం ఉదయం ఢిల్లీలోని ఐదు ప్రైవేట్ స్కూళ్లకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ రావడం కలకలం రేపింది . దీంతో అధికారులు వేగంగా స్కూళ్లను ఖాళీ చేయించారు. పెద్ద ఎత్తున భద్రతా తనిఖీలు చేపట్టారు అధికారులు. ఢిల్లీలోని స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం ఇది వరుసగా మూడో రోజు కాగా.. ఇప్పటిదాకా వచ్చిన బెదిరింపులు అన్నీ ఫేక్ అని పోలీసులు తేల్చారు.

మహిళలకుస్వయం

## ఉపాధి పథకాలు

- కోటిమందిని కోటీశ్వరులు చేసే బాధ్యత
- పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి
- ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి,తెలంగాణ పత్రిక :** మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటు–చేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల మిగతా 2లో...



## బనకచర్లపై చర్చ జరగలేదని అంటూరా ?

- సిఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ రావు మండిపాటు

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో మొదటి అంశమే బనకచర్ల అని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ.. బనకచర్ల ప్రస్తావనే రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని మిగతా 2లో...

రాజకీయ అవకాశం దక్కని కులాలకు

## పదవులు

- 42శాతం రిజర్వేషన్లలో ఆయా కులాలకు పెద్దపీట
- 25వేల మంది బిసిలకు పదవులు దక్కే వరకు పోరాటం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** 25వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. 25వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బుధవారం తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72కులాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు మిగతా 2లో...

సవాళ్లు విసరడం...పారిపోవడం

## రేవంత్ నైజం



- ఇలాంటి వారు పదవుల్లోకి వస్తారని అంబేడ్కర్ ఊహించలేదు
- దళిత బంధు సాధనసమితి సమావేశంలో కెటిఆర్ ఫైర్

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** చర్చలకు రమ్మని సవాళ్లు విసరడం..పారిపోవడం రేవంత్‌కు అలవాటు అయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల పర్వం కొనసా గుతోంది. మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపైకేటీ ఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన దళిత బంధు సాధనసమితి సమావేశంలో రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే ఐదు సంవత్సరాల పాటు– పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని అన్నారు. లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు. రేవంత్‌కు దమ్ముంటే.. మిగతా 2లో...



## టిజిబిజికెఎస్ ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల

- కార్మిక సంఘం నుంచి కవితకు ఉద్వాసన
- కెటిఆర్‌తో సమావేశమైన సంఘం నేతలు
- బిఆర్ఎస్‌కు అనుబంధంగాన కార్మిక సంఏ

వివరాలు 2లో



కాళేశ్వరంలో

## అవినీతి జలగలు

- ఎసిబి దాడులతో పట్టుబడుతున్న అధికారులు
- అవినీతిపై దృష్టి సారించిన ఇడి

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో క్రమ క్రమంగా అవినీతి అధికారుల దోపిడీ వెలుగులోకి వస్తోంది.

వివరాలు 2లో

త్వరలో స్థానిక సంస్థల

## ఎన్నికల షెడ్యూల్

- ఎంపిటిసి,జడ్పీటీసీ స్థానాల ఖరారు
- రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు
- 566 ఎంపీపీ, జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువ డనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీ-సీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది




వివరాలు 2లో

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



(మొదటి పేజీ తరువాయి)

# బనకచర్లపై భేటీలో

రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ- కాదని చెప్పారు. తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడ లేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధ ప్రాతిపదికన టెలీమెట్రీలు ఏర్పాటు చేసేం దుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలి పారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయి స్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభు త్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ- సందర్భంగా టెలీమెట్రీలు ఏర్పాటు చేయా లని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

## దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. తొలుత నిర్మాణ పనులు చేపట్టిన గాయత్రీ సంస్థ తప్పుకోవడంతో పనులను మరో సంస్థకు అప్పగించామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి దసరా నాటికి అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.

## సవాళ్లు విసరడం...పారిపోవడం రేవంత్ నైజం

కూలిందంటున్న మేడిగడ్డ బ్యారేజి మీదనే చర్చ పెడదాం అని.. చర్చకు.. రా అని సవాలు విసిరి చర్చకు వెళితే రేవంత్ రెడ్డి పారిపోయిండని చురకలు అంటించారు. చర్చకు వస్తావా అని పిలిచి పారిపోయిన పిరికి సన్నాసి రేవంత్ రెడ్డి అని సెటైర్లు వేశారు. మరొకసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని సవాల్ విసిరిండని.. రేవంత్ రెడ్డికి తెలివిలేక కాళేశ్వరాన్ని కులేశ్వరం అంటు-న్నారని ఫైరయ్యారు. నాగార్జునసాగర్ కట్టమీద కాదు.. కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసిరారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్న సంగతి రేవంత్‌కు తెలుసునని కేటీ-ఆర్ అన్నారు. ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని కేటీ-ఆర్ ఫైరయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే.. సీఎం రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండని సీఎం పదేపదే అంటున్నారని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏం పీక్కుంటారో చూపిస్తారని కేటీఆర్ చురకలంటించారు. రాజకీయాల్లో తిట్లు- వాడడం తమకు ఇష్టం లేదని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తేనే అర్థమవుతుందని మాట్లాడాల్సి వస్తుందని.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు- మేము కూడా తిట్లు వాడక తప్పడం లేదని వ్యాఖ్యలు చేశారు.

## మహిళలకుస్వయం ఉపాధి పథకాలు

యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు-, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు- చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటు-ందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటు-న్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు- వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా తన శాఖ పరిధిలోని అంశాలపై, ఇతర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు. బడి పిల్లల యూనిఫార్మ్ ల ద్వారా మహిళ సంఘాలకు 30 కోట్లు- ఆదాయం వచ్చిందని తెలిపారు సీతక్క. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లను కూడా చేస్తోందన్నారు. అంబానీ లాంటి కోటీశ్వర్లు నడిపే సోలార్ ప్లాంట్లు- కూడా మహిళ సంఘాలకు ఇస్తున్నామని వివరించారు.

## రాజకీయ అవకాశం దక్కని కులాలకు



దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. అది కేంద్రం పరిధిలో ఉంటుందని, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉందని వ్యాఖ్యానించారు. గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదం ఉందన్నారు. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్ లు కావాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గం అని చెప్పారు.

## బనకచర్లపై చర్చ జరగలేదని అంటారా ?



.. ఆయన మాటలు, చేతలకు పొంతన ఉండదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టు, ఇతర అంశాల పరిష్కారానికే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారని హరీష్ చెప్పారు. రాష్ట్రంలో భాజపా, తెదేపా రిమోట్ పాలన కొనసాగుతోంది. కమిటీ నిర్ణయాన్ని అంగీకరిస్తామని సీఎం రేవంత్ చెప్పడం సబబు కాదన్నారు. బనకచర్లపై కేంద్రం భేటీయే తప్పు.. సీఎం పాల్గొనడం మరో తప్పు. 4 కేంద్ర సంస్థలు తిరస్కరించిన ప్రతిపాదనపై సమావేశం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తూ సీఎం మరణశాసనం రాశారు. బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ- పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్టల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

# టిజిబిజికెఎస్ ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల

**కార్మిక సంఘం నుంచి కవితకు ఉద్వాసన - కెటిఆర్‌తో సమావేశమైన సంఘం నేతలు**

**బిఆర్ఎస్‌కు అనుబంధంగాన కార్మిక సంఘం**



**హైదరాబాద్,జూలై16:** బిఆర్ఎస్ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిజిబిజికెఎస్ నుంచి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితను తొలగిస్తూ పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు టిజిబిజికెఎస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు టిజిబిజికెఎస్‌ను కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం కెటిఆర్‌తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ ఎంఎల్ఎలు, ఇంఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలని కెటిఆర్ దిశానిర్ధేశర చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరఫున ఇంచార్జ్‌గా ఇకపై బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారని ప్రకటించారు. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరఫున ముందుకు తీసుకుపోవాలని, సింగరేణి సమస్యలపై మరింత పెద్దఎత్తున పోరాటం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు- తెలిపారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు- అనేక ఇతర రూపాల్లో ఒత్తిడి తీసుకురావాలని దిశానిర్ధేశర చేవారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకుపోవాలని కెటిఆర్ సూచించారు. పది సంవత్సరాల కాలంలో సింగరేణితో పాటు- ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏ-కై-క లక్ష్యంతో కెసిఆర్ పనిచేశారని తెలిపారు. కేవలం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ-కరణలను బిఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అడ్డగోలుగా అమలు చేయడానికి వీలుకాని హామీలు ఇచ్చిన తీరుగానే సింగరేణికి కూడా మోసం చేసిందని, ఈ అంశాలను కార్మికుల దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించినట్లు- పేర్కొన్నారు. సింగరేణి గనుల ప్రైవేటీ-కరణ కోసం బిజెపితో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై గళమెత్తాలని తెలిపారు.

# కాళేశ్వరంలో అవినీతి జలగలు

**ఎసిబి దాడులతో పట్టుబడుతున్న అధికారులు**

**అవినీతిపై దృష్టి సారించిన ఇడి**



**హైదరాబాద్,జూలై16:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో క్రమ క్రమంగా అవినీతి అధికారుల దోపిడీ వెలుగులోకి వస్తోంది. ఎసిబి దాడులతో ఒక్కొక్కరి బాగోతం బయటపడుతోంది. అక్రమంగా వందల కోట్లు దిగమింగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ-దశల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా ప్రచారం పొందింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అక్రమాలు, నాణ్యతా లోపాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. మెడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్లు కుంగిపోవడం, నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలను నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రమయ్యాయి. ఈ విషయంపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ విచారణ జరుపుతోంది. ఈడీ ఈ కేసులో నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంతో సహా 10 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించగా, దాదాపు 200 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించారు. ఇందులో విల్లాలు, ఫ్లాట్‌లు, ఓపెన్ ఎ÷-లాట్‌లు, వాణిజ్య భవనాలు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం వంటివి ఉన్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాజెక్టులో పనిచేసిన మరికొంత మంది ఇంజనీర్లపై కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో ఖరీదైన డెస్టినేషన్ వెడ్డింగ్‌లు నిర్వహించడం వంటి అక్రమాలపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు, ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ సహా పలువురిపై ఆరోపణలు ఉన్నాయి.ఈడీ దృష్టి ఇప్పుడు మురళీధర్ రావు కొడుకు అభిషేక్ రావు నడుపుతున్న కంపెనీలపై కూడా ఫోకస్ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధిత లావాదేవీల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టు-బడులుగా మళ్లించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈ పెట్టు-బడులపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ కేసులో ఏసీబీ గుర్తించిన ఆస్తులు, లావాదేవీల వివరాలను ఈడీ అధికారులు కోరనున్నారు. క్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు ప్యాకేజీలలో పనిచేశారు. ఆయన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో 4500 చదరపు అడుగుల ఫ్లాట్, విల్లా, 19 రెసిడెన్షియల్ ఎ÷-లాట్‌లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, హోటల్ పెట్టు-బడులు వంటి ఆస్తులు గుర్తించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, శ్రీధర్ తన కొడుకు పెళ్లి కోసం థాయ్‌లాండ్‌లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి డెస్టినేషన్ వెడ్డింగ్ నిర్వహించారు. ఈ ఖర్చులపై ఈడీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ లావాదేవీల వెనుక ఉన్న ఆర్థిక వనరులను గుర్తించేందుకు విచారణ చేపడుతోంది. మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ కూడా ఈ కేసులో ఆరోపణలను ఎదుర్కొంటు-న్నారు. ఏసీబీ ఏప్రిల్‌లో ఆయనను అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా, విలాసవంతమైన విల్లాలు, భూములు, బంగారు ఆభరణాలు, బ్యాంక్ డిపాజిట్లు- వంటి ఆస్తులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అక్రమ లావాదేవీల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు- ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మొదటిసారిగా ఈడీ నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టు నిధులను అక్రమంగా సొంత కంపెనీల్లో, విదేశీ ఖర్చుల్లో పెట్టు-బడులుగా మళ్లించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈడీ, ఏసీబీ నుంచి మురళీధర్ రావు, నూనె శ్రీధర్, హరిరామ్ నాయక్‌లకు సంబంధించిన అవినీతి కేసు వివరాలను కోరనుంది. ఈ విచారణ ద్వారా, ప్రాజెక్టు నిధుల దుర్వినియోగం, బినామీ లావాదేవీలు, అక్రమ ఆస్తుల సముపార్జన వంటి అంశాలను లోతుగా పరిశీలించనుంది.

# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

**ఎంపిటిసి,జడ్పీటిసీ స్థానాల ఖరారు**

**రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు**

**566 ఎంపీపీ, జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు**

**హైదరాబాద్,జూలై16:** త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీ-సీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది .జడ్పీటీసీ, ఎంపీటీ-సీ స్థానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీ-సీ స్థానాలు.. 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు- తెలిపింది. 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూఎన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూన్సీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది. మొత్తం 566 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. ఈ స్థానాలు




ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీ-సీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 539 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్‌లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది.ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీ-సీ, ఎంపీటీ-సీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీ-సీలు జిల్లా యూనిట్లుగా, జడ్పీ చైర్పర్సన్‌లు రాష్ట్ర యూనిట్‌గా పరిగణించబడతాయి. ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను అమలు చేయడానికి ఒక ఆర్డినెన్స్ జారీ చేయనుంది. దీనిని రాష్ట్ర గవర్నర్‌కు పంపించారు. ఈ ఆర్డినెన్స్ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులో కేవియట్‌లను దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలక పోటీ-గా ఉంటాయి. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో తమ పట్టును బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# రాష్ట్ర గవర్నర్ కు ఘన స్వాగతం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 16:నిజామాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఉదయం 11.05 గంటలకు డిచ్పల్లిలోని పోలీస్ బెటాలియన్ కు చేరుకున్న గవర్నర్ ను ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. రాజ్యసభ సభ్యులు కేఆర్. సురేష్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, బెటాలియన్ కమాండెంట్ సత్యనారాయణ, తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి తదితరులు గవర్నర్ కు సాదర స్వాగతం పలికారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, బెటాలియన్ గెస్ట్ హౌస్ ఆవరణలో ఉన్నతాధికారులతో కలిసి గవర్నర్ మొక్కలు నాటారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రత్యేక కాన్వాయ్ లో గవర్నర్ తెలంగాణ విశ్వ విద్యాలయానికి చేరుకుని, స్నాతకోత్సవంలో పాల్గొన్నారు.గవర్నర్ పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నేతృత్వంలో జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# సిపిఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి



కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 16 : కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి ఏ.విట్టల్ గౌడ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)22వ జిల్లా మహాసభ నిజామాబాద్ నగరంలోని ప్రగతి మున్నూరు కాపు సంఘంలో జులై 19 బుధవారం నాడు ఉదయం 10:30 గంటలకు సమావేశాన్ని ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందన్నారు. కోటగిరి ఉమ్మడి మండలాల పార్టీ నాయకులు జిల్లా మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ మండల నాయకులు నల్ల గంగాధర్ గోపి తోట సాయిలు పాషా తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఇసోజిపేట లో బోనాల పండుగ మాజీ ఎంపిటిసి సీనియర్ నాయకుడు రవికుమార్



పుల్కల్ జూలై 16 (తెలంగాణ పత్రిక): ప్రతినిధి నేడే ఇసోజి పేట గ్రామంలో గ్రామ దేవతలకు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని గ్రామ మాజీ ఎం.పీ.టీ.సీ. నాయకుని రవికుమార్ అన్నారు .గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించినట్లు రవికుమార్ తెలిపారు. గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ పని పాటల వారికి ఎవరి పని వారు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని బోనాల పండుగలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని సూచించారు .ఈ సమావేశంలో కాంగ్రెస్. బి.ఆర్.ఎస్. పార్టీల నాయకులు గ్రామ పెద్దలు బొంతి రెడ్డి గారి సుఖేందర్ రెడ్డి. నాయకుని సతీష్. బొంతి రెడ్డి గారి నారాయణరెడ్డి మాజీ ఉప సర్పంచ్.చాకలి ఎల్లయ్య . మున్నూరి మాణిక్యం. శివనోల్ల గణపతి. చర్ల యాదిరెడ్డి. బేగరి రవికుమార్. నాయి కోటి ఆంజనేయులు. చాకలి శంకర్. తలారి యాదగిరి.గంగారెడ్డి. రామచంద్రారెడ్డి. నీరుడి శ్రీనివాస్. జైన వీరేశం.మధుసూదన్ .నిరుడి కృష్ణయ్య .పొట్టిగారి సూరయ్య .మంగలికిష్టయ్య. చింతలపల్లి భూమయ్య. పంబళ్ల నాయుడు. కుమ్మరి శ్రీనివాస్. గౌండ్లచిన్న కిషన్ గౌడ్. గోల విట్టల్. గ్రామానికి సంబంధించిన కుల సంఘాల నాయకులు యువకులు పాల్గొన్నారు

# షిరిడిహిల్స్ లో వనమహోత్సవం లో మొక్కలు నాటిన మేయర్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: ప్రతీ ఒక్కరూ ఇంటింటికి మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలను జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ జోనల్ కమిషనర్ బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి మేయర్ బుధవారం వన మహోత్సవం సందర్భంగా గాజులరామారం డివిజన్ షిరిడీ హిల్స్ కమిటీ హాల్ పార్కులో చెట్లను నాటి, బోరును ప్రారంభించారు. షిరిడి హిల్స్ కాలనీ అసోసియేషన్ నాయకులు, కైలాస్ హిల్స్ అసోసియేషన్ సాయి నేత శ్రీనివాస్ రెడ్డి జగదీశ్ రెడ్డి శ్రీనివాస్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొని మేయర్ విజయలక్ష్మి కి కాలనీ అభివృద్ధి కార్యక్రమాల గురించి కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాలనీ అసోసియేషన్ వారు ఇంటింటికి చెట్లను పంపిణీ చేసి వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




వేములవాడ అర్బన్, జూలై,16, తెలంగాణ పత్రిక :మెప్మా ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని మారుపాక వద్ద సర్వే నంబర్ 339 లో ఉన్న ఎకరం ప్రభుత్వ భూమిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలం హద్దులు సిద్ధం చేయాలని, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు పెట్రోల్ బంక్ నిర్మాణ ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పర్యటనలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డీటీసీపీఓ అన్సార్,పంచాయతీ రాజ్ ,ఇరిగేషన్ అధికారులు,డిపిఓ తదితరులు పాల్గొన్నారు.

# విద్యానగర్ గ్రామపంచాయతీలో విచ్చలవిడిగా జి ప్లస్ త్రీ కట్టడాలు

- చూసి ఉన్నట్టుగా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ అధికారులు
- తక్షణమే స్పందించి రోడ్డుకు అడ్డం ఉన్న ఇసుకను కంకర్ను తీసివేయాలి



చుంచుపల్లి మండల రిపోర్టర్ జూలై 16 (తెలంగాణ పత్రిక) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని. విద్యానగర్ గ్రామపంచాయతీలో. ఆంజనేయస్వామి గుడి పక్కన. బౌల అంతస్థుల నిర్మాణం జరుగుతున్న గాని. గ్రామపంచాయతీకారులు సూచిస్తున్నట్టుగా వ్యవహరిస్తున్నారు. అదే కాకుండా. దర్జాగా కంకర ఇసుక రోడ్డు మీద పోసి. ప్రజలకు ఇబ్బందికరంగా. ఉన్నా గాని పట్టించుకోని అధికారులు. గతంలో ఎన్నో వాహనాలు యాక్సిడెంట్ జరిగినాయి. తక్షణమే విద్యానగర్ కాలనీ ఈవో స్పందించి. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజల కోరుకుంటున్నారు. 1/70 యాక్ట్ లో బౌల్ అంతస్థలకు పర్మిషన్ లేకపోయినా గాని. యథాచిక కట్టడాలు జరుగుతున్నాయి. గతంలో తెలంగాణ పత్రికలో. పలు వార్తలు ప్రచురించిన గాని అధికారులు నమ్మకు నేనెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఇకనైనా స్పందించి. నోటీసులు ఇచ్చి. అక్రమ కట్టడాలను ఆపాలని. ఆ ప్రాంత ప్రజలు వేడుకుంటున్నారు. అసలు కట్టడాలు కట్టడానికి కారణం ఏంటి ప్రజలు అడుగుతున్నారు. అసలు పర్మిషన్ ఎందుకు ఇచ్చారు. పరమేష్ నీకు అయితే నోటీసులు ఎందుకు ఇవ్వట్లేదు అని ఆ ప్రాంత ప్రజలు అడుగుతున్నారు. దానికి సమాధానం విద్య నగర్ గ్రామపంచాయతీ ఈవో సమాధానం చెప్పాలని. లేని పక్షులు లేని పక్షంలో జిల్లా అధికారులను. ఫిర్యాదు చేయాల్సి వస్తుందని. ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా గ్రామ పంచాయతీకారులు స్పందించి. అక్రమ కట్టడాలను ఆపాలని కోరుకుంటున్నారు.

# జేత్వాన్ బుద్ధ విహార్ లో బుద్ధుని విగ్రహా స్థాపన





వాంకిడి జూలై 16 (తెలంగాణ పత్రిక):-వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో మంగళవారం సాయంత్రం భగవాన్ గౌతమ్ బుద్ధుని ప్రతిమను పరం పూజ్య భదంతే భంతే భరద్వాజ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రతిష్ఠిండం జరిగినది. ఈ సందర్భంగా బుద్ధుని ప్రతిమను జ్యోతిబా పూలే సంక్షేమ సంఘం భవనం నుండి జాతీయ రహదారి మీదుగా ఊరేగిస్తూ బౌద్ధ సాంప్రదాయం ప్రకారం బౌద్ధ ఉపాసకులు, ఉపాసికలు ప్రత్యేక ప్రార్థనలు, పూజలు చేసి , బుద్ధిని యొక్క భజన పాటలు ఆలపిస్తూ జేత్వాన్ బుద్ధ విహార్ లో తీసుకుని వెళ్లారు. మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహిస్తున్న 34 వ వర్షవాస్ కార్యక్రమాల్లో భాగంగా ఆరవ రోజు భగవాన్ గౌతమ్ బుద్ధుని పంచ లోహ ప్రతిమను బుద్ధ విహార్ లో ప్రతిష్ఠించినట్లు భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, గౌరవ అధ్యక్షులు,జైరాం ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్, శ్యామ్ రావు దొండుజి దుర్గే,కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ అధ్యక్షులు శ్యాం రావు లహుజి దుర్గే, ఉప్రే రాజేశ్వర్ రమ బాయి మహిళా మండలి అధ్యక్షురాలు గంగు బాయి,విక్త బాయి,కమల బాయి, కృపా వేణి,నాయకులు దుర్గం మనోజ్, చింటూ, స్వాగత్, వివేక్, అన్నరావు, భీమ్ రావు,లడ్డు, రమేష్ ,మనోజ్, నూతన్ ప్రసాద్, ప్రశాంత్ జాడే మరియు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- రాష్ట్ర ప్రభుత్వ విప్ కామెంట్స్




వేములవాడ జులై 16 తెలంగాణ దినపత్రిక :రాజన్న దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు స్వాగతం పలుకుతున్నాం..రాజన్న ఆలయాన్ని వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తా.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నవంబర్ లో 1000 కోట్లతో వేములవాడ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు అంకురార్పణ చేశారు..రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయానికి 150 కొట్లు కేటాయించడం జరిగింది..
గత ప్రభుత్వం రాజన్న ఆలయానికి ఏటా వంద కోట్లు ఇస్తానని రాజన్న భక్తులను మోసం చేసిందిగత ప్రభుత్వం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి పేరిట రంగురంగుల బ్రోచర్లలో మాత్రమే చూపెట్టారు..మేము అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో చేస్తున్నాం..మూడవ బ్రిడ్జి లేకున్నా వారి వీడియోలో బ్రిడ్జి ఉన్నట్టు దాని పైనుండి వాహనాలు వెళ్ళినట్లు చూపెట్టి రాజన్న భక్తులను వేములవాడ ప్రజలను మోసం చేశారు..ఇదే రాజన్న తంతేలా మీద నా లాగ్గం ఇక్కడే అయ్యింది నా అత్త గారు కొదురుపాక అని ప్రజలను మబ్యపెట్టారు..2014 కు ముందు రాజన్న ఆలయం ఎలా ఉందో ఇప్పుడు కూడ అలానే ఉంది.. ఒక్క పాత ఇటుక తీసి కొత్త ఇటుక పెట్టింది లేదు..గతంలో పిసిసి హోదాలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాడు..మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం 35 కోట్లతో అన్నదాన సత్రం, 47 కోట్ల తో రోడ్డు వెడల్పు 6 కోట్లు మూడవ బ్రిడ్జి కీ,76 కోట్లతో ఆలయ అభివృద్ధి , మూల వాగులో, గుడి చెరువులో మురికి నీరు కలవకుండా 9 కోట్లతో పనులు చేపడుతున్నాం..
పట్టణ అభివృద్ధి దేవాలయ అభివృద్ధి సమాంతరంగా చేస్తున్నాం..
ముఖ్యమంత్రి జిల్లాకు సంబంధించిన మంత్రుల సహకారంతో అభివృద్ధి చేస్తున్నాం..రాజన్న ఆలయ పరిధిలో 50 ఎకరాలతో సువిశాలమైన గోశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది..
మొన్నటి క్యాబినెట్లో వేములవాడ గోశాల నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగింది..అధునాతన గోశాల నిర్మాణానికి క్యాబినెట్లో తీర్మానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి రాజన్న భక్తుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నా.
రాజన్న ఆలయ, పట్టణ అభివృద్ధి లో అందరి సూచనలు సలహాలతో ముందుకు పోతున్నాం..శృంగేరి పీఠం వారి ఆలోచనకు అనుగుణంగా వారి అనుమతులతో త్వరలోనే భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులు ప్రారంభం చేయడం జరుగుతుంది..రాజన్న సన్నిధిలోకి వచ్చే భక్తులకు శీఘ్రమైన దర్శనం కలిగేలా సకల ఏర్పాట్లు చేస్తాం..

# ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం

- ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుంది
- టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు



మెట్ పల్లి జూలై 16(తెలంగాణ ప్రతిక ప్రతినిధి):ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 21 లక్షల 93 వేల విలువగల 42 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం సుజిత్ రావు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు యండి షాకీర్,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్, ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కుంటాల వికాస్ ,వెంకట గిరి,మామిడి రాజశేఖర్ రెడ్డి,జాఫర్,ఇప్పపెల్లి గణేష్,జిందం ప్రకాష్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,మజ్జు,సమీర్ సర్కార్,ఎట్టెం మల్లేష్,దామ రాజేష్,మొగిలి రాజేందర్,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షన్లు

- విద్యార్థుల సంఖ్యకనుగుణంగా డెస్క్ బెంచీలు ఏర్పాటు చేయాలి.
- మారుపాకలోని ప్రభుత్వ స్కూళ్లలో ఆకస్మిక తనిఖీ.
- సైన్స్, సోషల్, మ్యాథ్స్ పాఠాలు బోధన.
- ఉపాధి హామీ కింద ప్రహరీ నిర్మించాలి.
- లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలి.
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.





వేములవాడ అర్బన్, జూలై,16, తెలంగాణ పత్రిక :జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షన్లు అందుబాటులోకి రానున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలోని అంగన్వాడి , ప్రీప్రైమరీ,ప్రైమరీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి శుభ్రం చేయించాలని పంచాయత్ సెక్రటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు.బడి బాట కార్యక్రమం లో ఏమి చేశారని ప్రశ్నించారు.ప్రైమరీ స్కూల్లోని తరగతి గదిలో విద్యార్థుల బెంచీలు సరైన క్రమంలో ఏర్పాటు చేసి వారికి వీలైనంత సువిశాల గదిని కేటాయించాలని, రంగులు వేయించాలని సూచించారు.ఉపాధి హామీ కింద ప్రహరీ గోడ నిర్మించాలి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డెస్క్ బెంచీలు లేకపోవడం గమనించి వెంటనే ఇతర పాఠశాలల్లో అధికంగా ఉన్న వాటిని ఇక్కడికి వెంటనే తెప్పించి, ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలకు సరైన ప్రహరీ ఉపాధి హామీ కింద నిర్మించాలని అధికారులను ఆదేశించారు.సైన్స్, సోషల్, మ్యాథ్స్ పాఠాలు బోధనవిద్యాలయంలోని 8,9,10 విద్యార్థులకు సైన్స్, సోషల్ మ్యాథ్స్ పాఠాలు బోధించారు.విద్యార్థులను ప్రశ్నలడిగి సమాధానాలు రాబట్టారు విద్యార్థులకు సరైన విధంగా విద్యాబోధన చేయవలసిందిగా ఉపాధ్యాయులకు ఆదేశించారు.
లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలిఅంగన్వాడీ కేంద్రం లోని పిల్లల బరువును చెక్ చేశారు. పాఠశాల పరిసరాలు మొ త్తం కలియతిరిగి పరిశుభ్రంగా లేకపోవడం గమనించి వెంటనే శుభ్రం చేయించాలని పేర్కొన్నారు.అంగన్వాడి భవనం వాటర్ లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలని ఆదేశి ంచారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వంటగదిని ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు

**తెలంగాణ పత్రిక జులై 16 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సూర్యాపేట ఎం ఎల్ ఎ జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.నిన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ రోజు పెద్ద ఎత్తున ఎదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల మంది మేలు కోరే మంచి మనసున్న పొంగులేటి.శ్రీనన్న పై జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు ఇంకోసారి చేస్తే సహించేది లేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.శ్రీనన్న అంచలంచెలుగా ఎదుగుతున్నది చూసి



ఓర్వలేకనే దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్నారని దుయ్యబట్టారు.శ్రీనన్న చరిష్మా ఏంటో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు.నిత్యం ప్రజలతో మమేకమయ్యే శ్రీనన్న పై నిందలు వేయడం హేయమైన చర్య అని ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడకపోతే జగదీశ్వర్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని సురేష్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మార్కెట్ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షురాలు హారిక నాయుడు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ధారావత్.రామ్మూర్తి నాయక్,కందుకూరు.వెంకట నారాయణ,అంబటి.సుబ్బారావు,తమ్మినేని.నవీన్,బిఅజ్మీరా.అశోక్ నాయక్,బానోత్.కిషోర్ నాయక్,వెంపటి.రవి,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్.కిరణ్ కుమార్,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ఎ ఎం సి డైరెక్టర్లు,మున్సిపల్ కాంగ్రెస్ దుంపల గోపి నాయకులు, అనుబ ంధ సంఘాల కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక వెనుకబాటుకు గురి అవుతున్న వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ విధానం

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 16 :**జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రాజ్యాంగంలో దళితులు,గిరిజనులకు జనాభా ప్రాతిపదికన నిర్దేశించినట్లు బలహీన వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగం లో స్పష్టంగా పేర్కొన్నారు.ఇంపీరియల్ డాటా ద్వార రిజర్వేషన్ పొందే వారినీ గుర్తించాలని,సామాజిక వెనకబాటుతనంకు గురి అవుతున్న వర్గాలను వారీ జనాభాకు అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా నిర్ధారించాలని కోర్టు నిర్దేశించింది.రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు అనేది కూడా ఒక అంశం.ఉమ్మడి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ 34 శాతం అమలు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి రిజర్వేషన్లు 50 శాతం మించుతున్నాయని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్లు 23 శాతానికి కుదించింది. డెడికేటెడ్ కమిషన్ వేయకుండా రిజర్వేషన్ కుదించడం పై బిఆర్ఎస్ పార్టీ బాధ్యత వహించాలి.బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే స్థానిక ఎన్నికల్లో డెడికేషన్ కమిషన్ ద్వారా సామాజిక వెనకబాటుకు గురి అవుతున్న వారిని గుర్తించి, రిజర్వేషన్లు అమలు చేస్తామని నివేదిక ఇచ్చారు.రిజర్వేషన్ అమలు చేసేందుకు ఏవిధమైన చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం చేసింది.సకాలంలో అమలు చేస్తే ఈ సమస్య వచ్చేది కాదు.సామాజిక వెనుకబాటుకు గురి అవుతున్న వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ విధానం.సాంకేతిక సమస్యలు ఎదురుకాకుండా డెడికేటెడ్ కమిషన్ సామాజిక వెనకబాటు గురి అవుతున్న వారు 56 శాతం గా పేర్కొనగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు శాసన సభ, శాసన మండలిలో ఆమోదం తెలిపి,గవర్నర్ పరిశీలించి నివేదిక రాష్ట్రపతికి పంపారు.మూడు నెలలు అవుతున్న రాష్ట్రపతి ఎటువంటి నిర్ణయం ప్రకటించలేదు.ఏ బిల్లు అయిన రాష్ట్రపతి









మూడు మాసాల్లో నిర్ణయం తీసుకోకుంటే అమలు చేసినట్లే అని సుప్రీమ్ కోర్టు తీర్పు ఇచ్చింది.రిజర్వేషన్లు షెడ్యూల్ 9లో చేర్చబడితే చట్టబద్దత వస్తుంది.రాష్ట్ర శాసన సభ, శాసన మండలి లో బీజేపీ మద్దతు తెలిపి,9 వ షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదు.న్యాయ పరమైన సమస్యలు తలెత్తకుండా షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉండగా,కేంద్ర ప్రభుత్వం తన బాధ్యత విస్మరించింది.రాష్ట్రంలో రిజర్వేషన్ అమలు బిల్లు కు బీజేపీ మద్దతు తెలిపి జాతీయ ఓబీసీ నాయకులు 42 శాతం రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి వద్ద ఉండగా ఆర్డినెన్సు ఎలా తీసుకు వస్తారంటూ ప్రశ్నిస్తుండడం విడ్డూరంగా ఉంది.బీఆర్ఎస్ డెడికేషన్ కమిషన్ వేయకుండా నిర్లక్ష్యం చేయడం తో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తో సామాజిక వెనకబాటు కు గురి అయిన వారి హక్కులు కల్పించేందుకు చొరవ తీసుకుంది.

సెప్టెంబర్ చివరి నాటికి ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు నిర్దేశించింది.స్థానిక సంస్థల ఎన్నికల జాప్యం తో కేంద్రం నుండి రావాల్సిన నిధులు పొందలేకపోతున్నాం.సామాజిక న్యాయం కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి,సామాజిక వెనకబాటుకు గురి అవుతున్న వారికి హక్కులు కల్పించాలి అని సంకల్పంతో అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి, రాష్ట్ర ప్రభుత్వం బిల్లు రాష్ట్రపతికి నివేదించింది.42 శాతం స్థానిక సంస్థల్లోనే కాదు విద్య,ఉద్యోగాల్లో కూడా 42 శాతం అమలు చేస్తాం.బలహీన వర్గాల ప్రజలు 42 శాతానికి అదనంగా మరో 16 శాతం పొందే అవకాశం ఉంది.33 శాతం ఓపెన్ కేటగిరీ లో కూడా బీసీ లు కూడా పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు కోసం కాంగ్రెస్ పార్టీ సంకల్పంతో పని చేస్తుండగా ఎక్కడ కాంగ్రెస్ కు పేరు వస్తుందో అని విమర్శించడం దురదృష్టకరం.ఈ డబ్ల్యు ఎస్ కోసం రాజ్యాంగం సవరణ చేసినట్టు,బీజేపీ బలహీన వర్గాలకు రిజర్వేషన్స్ అమలుకు నిర్లక్ష్యం ఎందుకు.రాజ్యాంగ నిబంధనలను అనుగుణంగా డా.అంబేద్కర్ దూరదృష్టి తో చేపట్టిన రిజర్వేషన్ల అమలుతో సామాజిక న్యాయం సాధ్యం.రిజర్వేషన్ బంతి బీజేపీ కోర్టులో ఉంది.9 వ షెడ్యూల్ లో చేర్చాల్సిన బాధ్యత బీజేపీ పై ఉంది.బీజేపీ 9 వ షెడ్యూల్ చేర్చకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గముగా ఆర్డినెన్సు కు తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్ళాల్సి వస్తుంది.ఆర్డినెన్స్ తీసుకురావడానికి బీజేపీయే కారణం.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయం చేసే ప్రయత్నం చేయకుండా సామాజికంగా వెనకబాటుతనానికి గురి అవుతున్న వారికి సామాజిక న్యాయం కల్పించేలా అందరూ సహకరించాలి అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాపనులను పరిశీలించిన కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**మల్లాపూర్ జూలై 16 (తెలంగాణ పత్రిక) :** ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులు లను ప్రారంభించేలా అధికారులు చూడాలి ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇండ్లనిర్మాణాలను కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల



నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మెట్ పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ హౌసింగ్ పిడి ప్రసాద్.మల్లాపూర్ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి మల్లాపూర్ తహసిల్దార్ రమేష్. మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

- ప్రభుత్వమే జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి
- టిడబ్ల్యూజేఎఫ్ రాజేంద్రనగర్ నియోజకవర్గం
- ప్రధాన కార్యదర్శి ఇలిటం. బుచ్చన్న

**రాజేంద్రనగర్ ప్రతినిధి, జులై 15 తెలంగాణ పత్రిక :**ప్రేరేపిత ఉన్మాదులు మీడియా సంస్థల పైన సంస్థ ప్రతినిధులపైన దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఇలిటం. బుచ్చన్న అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై, క్యూ న్యూస్ కార్యాలయం పైన ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అనుచరులు దాడులు చేసిన నేపథ్యంలో ప్రధాన కార్యదర్శి ఇలిటం.బుచ్చన్న, ఉపాధ్యక్షులు పి. నర్సింహ యాదవ్ తో కలిసి బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అవమానపరిచే విధంగా మాట్లాడారని దాడులు చేశారని చెప్పారు. మల్లన్న పై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా భౌతిక దాడులు చేయడం సరైనది కాదన్నారు. జాగృతి నాయకులు తీన్మార్ మల్లన్నను సిబ్బందిని గాయపరచడంతో పాటు కార్యాలయ ఫర్నిచర్ తుక్కుతుక్కు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల మహా న్యూస్ కార్యాలయం పై బిఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసి బీభత్సం సృష్టించాయన్నారు. ఇలాంటి దాడులు తెలంగాణలో సాధారణ అంశంగా మారిందని తెలిపారు . దాడుల అనంతరం ఎమ్మెల్సీ



కల్వకుంట్ల కవిత తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలని , శాసనమండలి చైర్మన్ తో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. దాడులు చేయకముందే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెళ్తే బాగుండేదన్నారు .అలా కాకుండా తన అనుచరులను ఉసిగొల్పి దాడులు చేయించడం సరైనది కాదన్నారు. ఆధే విధంగా రంగారెడ్డి జిల్లా షాద్నగర్ వార్త దినప త్రిక ఇంచార్జ్ ఖాజా పాషా వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్టులపై కొంతమంది కావాలనే దాడులు చేస్తున్నారని వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏలాంటి వేతనాలు లేకుండా సమాజం హితం కొరకు పనిచేస్తున్న జర్నలిస్టులపైనే దాడులు చేయడం అవివేకమని, భవిష్యత్తులో జర్నలిస్టులపై ఎలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

సమాజంలో అనేక అవినీతికి అక్రమాలు వెలికితీయడం ప్రజాస్వామ్య విలువలు కాపాడడం మీడియా బాధ్యత అన్నారు. ప్రజాస్వామ్య మనుగడకు మీడియా నాలుగో స్తంభమని గుర్తు చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో మీడియా సంస్థల పైన ప్రతినిధుల పైన రాజకీయ పార్టీలు దాడులు చేయడం సర్వసాధారణం అయిపోయిందన్నారు. ఇలాంటి దాడులను ప్రభుత్వం అడ్డుకోవాలన్నారు. సాక్షాత్తు తెలంగాణ ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులను వివిధ సందర్భాల్లో బూతు పదాలను ఉపయోగించి మాట్లాడుతున్నారని తెలిపారు. తెలంగాణ యాస , భాష అంటూ మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా మీడియా ప్రతినిధులు మాట్లాడడం సరి కాదన్నారు. తీన్మార్ మల్లన్న సైతం వార్తలు చదివేటప్పుడు భాష, మహిళల పట్ల తన వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. మహిళల రాజకీయ అంశాల పైన మాట్లాడేటప్పుడు మీడియా ప్రతినిధులు కూడా కొన్ని విలువలు పాటించాలని సూచించారు. ఇప్పటికైనా మీడియా పైన భౌతిక దాడులకు దిగడం కార్యాలయాలను ధ్వంసం చేయడం మానుకోవాలన్నారు. చిన్న కారణాలు చూపించి మీడియా పైనా , మీడియా ప్రతినిధుల పైనా భౌతిక దాడులు జరుగుతున్నందున రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై హత్యాయత్నం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మీడియా పైన భౌతిక దాడులు దౌర్జన్యాలకు దిగితే భవిష్యత్తులో యూనియన్ల కతీతంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు.

# గవర్నర్ కి ఘన స్వాగతం పలికిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 16 :**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం నిజామాబాదుకు విచ్చేసిన సందర్భంగా, నిజామాబాదు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గవర్నర్ ని పుష్పగుచ్ఛంతో ఆత్మీయంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గవర్నర్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అధికారులతో సమావేశమై ప్రజా సంక్షేమం,మౌలిక సదుపాయాల అభివృద్ధి, శాంతి భద్రతల అంశాలపై సుదీర్ఘ చర్చ జరిపారు.

గవర్నర్ పర్యటనకు హాజరైన శాసనసభ్యులు ధన్ పాల్



స ా ం ్ య న ా ం ా య ్ ం ణ మాట్లాడుతు.."గవర్నర్ పర్యటన నిజామాబాదుకు ఎంతో గౌరవ కారణం అని. ఇది జిల్లా అభివృద్ధికి దోహదం చేస్తుందని విశ్వసిస్తున్నట్లు," తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,పోలీస్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గవర్నర్ కి ఘన స్వాగతం పలికారు.

# కుల సంఘాల బోనాల పండగలో పాల్గొన్న దావ వసంత



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 16 :**జగిత్యాల పట్టణం లోని మేరు సంఘం,రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన పోచమ్మ బోనాల పండుగలో మహిళలతో కలిసి బోనం ఎత్తి లోకమాత పోచమ్మ తల్లినీ దర్శించుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.పోచమ్మ తల్లి దయ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మేరు సంఘం మరియు రజక సంఘాల సభ్యులు మహిళలు భక్తులు తదితరులు ఉన్నారు.

# గ్రామ పార్టీ అధ్యక్షుడు రోడ్డ శ్రీనివాస్ పటేల్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**తెలంగాణ పత్రిక జూలై 16రాయికోడ్ :**మండల కేంద్రంలో శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలో రాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ శ్రీనివాస్ పటేల్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జూనియర్ అసిస్టెంట్ ఇందూర్ కృష్ణ ,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సంగమేశ్వర పటేల్ ,వివిధ పార్టీల నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందుపీడీ యసూ యు ధర్నా




**సంగారెడ్డి 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టీ మాణిక్యం :**విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పిడిఎస్యు ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, మరియు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి వరకు తమ ఆందోళన కొనసాగుతుందని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఎన్నిసార్లు ధర్నాలు చేసిన విద్యార్థుల యొక్క ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం ప్రభుత్వ నిదర్శనం కి ఆదర్శమని వారు తెలిపారు. పోయిన కలెక్టర్కు ఇచ్చాము ఇప్పుడున్న కలెక్టర్కు ఇచ్చాము కానీ ఎవరూ పట్టించుకునే నాధుడే లేరని విద్యార్థులు వాపోతున్నారు. ఇలాంటి అప్పుడు కాలేజీలు ఎందుకు విద్యార్థుల చదువులెందుకు రాజకీయ నాయకులు అని చేసుకుంటే సరిపోతుంది కదా అని సురేష్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు అంటే విద్యార్థుల జీవితాలతో ఆడుకునేటువంటి మోసగాళ్లని ఆయన తెలిపారు. ఇకనైనా కలెక్టర్ గారు తమపై దయచూపి రెంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని వారు కోరారు.

# పాతకేరి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల సమర్పణ

**సదాశివపేట,జూలై 16, (తెలంగాణ పత్రిక) :**సదాశివపేట పట్టణం, పాతకేరిలోని స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణం నుండి శ్రీ దుర్గాభవాని మాత మందిరం వరకు శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలను పద్మశాలి కుల బంధువులందరు కలిసి ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి నియోజకవర్గం ఎం ఎల్. ఎ సతీమణి శ్రీమతి చింతా అరుణ, కుమారుడు చింతా సాయినాథ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించి బోనాలను ప్రారంభించారు. పట్టణ పద్మశాలి సేవాసంఘం నాయకులు చింతా ఆనంద్, మధునాల నర్సింలు, చింతా శేఖర్, పట్టణ అధ్యక్షులు మేకల జనార్ధన్ పాల్గొన్నారు. ఆశాడ మాస సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు బోనాలను దుర్గాభవాని మాతకు మరియు ఎల్లమ్మ తల్లికి సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తంగడపల్లి మనోహర్ గౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు చిల్వేరి రవి, కార్యదర్శి కొంగరి ప్రభు, గాజుల కృష్ణ, మాణిక్యం, పరామదాసు, న్యాలం ఫణి కృష్ణ, రుమాండ్ల రాజు, నెల్లి కృష్ణ, ఆర్. ప్రకాష్, జగదీశ్వర్, అమృతం స్వామి, చిల్వేరి వెంకటేశం, బిజ్జరాజు, రామ కృష్ణ, బాబు, కొంగరి నర్సింలు, సోమ శంకర్ మరియు పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.



# ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ ల్లో ఘనంగా బోనాల పండుగ





**బోయినిపల్లి (తెలంగాణ పత్రిక జులై,16) :**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు ఈ రోజు స్కూల్ టీచర్లు విద్యార్థులు బోనాలు తీసుకొని పోచమ్మ దేవాలయం కు వెళ్లి మొక్కులు చెల్లిచుకున్నారు పిల్లలు పోతారాజు ల వేశాధారణ చేసుకొని నృత్యాలు చేస్తూ విద్యార్థులు డాన్స్ లు చేస్తూ గ్రామ ప్రజల ను ఆకట్టుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆనంద్ విద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండగ ఒక విశిష్టతను విద్యార్థులకు వివరించడం జరిగింది. అలాగే ఈ పండుగను ఆషాడ మాసంలో ప్రారంభించి శ్రావణమాసం చివరిదాకా జరుపుకోవడం జరుగుతుంది వర్షాలు బాగా కురవాలని పాడి పంటలు బాగా అభివృద్ధి చెందాలని ప్రజలంతా ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పోతరాజు విన్యాసాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

# మహేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బోడేపూడి రాజా అన్న



**తెలంగాణ పత్రిక జులై 16 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బోడేపూడి రాజా ఆపదలో ఉన్న మహేష్ కుటుంబానికి ఐదు వేల రూపాయలుఆర్థిక సహాయాన్ని అందించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్న మన బోడేపూడి రాజా అన్న ఆపదలో ఉన్న ఎటువంటి కుటుంబానికైనా తన వంతు సహాయాన్ని అందించుకుంటూ వస్తున్న ఆదర్శ స్వభావి ఎంతో మందికి ఆదర్శప్రాయుడు అన్న అంటూ ఎవరు తన దగ్గరకు వచ్చినా లేదనకుండా తన వంతుగా సహాయాన్ని అందించి వారి యొక్క సమస్యలకు పరిష్కారం చూపించే సహాయకారి ఎంతోమందికి మార్గదర్శకుడు యువ నాయకుడు యువనేత ఇలాంటి మరిన్ని సహాయాలు సహకారాలు అందిస్తూ తన పేరుని చిరస్మరణీయంగా నిలుపుకుంటున్నారు బోడేపూడి రాజా.

## అమర్లపూడి వెంకట రత్నం నివాళులర్పించిన కరాటే వేణు



**తెలంగాణ పత్రిక జూలై 16 ( ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మేస్త్రి అమర్లపూడి వెంకటరత్నం నిన్న సాయంకాలం గుండెపోటుతో మరణించడం జరిగింది. ఆయన పార్థివ దేహానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు దొడ్డ నరసింహారావు గారు మాజీ ఉపాధ్యక్షులు బోయిన సైదులు దేగల నరసింహారావు ఎస్ కే ఖాదర్ ఠాగూర్ కోటి మేస్త్రి చింతమల వీరస్వామి చింతమల ఉపేందర్ వేల్పుల మంగయ్య బోయిన ప్రసన్న ఇంకా మిగతా యూనియన్ సభ్యులు మరికొందరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ సేవా సమితి ఆపన్నహస్తం: గుండె సమస్యతో బాధపడుతున్న నిరుపేదకు కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం



**రాయికల్ జూలై 16(తెలంగాణ ప్రతిక):**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సామల్ల లక్ష్మీనారాయణ గుండె సమస్యతో బాధపడుతూ నిరుపేదరికంతో ఆసుపత్రి ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ సేవా సమితి, ఇటిక్యాల వారు చలించిపోయారు.మానవతా దృక్పథంతో స్పందించి, లక్ష్మీనారాయణ కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ, దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సేవా సమితి సభ్యులు జలంధర్, లక్ష్మణ్, వర్ధన్, హరీష్, రాజు, గణేష్, మహేందర్, శ్రీను, రాజు, మధు, వేణు,తదితరులు పాల్గొన్నారు

## ఈరోజు ఎంపీయూపీఎస్ మోత్కులపల్లి పాఠశాలలో టై బెల్టు మరియు పోటోఐడెంటి కార్డ్స్ విద్యార్థులకుజ



**అక్కన్నపేట్ మండల్..16. తెలంగాణ పత్రిక :** అందజేయడం జరిగింది ఈ యొక్క టై బెల్టు మరియు ఫోటో ఐడెంటి కార్డ్స్ లను పెద్ద తండా గ్రామ మాజీ ఉపసర్పంచ్ అయిన గుగులోతు తిరుపతి నాయక్ ఇప్పించడం జరిగింది . ఇంత గొప్ప మనసును చాటుకున్న గుగులోతు తిరుపతి నాయక్ గారికి మా పాఠశాల తరఫున ధన్యవాదములు ఈ కార్యక్రమంలో మోతుకులపల్లి మాజీ సర్పంచ్ గోర్ల కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ మడక రవికుమార్ పెద్దతండ నాయకులు గుగులోతు రాంబాబు నాయక్ జుమ్మిలాల్ నాయక్ తిరుపతి నాయక్, జగదీశ్వర్ , రాజు, పాఠశాల పూర్వ విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## ఆర్ టి ఏ చెక్ పోస్ట్ పైన ఏ సి బి దాడి




**కామారెడ్డి జిల్లా, జూలై 16 (తెలంగాణ పత్రిక)** :కామారెడ్డి జిల్లాలోని ఆర్టిఏ చెక్ పోస్ట్ పై ఏసీబీ అధికారుల దాడులు జరిపారు. బుధవారం ఉదయం ఏసీబీ అధికారులు కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం జంగంపల్లి శివారులో ఉన్న ఆర్టిఏ చెక్ పోస్టులో ఆర్ టి ఏ అధికారులు ప్రైవేట్ వ్యక్తులను పెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు దాడులు జరిపారు. ఒకవైపు ఏసీబీ అధికారులు తనిఖీలు కొనసాగుతుండగా లారీలు ఆపి డ్రైవర్ లు చెక్పోస్ట్ వద్దకు వచ్చి యధావిధిగా మామూలు ఇవ్వడం ఏసీబీ అధికారులు కంటపడ్డాయి. ఒక వాహనానికి 500 చొప్పున మామూలుగా ఏసీబీ అధికారులు నివ్వెర పోయేలా చేశాయి. ఒకవైపు ఏసీబీ దాడులు కొనసాగుతున్న విషయం దూర ప్రాంతాల నుంచి వచ్చే లారీ డ్రైవర్లకు తెలియక మామూలు ఇచ్చే వారు వాహనాలను ఆపి వాహనానికి 500 చొప్పున ఇవ్వడం చూస్తుంటే ప్రతిరోజు జంగంపల్లి ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద ఏ స్థాయిలో మామూలు వసూలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

## ఎత్తొండ పాఠశాలలో స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్ అందజేత

- కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో





**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 16** :బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ నిరుపేద కుటుంబాలలోని ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని మంచి సంకల్పంతో సేవాభావంతో కోటగిరి మండలంలోని ఎత్తొండ జిల్లా ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కనీస సౌకర్యాలు కొరకు వారికి కావలసిన నోట్ బుక్స్ స్కూల్ బ్యాగ్స్ స్థానిక బిజెపి నాయకుల చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ....ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆయన ట్రస్టు తరఫున వారి బృందంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేద కుటుంబాలను అండగా నిలవడం మనందరికీ గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఆయనకు పాఠశాల బృందం తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి విలాస్ బి.శ్యామ్,శివ శంకర్,వెంకటేష్,నగేష్, సంజీవ్,హరీష్, హన్మంతు, రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్ లో మొక్కలను పంపిణీ చేస్తున్న పంచాయతీ సెక్రెటరీ విశ్వ



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 16 (తెలంగాణ పత్రిక) :** ఇంటి పరిసరాలలో పచ్చదనాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిది జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామపంచాయతీ సెక్రెటరీ విశ్వ సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వన మహోత్సవంలో భాగంగా బుధవారం స్థానిక నర్సరీ నుండి తెచ్చిన మొక్కలను మహిళలకు,ప్రజలకు పంపిణీ చేశారు. మొక్కలతో ఇంటి పరిసరాలు పచ్చదనంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి 6 మొక్కల చొప్పున అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, మహిళలు,ప్రజలు పాల్గొన్నారు

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి మరో 10 మందికి ఉపాధి కల్పించాలి
- మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ
- లాభసాటి పామాయిల్ పంట సాగు దిశగా రైతుల దృష్టి సారించాలి
- పెద్దపల్లి పట్టణంలో పర్యటించి పెద్దపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల












**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 16 ( తెలంగాణ పత్రిక) :** మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బుధవారం పెద్దపల్లి పట్టణంలో పర్యటించి గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దాసరి అనసూయ (సీతక్క), ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి.దివ్య, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ రాజ్ ఠాకూర్ లతో కలిసి పెద్దపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని అన్నారు. రాష్ట్రంలో మహిళలు భద్రాచలం, యాదాద్రి, వేములవాడ ఎక్కడికైనా ఉచితంగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయల మహిళలకు వడ్డి లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 670 కోట్ల రూపాయల వడ్డి లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డి లేని రుణాలు అందిస్తామని మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్లు అందించామని అన్నారు. గతంలో అందించిన మంచి కార్యక్రమాలను రెట్టింపు సహాయం ప్రస్తుతం అందిస్తున్నామన్నారు.పామాయిల్ పంట పెద్దపెల్లి జిల్లాలో విస్తారంగా పండించాలని, ఎకరానికి నాలుగు సంవత్సరాలలో 51 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలతో ఆదాయం లభిస్తుందని, పామాయిల్ పంటకు మార్కెట్ సమస్య, కోతుల బెడద, కార్మికుల సమస్య ఉండదని అన్నారు. 25 వేల వరకు పామాయిల్ పంటకు ధర లభించేలా కృషి చేస్తున్నామన్నారు పెద్దపల్లిలో తిరుమాలయ కంపెనీ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తుందని అన్నారు. రాబోయే నెల రోజులలో సిద్దిపేటలో పెద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామన్నారు.మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడం తో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. మంథని కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో మహిళా సంఘాల ద్వారా మెగా వాట్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళల ద్వారా రైతులు పండించిన పంటను మద్దతు ధరతో కొనుగోలు చేశామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు పెద్దపల్లి పట్టణంలో వీ - హబ్ మంజూరు చేశామని, మరో నెల రోజుల్లో దీనిని ప్రారంభిస్తామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వంతో విధానపరమైన చర్చలు జరిపి గోదావరి, కృష్ణ నది జలాల్లో మన హక్కులు కాపాడేందుకు, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించేందుకు చర్యలు తీసుకుంట మన్నారు. మంత్రి దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,అందుకున్న విజయం అందరికి పంచుద్దామనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాల దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగ సంఘం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని మంత్రి అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. గత ఏడాది కంటే 2024-25 సంవత్సరంలో 6 వేల కోట్ల అధికంగా రుణాలు తీసుకున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని మంత్రి తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా మహిళా సంఘాలకు కమిషన్ కింద లక్షల రూపాయల నుంచి కోటి రూపాయలు వరకు వచ్చిందని అన్నారు. 67 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులు ఐక్యంగా ఉండాలన్నారు.మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళా సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కూడా నేడు 4 మహిళ సభ్యులకు కుటుంబాలకు 10 లక్షల రూపాయల చొప్పున చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు.60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలన్నారు. ప్రతి నెలా మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించాలని అన్నారు. దసరా, దీపావళి పండుగకు ప్రభుత్వం ఉచితంగా చీరల పంపిణీ కోసం చర్యలు తీసుకుంటుందన్నారు.మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదగాలని, 10 మందికి ఉపాధి కల్పించాలని అన్నారు. సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ఇప్ప నూనెతో లడ్డు తయారు చేసి పంపిణీ చేస్తే ప్రధాన మంత్రి సైతం మనకి బాత్ లో పొగిడారన్నారు. రంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలు డ్రోన్ వ్యాపారం కూడా చేస్తున్నారని, మహిళలు వివిధ రకాలైన వ్యాపారాలు చేసేందుకు ముందుకు రావాలని ధైర్యంగా ఉండాలని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో 16 వేల 800 స్వశక్తి మహిళా సంఘాలకు 15 కోట్ల 74 లక్షల రూపాయలు వడ్డీ సబ్సిడీ కింద ఇప్పటి వరకు విడుదల చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 67 మంది సంఘ సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 87 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించామని అన్నారు.ప్రతి మహిళ సభ్యురాలికి ప్రమాద బీమా, లోన్ బీమా కల్పించామని, ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కుటుంబ సభ్యులకు 10 లక్షల పరిహారం అందుతుందని, సహజ మరణం పొందితే ఆ సభ్యురాలు పేరిట ఉన్న రుణం గరిష్టంగా 2 లక్షల వరకు మాఫీ అవుతుందన్నారు ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసికు అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో 2189 మహిళలకు నూతన కుటీర వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేశామని, ప్రస్తుతం మహిళల ద్వారా నడుస్తున్న 3150 వ్యాపార యూనిట్ల విస్తరణకు సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు 9 అద్దె బస్సులు పెట్టామని అన్నారు. మంథని, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో పీఎం కుసుమ్ పథకం కింద 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా పెద్దపల్లి పట్టణంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే 15 రోజులలో వీ హబ్ క్రింద ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన శిక్షణ అందిస్తామన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మరోసారి ప్రవేశపెట్టిందని, మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.

లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని అన్నారు. 32 మంది సంఘ సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 41 లక్షల 69 వేల 873 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం మహిళ సంఘాలకు నాణ్యమైన చీరలు అందించాలన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 4521 మహిళా సంఘాలకు 4 కోట్లు 94 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల క్రింద పంపిణీ చేస్తున్నామని అన్నారు. నేడు మహిళా సంఘాలతో బ్యాంకు లింకేజీ కింద 56 కోట్ల 50 లక్షల రూపాయలు, 514 మహిళా సంఘాలకు స్త్రీ నిధి కింద 11 కోట్ల 75 లక్షల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి ఎలిగేడు, జూలపల్లి, ఓదెల , సుల్తానాబాద్ మండల సమాఖ్యల ద్వారా ఆర్టీసీ సంస్థకు ఏర్పాటు చేసిన అద్దె బస్సుల మొదటి నెల ఆదాయం 3 లక్షల 47 వేల 340 రూపాయలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళలే నేరుగా నేడు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేస్తూ 10 మందికి ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పి.వేణు, జే. అరుణ శ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జెడ్పీ సిఈఓ నరేందర్, డీఆర్డీఓ ఎం. కాళిందిని, డిపిఓ వీర బుచ్చయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి కలెక్టర్ ప్రావిణ్య రెడ్డి

- ప్రాథమిక పాఠశాల అంగన్వాడి పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 16 సంగారెడ్డి జిల్లా :**విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి కలెక్టర్ ప్రావిణ్య, గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో సమర్థులైన ఉపాధ్యాయులు ఉన్నారని, వారు విద్యార్థులకు ప్రాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు బుధవారం పటాన్చెరు లోని గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల అంగన్వాడి పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు రిజిస్టర్ స్టోరూమ్ షోరూమ్ ను పరిశీలించారు

ఈ సందర్భంగా పాఠశాలల్లోని ప్రీ ప్రైమరీ విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్య ద్వారా ఆంగ్ల భాష పై విద్యార్థులకు పట్టువచ్చేలా చర్యలు తీసుకున్నది అన్నారు ప్రాథమిక దశ నుండి ఆంగ్ల విద్యను బోధించడం ద్వారా






కార్పొరేట్ పాఠశాలలవిద్యార్థులతో సమానంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించే అవకాశం ఉందన్నారు

ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల లోవిద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## మహిళామణులు ఆర్థికంగా బలపడేందుకు స్వయం సమృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

- 8552 ఎస్ హెచ్ జీ లకు రూ.12 కోట్లు
- ఇందిరా మహిళా శక్తి కింద ఎస్ హెచ్ జీ రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ తిరిగి చెల్లింపు
- ఈ నెల 17 వ తేదీ నుంచి పంపిణీకి అధికార యంత్రాంగం ఏర్పాట్లు
- మహిళా సంఘాల సభ్యుల హర్షం
- ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు






**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 16** :మహిళామణులు ఆర్థికంగా బలపడేందుకు... స్వయం సమృద్ధి సాధించేందుకు జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు(ఎస్ హెచ్ జీ)లు ఇందిరా మహిళా శక్తి కింద తీసుకున్న రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ తిరిగి చెల్లించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. 2024- 2025 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో రుణాలు తీసుకొని, సకాలంలో చెల్లించిన జిల్లాలోని 8552 ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.12 కోట్ల వడ్డీ డబ్బులు పంపిణీ చేయనున్నది.ఈ నెల 17వ తేదీ నుంచి జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు (ఎస్ హెచ్ జీ) 8552 లకు ఈ నెల 17వ తేదీన వేములవాడ నియోజకవర్గంలో ఈ నెల 18వ తేదీన సిరిసిల్ల నియోజకవర్గంలో పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.నాలుగు నియోజకవర్గాల పరిధిలో ..వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ అర్బన్ మండలంలోని 365 ఎస్ హెచ్ జీ లకు రూ. 46.84 లక్షలు, వేములవాడ రూరల్ మండలంలోని 442 ఎస్ హెచ్ జీ లకు రూ.58.81 లక్షలు, చందుర్తి మండలంలోని 613 ఎస్ హెచ్ జీ లకు రూ.82.50 లక్షలు, రుద్రంగి మండలంలోని 325 ఎస్ హెచ్ జీలకు రూ.41.61 లక్షలు, కోనరావుపేట మండ లంలోని 910 ఎస్ హెచ్ జీ లకు రూ. 113. 32 లక్షలు, మొత్తం 2655 ఎస్ హెచ్ జీ లకు రూ. 3 కోట్ల 43 లక్షల వడ్డీ రానున్నది. సిరిసిల్ల నియోజకవర్గంలోని తంగళ్ళపల్లి మండలంలోని 926 ఎస్ హెచ్ జీ లకు రూ. 124.40 లక్షలు, గంభీరావుపేట మండలంలోని 1004 ఎస్ హెచ్ జీ లకు రూ.141.34 లక్షలు, ముస్తాబాద్ మండలంలోని 1018 ఎస్ హెచ్ జీ లకు రూ. 138.68 లక్షలు, వీర్నపల్లి మండలంలోని 280 ఎస్ హెచ్ జీ లకు రూ.34.76 లక్షలు, ఎల్లారెడ్డిపేట మండలంలోని 1022 ఎస్ హెచ్ జీ లకు రూ.150.85 లక్షలు.. మొత్తం 4250 ఎస్ హెచ్ జీ లకు రూ. 5కోట్ల 90 లక్షల వడ్డీ రానున్నది.చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలోని 696 ఎస్ హెచ్ జీ లకు రూ. 98.90 లక్షలు, మానకొండూరు నియోజకవర్గంలోని 951 ఎస్ హెచ్ జీ లకు రూ.145. 51 లక్షల వడ్డీ రానున్నది. మహిళా సంఘాల సభ్యుల్లో హర్షం..జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 8552 ఎస్ హెచ్ జీ లకు రూ. 11 కోట్ల 77 లక్షల 52 వేల వడ్డీ తిరిగి చెల్లించేందుకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తాము తీసుకున్న రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ తిరిగి చెల్లించనుండడంతో మహిళా సంఘాల సభ్యుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి అందచేత



**మంగపేట జూలై 16 (తెలంగాణ పత్రిక)** :మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మంగపేటలో ప్రధానోపాధ్యాయులు ములుకాల వెంకటస్వామి అధ్యక్షతన ఈరోజు జ్వాల ట్రస్ట్ ఆధ్వర్యంలో బుక్స్ నోట్స్ స్కేల్స్ రబ్బర్సు స్లేట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా జ్వాలా ట్రస్ట్ సలహాదారులు కలకొట్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ సేవా దృక్పథంతో పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడాలనివిద్యా సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మంగపేట మండల విద్యాశాఖ అధికారి మేనక ముఖ్యఅతిథిగా పాల్గొని జ్వాలా ట్రస్ట్ సేవలు చాలా అద్భుతం అని ప్రశమ్ శించారు. జెడ్పిహెచ్ఎస్ కమలాపురం ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ మెటీరియల్ ఉపయోగించుకొని చక్కగా చదువుకోవాలన్నారు. ఇంకా జ్వాలా ట్రస్ట్ సేవలు జిల్లా అంతటా విస్తరించాలని వారి సేవలు అభినందనీయమని కొనియాడారు.అనంతరం పాఠశాల కు ఒక తాత్కాలిక తరగతి గది కోసం హెచ్ఎం వెంకటస్వామి దాతలను సహాయం కోరగా రేకులు సౌండ్ సిస్టం ఇస్తామని దాతలు ముందుకొచ్చారు వారికి హెచ్ఎం వెంకటస్వామి కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమం లో ,ఎంఈఓ పోదేం మేనకా, కమలాపురం కాంప్లెక్స్ హెచ్ఎం గడ్డి శ్రీనివాస్ జ్వాలా ట్రస్ట్ సలహాదారులు కోలగట్ల నరేష్ రెడ్డి మరియు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ ప్రధానకార్యదర్శి మునిగాలా రాకేష్ మరియు కార్యవర్గ సభ్యులు సమ్మారావ్,అశోక్,మహేష్,శ్రావణ్ ఉపాధ్యాయులు నయీమ్ మున్నిసావేబేగం, కాత్యాయని, వందన మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## గల్ఫ్ బాధిత కుటుంబాల పట్ల ప్రశాంత్ రెడ్డి అబద్ధపు మాటలు

- వాస్తవాలు ప్రశాంత్ రెడ్డికి తెలిసేవిధంగా కనువిప్పు కార్యక్రమం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 16:** గత కొన్ని రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం పై అబద్ధపు మాటలు మాట్లాడుతూ అసత్యాలు ప్రచారం చేస్తున్న ప్రశాంత్ రెడ్డికి వాస్తవాలు తెలియజేయడానికి రేపు 17-07-2025 గురువారం రోజున ఉదయం 10:00 గంటలకు ప్రశాంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కనువిప్పు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న తెరాస ప్రభుత్వం ప్రశాంత్ రెడ్డి గల్ఫ్ బాధితుల పట్ల అండగా నిలబడకుండా ఈ రోజు గల్ఫ్ బాధితుల బాధను చుసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గల్ఫ్ సెల్ ఏర్పాటు చేసి ఏదైనా కారణాల వల్ల గల్ఫ్ లో మరణించిన కుటుంబాలను ఆదుకుంటుంటే ఇవేవి తెలియనట్టు కేవలం రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లాలనే దురచలనతే ప్రశాంత్ రెడ్డి తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నాడు.ప్రశాంత్ రెడ్డికి వాస్తవాలు చూపించి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలపై చర్చించడానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నేను మానాల మోహన్ రెడ్డి,బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డి,రాష్ట్ర విత్తనబివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి రేపు వేల్పూరు గ్రామానికి వస్తున్నాం.కావున ప్రశాంత్ రెడ్డి నీకు ఏమైనా నీతి ఉంటే రేపు వేల్పూరు కి రా గల్ఫ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా అండగా నిలుస్తుందో చూపిస్తాము.కావున జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున్న వచ్చి ప్రశాంత్ చెప్పున్న మాటలలో వాస్తవం ఎంతో ఉంది గ్రహించగలరని,అదేవిధంగా తెరాస నాయకులు వచ్చి మీ నాయకుడు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తెలుసుకుని మీరైనా ఆయనకు బుద్ధి వచ్చేలా చెప్పాలని పిలుపునిస్తున్నాము.

# విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

- కబ్జాదారులకు అధికారులే దగ్గరుండి ప్రభుత్వ స్థలాలు దారాదత్తం
- కబ్జాకోరుల చేతివాటం ఎకరాలకు ఎకరాలు మాయం కాసుల వేటలో రెవెన్యూ యంత్రాంగం



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** గాజులరామారం డివిజన్ సర్వేనెంబర్ 12 ప్రభుత్వ స్థలం పూర్తిగా మాయమవుతుంది. సర్వే నెంబర్ 12 లో 12.24 గుంటలు ప్రభుత్వ స్థలం ఉంది. దీంట్లో 6.24 గుంటలు ప్రభుత్వ పాఠశాలకు, క్రీడా మైదానాలకు కేటాయించారు. 2 ఎకరాలు జెఎన్ఎన్ యూ ఆర్ ఎం కింద పేద ప్రజలకు ఇల్లు కట్టేందుకు కేటాయించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా మిగిలిన నాలుగు ఎకరాలు ఎక్కడ అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ అధికారులు కబ్జా దారులతో కుమ్మక్కై అప్పనంగా ప్రభుత్వ భూమిని అప్పజెప్పారని విమర్శిస్తున్నారు. కబ్జాదారుడు ప్రభుత్వ స్థలంలో ఉండాల్సిన ప్రభుత్వ భూమి బోర్డును పక్కనే ఉన్న ప్రైవేట్ వెంచర్ లో పాతడం జరిగిందన్నారు.కబ్జాదారుడి కనుసైగల్లో నడుస్తున్న రెవెన్యూ అధికారుల యంత్రాంగం ప్రైవేట్ పట్టా సర్వే నంబర్ 445 చూపిస్తూ సర్వేనెంబర్ 12 లో సుమారు నాలుగు ఎకరాలు కబ్జా చేసి అందులో టీ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వానికే సవాలు విసిరిన కబ్జాదారుడు సుమారు 18 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ విషయంపై పలుమార్లు స్థానిక కుత్బుల్లాపూర్ తాసిల్దార్ కి ఫిర్యాదులు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరించడం జరిగిందన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సర్వే పేరు చెప్పి కాలయాపన చేయడం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. ఒక సర్వే జరిపించడానికి ప్రభుత్వ ఆస్తిని కాపాడడానికి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ కబ్జాదారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. రెవెన్యూ అధికారులు, కబ్జాదారుల మధ్య ఉన్న చీకటి ఒప్పందమే దీనికి నిదర్శనమన్నారు. 2019లో హరితహారం లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే ఇదే స్థలంలో హరితహారం కార్యక్రమం నిర్వహించి చెట్లు నాటడం జరిగిందన్నారు. నేడు చెట్లు మాయమయ్యి కబ్జాదారుడు ప్రత్యక్షమయ్యాడని అన్నారు. కబ్జాదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ మండల కార్యాలయంలో తాసిల్దార్ కి స్థానిక బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల జరిపై జరుగుతున్న అవినీతిని అరికట్టాలి

- డిఎస్ఓ మాట్లాడే పద్ధతి మార్చుకోవాలి
- అడిషినల్ కలెక్టర్ శ్యామల దేవి కి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 16 :-** నూతన రేషన్ కార్డుల జారీలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు మజర్ అన్నారు. బుధవారం రోజు నా ఆదిలాబాద్ అడిషినల్ కలెక్టర్ శ్యామల దేవి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మజర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో ఫిబ్రవరిలో మీసేవ ద్వారా రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్న డీసీసో లో పెండింగ్ ఉంటుందని అన్నారు. అమాయకమైన లబ్దిదారుల దగ్గర నుండి మధ్యవర్తుల ద్వారా రూ. 500 నుండి రూ. 5000 వరకు వసూళ్లకు కొందరు పాల్పడుతున్నారని లబ్ధిదారులు తమకు తెలియజేస్తున్నారని అన్నారు. ఇలాంటి అవినీతికి పాల్పడుతున్న వారిని అరికట్టి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నెలల పాటు డీసీసో లో పెండింగ్ లో ఉన్నాయని డిఎస్ఓ వాజిద్ అలీని ప్రశ్నించగా నీవు ఎవరు అందరి గురించి అడగడానికి..?? ఎలక్షన్ లలో గెలిచిన తర్వాత వచ్చి మాట్లాడు అని దురుసుగా సమాధానం ఇవ్వడంపై అడిషినల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసి డిఎస్ఓ మాట్లాడే పద్ధతిని మార్చుకోవలన్నారు. తాను అందజేసిన లిస్ట్ లబ్దిదారుల రేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ మండల యువజన సంఘం అధ్యక్షుడు దుబ్బుల చంద్రశేఖర్, ప్రభాకర్, సాయి, రామ్ తదితరులు ఉన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించిన పేద విద్యార్థులకు కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆర్థిక సహాయం



**కోదాడ బీ జూలై 16** :జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో పోట్ల వర్షిత, ఎస్.కె అసిఫా లు అత్యధిక మార్కులు సాధించినందుకు బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన సందర్భంగా విద్యార్థులకు కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం కోదాడ అధ్యక్షులు కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 5000 చొప్పున పదివేల రూపాయలను ఇద్దరు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుశీల బాయ్ అధ్యక్షతన జరిగిన ఈ అభినందన సభ కార్యక్రమంలో పోట్ల వర్షిత ఎస్.కె. ఆసిఫా కు క్యాష్ బహుమతులు అందించి సన్మానించడం జరిగినది. ఈ 'అభినందన సభ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘ నాయకులు ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నల్లజర్ల శ్రీనివాసరావు, రెడ్లకుంట్ల మాజీ సర్పంచ్ సాదినేని అప్పారావు, మల్లెల పుల్లయ్య, సాతులూరి హనుమంతరావు, వేమూరి విద్యాసాగర్, లైటింగ్ ప్రసాద్, పెద్ది రామారావు మరియు ఉపాధ్యాయులు పుణ్యవతి, మంగ, పార్వతి, స్వరూప, వరలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ గిట్టి మహేష్ బాబాసా



**హెబ్ మఅక్కల్ పేట్ మండల్..16.. తెలంగాణ పత్రిక** :రియు సిఐ వీరప్రసాద్ గారి చేతులు మీదుగా సుమారు 15 తులాల బంగారాన్ని రికవరీ చేసినందుకు ఎస్పీ గారి చేతులు మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న సతీమణి లతా లక్పతి. నా హృదయపూర్వక ప్రత్యేక శుభాకాంక్షలు.

## 18న వికలాంగుల సభను విజయవంతం చేయండి



**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 16** :కోటగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ విహెచ్.పిఎస్. ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచీరాం మాట్లాడుతూ.... వికలాంగులకు వితంతులకు ఆసరా పింఛన్ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నిజాంబాద్ నందు వికలాంగుల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా వస్తున్నారని ఆయన తెలిపారు. వికలాంగులు వితంతు ఆసరా పింఛన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు శ్రీకాంత్ గొల్ల శ్రీనివాస్ శివకుమార్ వెంకట్రావు నాగవ్వ సావిత్రి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసినా

- చుంచుపల్లి (తెలంగాణ పత్రిక) మండల రిపోర్టర్. కొల్లూరు వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం ఆర్ సి జులై 16 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. ఈదురు గడ్డ గ్రామపంచాయతీలో ని వైరా శాసనసభ్యులు. మాలోతు రాందాస్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన. తెలంగాణ పత్రిక చుంచుపల్లి మండల రిపోర్టర్. కొల్లూరు వెంకటేశ్వర్లు. మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమంలో. చురుకుగా పాల్గొని. అలుపెరగని పోరాటం చేసిన మా నాయకుడు. మాలోతు రాందాస్ నాయక్ కి. శుభాకాంక్షలు తెలియజేసిన రియల్ ఎస్టేట్ వెంకన్న. ఈ యొక్క కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## భీమన్న గుడిలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



**వేములవాడ తెలంగాణ దినపత్రిక జూలై 16** :వేములవాడ పట్టణంలోని భీమేశ్వర ఆలయంలో భక్తులు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం రాత్రి భీమన్న గుడిలోని ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్నట్లు తెలిపారు. నేటితో 96వ మంగళవారానికి సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేరుకుందని భక్తులు చెప్పారు.

## వేములవాడ: 'రాజన్న ఆలయాభివృద్ధికి రేవంత్ సర్కార్ కట్టుబడి ఉంది'




**వేములవాడ జూలై 16 తెలంగాణ దినపత్రిక** :పురాతన, సనాతన హిందూ ధర్మాన్ని కాపాడేందుకు సి ఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సముఖంగా ఉందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని బుధవారం ఆయన దర్శించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడారు. వేములవాడ పట్టణంలో ఆలయాభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఆధునిక గోశాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పునరుద్ఘాటించారు

## బోయిన్ పల్లిలో జరిగే బోనాల జాతరకు జంపనప్రతాప్ కు ఆహ్వానం



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై16 తెలంగాణ పత్రిక :** ఆషాడమాస బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకొని న్యూ బోయినపల్లి సంజీవయ్య నగర్ వికర్ సెక్షన్, జైరామ్ వ్యాయమశాల,చిన్నతోకట్ట లోని వివిధ ఆలయాల కమిటీ సభ్యులు బుధవారం కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ను కలిసి బోనాల జాతర ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానం (ఇన్విటేషన్) కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ బోనాల జాతర ఉత్సవాలు ప్రశాంతా వాతావరణంలో జరిగేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,బోనాలు సమర్పించేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సభ్యులకు సూచించారు..ఈ కార్యక్రమంలో బచ్చన్ రాజు,బండి శ్రీనివాస్,పిట్ల రాజు ముదిరాజ్, అరుణ్ యాదవ్,వరప్రసాద్,సాయిబాబా యాదవ్,శ్రీనివాస్,యాదగిరి,కరణ్ సింగ్, శశిధర్ యాదవ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు..

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## సిరిపురం మేజర్ కు నీరు వెంటనే విడుదల చేయాలి



తల్లాడ,( తెలంగాణ పత్రిక)జూలై16 :తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవన్లో రైతు సంఘం తల్లాడ మండల కమిటీ సమావేశం అయినాల రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కార్యదర్శి మాట్లాడుతూ మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఖరీఫ్ సాగుకు సిద్ధమైన రైతులు వరి నారుమళ్ళు సిద్ధం చేసుకుని నారుపోసుకున్నారు వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వర్షాభావం ఏర్పడి నారుమళ్లు ఎండిపోతున్నాయి సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఏన్కూరు వరకు వస్తున్నాయి కానీ పక్కనే ఉన్న సిరిపురం మేజర్ కు నీళ్ల అందించే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు వెంటనే సిరిపురం మేజర్ కు నీళ్ల విడుదల చేసి నారుమళ్ళకు ప్రాణం పోయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## ఘనంగా హిమ్మత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో బోనాల ఉత్సవాలు

- గ్రామస్తులను అలరించిన విద్యార్థుల పోతరాజు విన్యాసాలు



వీణవంక ప్రతినిధి, జులై 16( తెలంగాణ పత్రిక) :వీణవంక మండల పరిధిలోని హిమ్మత్ నగర్ గ్రామంలోని ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో ఆషాడ బోనాల ఉత్సవాలను విద్యార్థులు అమ్మవార్ల వేషధారణలో, పోతరా జుల విన్యాసాలు చేస్తూ సంతోష సంబరాలతో జరుపుకున్నారు. బోనాల ఉత్సవాల ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ..తెలంగాణ జానపద ఇతిహాసాలను గుర్తుకు చేసే, ఆషాడ బోనాల ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం ఆషాడ మాసం పాటు హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాలలో అంగరంగ వైభవంగా జరిపిస్తుందని, తెలంగాణ పల్లె పల్లెన పూర్వం నుండి ఇప్పుడు కూడా కుల పెద్దలు ఆషాడ ఏకాదశి రోజున కులదేవతలైన పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ,గొల్ల కురుమల ఇలవేల్పైన బీరప్పల ను, ఆదివారం, బుధవారం, శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా ఒగ్గుడోల్ల తో, మహిళలు నూతన వస్త్రములు ధరించి, వేపాకులతో అమ్మవారి బోనాలను అలంకరించుకొని, కుటుంబ సమేతంగా పోతురాజుల విన్యాసాలతో సంతోష సంబరాలతో జరుపుకోవడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర జానపద కళ వైభవాన్ని మా పాఠశాల విద్యార్థులతో బోనాల ఉత్సవాలను జరపడం సంతోషంగా ఉందన్నారు. ఈ బోనాల ఉత్సవాలలో పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు లావణ్య, స్వరూప, పాఠశాల విద్యార్థులు, అంగన్వాడి పిల్లలు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ భర్త ఆత్మహత్యయత్నం

- పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర జులై 16 (తెలంగాణ పత్రిక):గంగాధర మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ విజయలక్ష్మి భర్త రవి గత బీఆరెస్ ప్రభుత్వ హయం లో గ్రామభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పనులు చేయించారు. ఆనాటి బిఆరెస్ ప్రభుత్వం వారికి సకాలం లో బిల్లులు చెల్లించక పోవడం వల్ల అప్పులు తెచ్చి పనులు చేసిన సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యం లో చేసిన పనులకు ఆనాటి బిఆరెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా మోసం చేసిందని ఆర్థిక ఇబ్బందులు భరించలేక తీవ్ర మనస్థాపం చెంది మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆసుపత్రిలో చకిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చు స్వయంగా బరిస్తానని వారి కుటుంబ సభ్యులకు చెప్పి దైర్యం నింపారు. వారికి ఏ సమస్య వచ్చిన తనను కుటుంబ సభ్యుడిగా బావించి చెప్పాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సర్పంచులకు చెల్లించే బిల్లుల విషయం లో ఆనాటి బిఆరెస్ పార్టీ అనుసరించిన నీచమైన విధానాల వల్లే ఈరోజు సర్పంచులు అప్పుల ఊబిలో చిక్కుకు పోయారు. బిల్లులు చెల్లిస్తాం. పనులు చేయండి అని ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం సర్పంచులను ఆర్థికంగా వాడుకుని వారికి బిల్లులు ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ బిఆరెస్ పార్టీ అని తీవ్రంగా విమర్శలు చేశారు.

## ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే లక్ష్యం

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాల యంలో బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ని నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధిలు పలువురు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కాలనీ లలో నెలకొన్న సమస్యల గురించి శంభీపూర్ క్రిష్ణ కి వివరించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఆయన ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. బాహాదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మైసిగారి వెంకటేష్, శివనూరి మల్లేష్ మరియు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ప్రధానోత్సవం




కె ధ ల ప్రా ర్ తెలంగాణ పత్రిక జులై 16 :నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి లోని తెలంగాణ యూనివర్సిటీ లో బుధవారం రోజున ద్వితీయ స్నాతకోత్సవంలో వేడుకలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది అందులో పీజీ లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి గోల్డ్ మెడల్స్ ప్రధానోత్సవం చేయడం జరిగింది ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన యెల్మల జ్యోత్స్న పీజీ లో ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో 2019 వ సంవత్సరంలో తెలంగాణ యూనివర్సిటీ టాపర్ వచ్చినందుకు గాను గోల్డ్ మెడల్ ప్రధానోత్సవం చేయడం జరిగింది

# అంగన్వాడి లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి




ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) జూలై 16 :అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అనుబంధం సిఐటియు ఏన్కూర్ మండలంలోని తిమ్మారావుపేట సర్కిల్ మహాసభ రత్నకుమారి అధ్యక్షతన రాజలింగాల అంగన్వాడి సెంటర్ నందు జరిగింది ఈ మహాసభకు అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి రమ్య పాల్గొని మాట్లాడారు దేశంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఆమె అన్నారు ప్రతి నెల మొదటి తారీకుని జీతాలు వేయవలసి ఉండగా 15 రోజులు గడుస్తున్నా ఇంతవరకు జీతాలు లేక అంగన్వాడి కార్మికుల ఇబ్బంది పడుతూ ఉంటే ప్రభుత్వం నిమ్మక నేర్పినట్టు ఉందని అన్నారు ఈ రోజున అంగన్వాడీలు ప్రభుత్వ సేవలు ముందుండి చేస్తున్న అంగన్వాడీలకు గుర్తింపు లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు సుప్రీం కోర్ట్ కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని చెబుతున్న ప్రభుత్వాలు చెవిటి వాడి ముందు శంఖం వదిన చందంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు అంగన్వాడీలు అనేక రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతున్నారని సర్పంచి దగ్గర నుండి ఎమ్మార్వో ఎంపీటీసీ వరకు వేధింపులకు గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు అంగన్వాడీలు అనేక ప్రభుత్వ కార్యకలాపాల్లో ముందుండి పనిచేస్తున్నారని ఆమె అన్నారు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలకు సమ్మె సందర్భంగా అనేక వాగ్దానాలు ఇచ్చిందని ఆమె గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 26000 అమలు చేస్తామని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇస్తామని చెప్పినటువంటి ప్రభుత్వం ఈ రోజున గుడ్డి గుర్రానికి పళ్ళు తోముతుందని ఆమె అన్నారు అంగన్వాడీ కార్మికుల కష్టసుఖాల్లో సిఐటియు ముందు ఉంటుందని కార్మికుల హక హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని ఆమె అన్నారు కామేపల్లి ప్రాజెక్ట్ కార్యదర్శి పాపారాణి మాట్లాడారు అంగన్వాడీలకు ప్రస్తుతానికి జీతాలు నేటికి 16 రోజులు కలుస్తారా ఎంతవరకు జీతాలు ఇవ్వలేదు అని ఆమె అన్నారు సిఐటియు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించమని ఆమె అన్నారు అంగన్వాడి సమస్యల పట్ల అనేక పోరాటాలు నిర్వహించింది సిఐటియు అని ఆమె అన్నారు అనంతరం తిమ్మారావుపేట అంగన్వాడి సర్కిల్ అధ్యక్ష కార్యదర్శులను ఏర్పాటు చేయడం జరిగింది అధ్యక్షులు భద్రకాళి కార్యదర్శి రత్నకుమారి మరో ఎనిమిది మందిని నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు కే సుధారాణి జిల్లా కమిటీ సభ్యులు నాగమణి సిఐటియు ఏన్కూరు మండల కార్యదర్శి ఏర్పుల రాములు కామపల్లి మండల కార్యదర్శి బాదావత్ శ్రీనివాస్ రావు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుర్గ కృష్ణ కమల ఇందిరా సుజాత ఆంధ్రావని సునీత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# సమయ పాలన పాటించని పల్లె దవాఖాన సిబ్బంది




తల్లాడ,(తెలంగాణ, పత్రిక )జూలై16 :గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్లె దవాఖానాలను ఏర్పాటు చేశాయి. గ్రామాలలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాలను పల్లె దవాఖానాలుగా గుర్తించి, వాటిలో వైద్యుడితో పాటు స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం, సహాయ సిబ్బందిని నియమించారు. వారి ద్వారా గ్రామీణులకు సేవలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.పల్లెల్లో అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యం ఉన్నా, ఆ లక్ష్యం పూర్తిగా సాధ్యమవుతున్నట్లు మాత్రం కనిపించడం లేదు. పల్లె దవాఖానాలలో వైద్యులు, సిబ్బంది ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. కొన్ని పల్లె దవాఖానాలను తెలంగాణ పత్రిక పరిశీలించగా, అవి సకాలంలో తెరువలేదు. నారాయణపురం దవాఖానాలో ఉదయం 10 గంటలు అయినా వైద్య సిబ్బంది రాకపోవడంతో, రోగులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఎప్పుడు తాళాలు వేసి ఉండటం.ఒకవేళ వచ్చిన 12 గంటలకు తను వైరా నందు ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ క్లినిక్ కి వెళ్లడం జరుగుతుంది.కేవలం ఒక్క ఆశా వర్కర్ మాత్రమే విధులకు హాజరై, అన్ని పనులు ఆమె ఒక్కరే నిర్వహిస్తూ రోగులకు చికిత్స అందించారు.పల్లె దవాఖానాలలో ఒక ఎంబీబీఎస్ డాక్టర్, ఏఎన్ఎం, మెడికల్ హెల్త్ అసిస్టెంట్ విధులకు సమయానికి రాకపోవడంతో, రోగులు వచ్చి వెనక్కి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. మండల వైద్యాధికారి చొరవ తీసుకుని మండలంలోని అన్ని పల్లె దవాఖానాలలో వైద్య సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మద్యం సేవించి వాహనం నడపడాన్ని తీవ్రంగా పరిగణిస్తా జిల్లా ఎస్పి అశోక్ కుమార్

- మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడిపి ఒకరి మరణానికి కారణం అయిన నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష,11,000 రూపాయల జరిమానా
- కీలక తీర్పును వెలువరించిన మొదటి అడిషనల్ డిస్టిక్ సెషన్స్ కోర్టు జడ్జి నారాయణ




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 16 :నిర్మల్ జిల్లా రాంపూర్ గ్రామానికి చెందిన కూనారం సునీల్ తేదీ పదమూడో తేదీ రోజున సాయంత్రం అతని స్నేహితులైన పల్లికొండ రోహిత్, ప్రవీణ్ తో కలిసి పని నిమిత్తం ధర్మపురి మండలం దోనూరు గ్రామానికి ఎపి 01ఎచ్ 4346 అనే బైక్ పై వచ్చి పని ముగించుకుని వెళ్లే క్రమంలో పల్లికొండ రోహిత్ అతిగా మద్యం సేవించి తన స్నేహితులు వద్దన్న వినకుండా వారిని బైక్ పై ఎక్కించుకొని ఆ జాగ్రత్తగా బైక్ నడపడం వల్ల దోనూరు గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి కింద పడగా మధ్యలో కూర్చున్న సునీల్ అనే వ్యక్తి తలకు తీవ్రమైన గాయమై అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఇట్టి విషయం గురించి మృతుని యొక్క తండ్రి అయిన పోచన్న ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ కిరణ్ కుమార్ నిందితుడి పై కేసు నమోదు చేసి విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు.అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశం తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన మొదటి అడిషనల్ డిస్టిక్ సెషన్స్ కోర్టు జడ్జి నారాయణ నిందితుడికి పది సంవత్సరంలు జైలు శిక్ష, మరియు పదకొండు వేల రూపాయల జరిమాన,ఈ యొక్క సంఘటన జరిగినప్పుడు నిందితుడు రోహిత్ కి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవటం తో లైసెన్స్ లేని వ్యక్తికి బైక్ ఇచ్చినందుకు వాహన యజమాని అయిన పల్లికొండ మల్లేశం కు రెండువేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.మద్యం సేవించి వాహనం నడపడాన్ని తీవ్రంగా పరిగణిస్తా అని ఎస్పి అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారు కావున మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు.ఇట్టి కేసును పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను, సాక్ష్యులను తగు రీతిలో కొర్టులో ప్రవేశ పెట్టి ఇట్టి శిక్ష పడటానికి కృషిచేసిన పీపీ మల్లేశం ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్.ఐ కిరణ్ కుమార్,సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్ సిఎంఎస్ కానిస్టేబుల్ రాజు,కిరణ్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# సాంప్రదాయాలను సంస్కృతిని ఎల్లవేళలా కాపాడుకోవాలి

- కరెస్పాండెన్స్ జాల జ్యోతి బాబు, ప్రిన్సిపాల్ గంగాధర్







సూర్యాపేట జిల్లా బ్యూరో, జూలై16 :సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని వాగ్దేవి హై స్కూల్ నందు బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట అమ్మవారికి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో పిల్లలు వివిధవేషధారణలో పాల్గొని అలంకరించారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఐన బోనాల సంబరాలు జరుపుకోవడం వల్ల పిల్లలలో భక్తి భావం పెరగడంతో పాటు మన సాంప్రదాయం సంస్కృతిని ఎల్లవేళల కాపాడుకోవాలని పాఠశాల కరెస్పాండెన్స్ జాల జ్యోతి బాబు, ప్రిన్సిపాల్ గంగాధర్ లు తెలియజేశారు కార్యక్రమం లో టీచర్స్ నాగలక్ష్మి, మౌనిక, స్వతంత్ర, కళ్యాణి, ఉపేంద్ర, గృహ లక్ష్మి, సునీత, పుష్ప, ఇంద్రజ తదితరులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# స్థానిక ఎన్నికల్లో సీపీఐ సత్తా చాటాలి

- మండలంలో ఎర్ర జెండా ఎగురవేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలి..
- సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్
- ఎంపీటీసీ స్థానాల వారిగా సీపీఐ సమావేశాలు..



చిగురుమామిడి,జూలై16 (తెలంగాణ పత్రిక):రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలిచి తమ సత్తా చాటాలని,చిగురుమామిడి మండలంలో సీపీఐ పూర్వవైభవం కోసం మండలంలో ఎర్ర జెండా ఎగురవేయడానికి సీపీఐ నాయకులు,కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.బుధవారం మండలంలోని ఇందుర్తి గ్రామంలో గల అమరజీవి కూన ముత్తయ్య స్మారక భవన్ సీపీఐ కార్యాలయంలో ఇందుర్తి రెవిన్యూ పరిధిలోని రెండు ఎంపీటీసీ స్థానాల గ్రామాలైన ఇందుర్తి,ఓగులాపూర్,గాగిరెడ్డి పల్లె,గునుకుల పల్లె గ్రామాల సీపీఐ ముఖ్య నాయకుల సమావేశం సీపీఐ ఇందుర్తి గ్రామ శాఖ కార్యదర్శి ఎండి ఉస్మాన్ పాషా అధ్యక్షతన జరిగింది.చిగురుమామిడి మండల కేంద్రంలోని అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో చిగురుమామిడి ఎంపీటీసీ స్థానం సమావేశం అల్లేపు జంపయ్య అధ్యక్షతన జరిగింది.సుందరగిరి ఎంపీటీసీ స్థానం సమావేశం మావురపు రాజు అధ్యక్షతన జరిగింది.
లంబాడిపల్లి,సీతారాంపూర్ గ్రామాల ఎంపీటీసీ స్థానం సమావేశం కయ్యం తిరుపతి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి పెట్టింది పేరుగా ఉన్న చిగురుమామిడి మండలంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, ఎంతోమంది త్యాగధనులు ప్రాణాలు సైతం కోల్పోయారని, ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని వారంతా పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం వారి,గ్రామాల అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డారని వారి ఆశయాలను లక్షయాలను ముందుకు తీసుకు పోవడం కోసం మండలంలో ఎర్రజెండాను ఎగురవేసి తిరిగి గత వైభవం తీసుకురావాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై నాయకులపై ఉందని, నిరంతరం ప్రజల మధ్య ఉండి సమస్యలు పరిష్కరించడం కోసం పార్టీ నాయకత్వం ముందుండాలని, పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే పార్టీ ప్రజాపతినిధులు గ్రామ,మండల స్థాయిలో గెలవాల్సిన అవసరం ఉందని అన్నారు.గత ప్రభుత్వం,ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేసినట్లుగా లేవని,ఆయా పార్టీ నాయకులకే,కార్యకర్తలకే పథకాలు అందాయని,అర్హులైన వారికి అందలేదని,కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులు ఉంటేనే పేదలకు,అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయని,న్యాయం జరుగుతుందని శ్రీనివాస్ అన్నారు.సమావేశాల్లో జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి,అందె చిన్న స్వామి,కాంతాల శ్రీనివాస్ రెడ్డి బూడిద సదాశివ,రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శి కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి,గోలి బాపు రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,గ్రామ శాఖ కార్యదర్శులు ఎం .డి.ఉస్మాన్ పాషా,ఇల్లందుల రాజయ్య అల్లేపు జంపయ్య,ఎలగందుల రాజు,కయ్యం తిరుపతి,బోట్ల పోచయ్య,నాయకులు కూన లెనిన్,రాకం అంజవ్వ,గంధె కొమురయ్య, తాల్లపెల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలను ఆకస్మితంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**మల్లాపూర్ జూలై 16 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని :** సాతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా జిల్లా కలెక్టర్తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రంగా ఉంచాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్ పొయ్యి మీదనే చేయాలని వంట సరుకులను ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయు లకుఆ దేశాలు జారీ చేశారు . జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు బోధించే విద్య విధానాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధించే విధానము విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొదటి స్థానం సాధించాలని విద్యార్థులను మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు అదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గారి పరిశీలన తర్వాత బోధనలో గాని, పాఠశాల రెడి నెస్ లో గాని పిల్లల సౌకర్యాల ఏర్పాట్లు గాని ఎట్టి పొరపాటు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులందరికీ ఆదేశించారు పాఠశాల ఉపాధ్యాయులు. సమయపాలనతప్పకుండా పాటించాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ మల్లాపూర్ మండల్ తహసిల్దార్ రమేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ మహిళలు అకౌంట్ లోకి రూ. 2,500/ సిద్ధమా




**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై16 తెలంగాణ పత్రిక :** తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది.ఎన్నికల్లో ఆరు గ్యారంటీల ద్వారా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేశారు. ఆ తర్వాత 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రారంభించారు.అనంతరం రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారు. తాజాగా రాష్ట్రంలోని మహిళల కోసం మరో పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అవుతోంది.తెలంగాణలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులనే చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయం అని సీఎం రేవంత్ రెడ్డి చాలా సార్లు ప్రకటన చేశారు. అందులో భాగంగానే మహిళలకు ఆరు గ్యారంటీల రూపంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుంది రాష్ట్ర ప్రభుత్వం. తాజాగా మహాలక్ష్మి పథకంలో భాగంగా 18 నుంచి 55 ఏళ్ల మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే దిశగా కాంగ్రెస్ సర్కార్ సిద్ధం అవుతోంది.ఈ మేరకు అధికారులు విధివిధానాలను రూపొందిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే మహిళల ఖాతాల్లోకి రూ.2,500 జమ కానున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే రైతులకు రైతు భరోసా నగదు జమ చేసిన ప్రభుత్వం. మహిళలకు సైతం ఈ పథకాన్ని అమలు చేసి ఎన్నికల్లోకి వెళితే మరింత లాభసాటిగా ఫలితాలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే అధికారులు సెర్ప్, మెప్మా నుంచి మహిళల వివరాలను తీసుకున్నట్లు సమాచారం అందుతోంది. తెల్లరేషన్ కార్డు కలిగిన మహిళలను లబ్ధిదారులుగా ఎంపిక చేయనున్నారు..

## భవన నిర్మాణా రంగాల కార్మిక సంఘం రాష్ట్ర మహా సభ సిద్దిపేటలో



**తేది: 28/07/2025 సిద్దిపేట :** రోజున హైదారబాద్ రోడ్ కు కొండమల్లయ్య గార్డెన్ లో జరుగును . వేలాది మంది కార్మికులు పనులు బందు పెట్టి తరలి రావాలని శ్రమశక్తి అవార్డు గ్రహీత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ గారు పిలుపునిచ్చారు మరియు మహేందర్ గారు మాట్లాడుతూ ఈ కార్మిక మహా సభ కు ముఖ్య అతిథిలుగా కార్మిక శాఖ మరియు గనుల శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకట్ స్వామి గారు మరియు బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారూ . రాష్ట్ర అధ్యక్షులు ధరిపేల్లి చంద్రం గారు వస్తున్నారు కాబట్టి కార్మికులంతా ఏకమై రావాలని అన్నారు మన కార్మిక సమస్యలను మంత్రి వర్యుల దృష్టికి ఈ నెల 28 తారీఖు సోమవారం రోజున తీసుకువెళ్ళి సమస్యల పరిష్కార దిశగా పనిచెయ్యాలని అన్నారు శ్రీ గౌరవ ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు కార్మికుల కోసం ప్రమాద బీమా 600000/ రూ. పెన్షన్ సౌకర్యం 2000/రూ ఇస్తామని అన్నారు కానీ మా యొక్క సమస్యలు చాలా వున్నాయి వాటిని కూడా సంక్షేమ బోర్డు నుండీ ఈవ్వలని ముఖ్య మంత్రి కోరుకుంటున్నాం మరియుఅసంఘటిత కార్మికులు అంతస్తుల కోద్ధి అందమైన భవనాలు నిర్మిస్తూ ఆ నిర్మాణాల ద్వారా వస్తున్న 1% సెస్సు ద్వారా జమవుతున్న వేల కోట్ల రూపాయలు నిధి కార్మికుల కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నది. ఆ విధంగా ఏర్పడిన ఆ నిధి నుండి కార్మికుల కుటుంబాల సంక్షేమం కోసం ఒకవేళ కార్మికుడు ఏదైనా ప్రమాదవశాత్తు చనిపోయిన, అంగవైకల్యం ఏర్పడిన, ఆ కుటుంబానికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో ఆ కుటుంబానికి అందజేసే విధంగా కార్మిక చట్టాలను రూపొందించుకోవడం జరిగింది. అన్నారు కార్మిక శాఖ నుండి కార్మికులకు రావాల్సిన సంక్షేమ పథకాలకు చెందిన లబ్ధి నేరుగా లబ్ధిదారులు ఖాతాకి బదిలీ చేయడం ద్వారా ఈ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగేది. కానీ గత పది సంవత్సరాల కాలంలో కార్మిక శాఖలోని నిధులను ఇతర శాఖలకు మళ్లించడం ద్వారా సంక్షేమ పథకాల లబ్ధికి చేసుకున్న దరఖాస్తులకు నగదు జమ చేయడం కోసం నిధులు లేకపోవడం వల్ల తీవ్ర జాప్యం ఎదుర్కోవడం జరిగింది. ఉన్న కొద్దిపాటి నిధులను కొందరు దరఖాస్తుదారులకు మంజూరు చేయడం. వారు నిజమైన కర్మికులకు అందక పోవడం బాధరరం ఏది ఏమైనా కార్మికుల సంక్షేమమే తమ బాధ్యతగా అధికారులు గుర్తించిన నాడే ఏ ఆధారం లేని అసంగటిత కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపిన వారవుతారు అన్నారు మరియు 28.8.2025.తారీఖు సోమవారం రోజున మన కార్మిక సోదరులు అందరు తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి గారూ. ఎండి సాదిక్ గారు . గిన్నారపు రవి జేరిపోతుల సారంగపాణి గారు తదితరులు పాల్గొన్నారు

## స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి

- సీఐటీయు వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా ఆర్.ఎన్.రమేష్




**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 16:** పెబ్బేరు అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం వర్కర్లు, ఐకేపీ, వీవోఏ, ఆర్పీ, తదితర రంగాలకు చెందిన వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని సీఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యుడు పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. అనంతరం ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిసారి పెబ్బేరులో నిర్వహించిన 4వ జిల్లా మహాసభలను విజయవంతం చేసిన కార్మికులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మహాసభల సందర్భంగా 9 అంశాలపై తీర్మాణాలు చేసి ఆమోదించినట్లు తెలిపారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి వారికి పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ పెన్షన్, తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని మొదటి అంశంగా తీర్మాణించారు. కనీస వేతనాలు అన్ని రంగాల కార్మికులకు రూ.26వేలు ఇవ్వాలని, ఏబీడీ కంపెనీలో పనిచేస్తున్న హమాలీలకు పాత పేరుపైనే కొనసాగిస్తున్నారని, జిల్లా లేబర్ ఆఫీసరుకు దరఖాస్తు చేసుకున్నా ఆ అధికారి ఆ కంపెనీకి అమ్ముడుపోయి పేరును మార్చడం లేదని వాపోయారు. ఏబీడీ కంపెనీలో మహిళ కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయడంలేదని, కనీస సౌకర్యాలు కూడా లేవని, లేబర్ చట్టాలు కూడా అమలు చేయాలని చెప్పారు. వలస కార్మికులకు అంతర్రాష్ట్ర చట్టాన్ని అమలు చేయాలని, వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి రోణ కల్పించాలని కోరారు. హమాలీ, ట్రాన్స్పోర్ట్ వర్కర్లకు, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి జీపీ కార్మికులకు నెల నెలా వేతనాలు ఇవ్వాలన్నారు. బీడీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి ప్రతి కార్మికుడికి జీవనభృతి ఇవ్వాలని చెప్పారు. బిల్డింగ్ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి సంక్షేమ పథకాలను వర్తింప జేయాలని కోరారు. కార్మిక సంఘాలలో అడ్వైజరీ కమిటీ వేయాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండు చేశారు. అదే విదంగా సీఐటీయు వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా ఆర్.ఎన్. రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీఐటీయు 4వ జిల్లా మహాసభల సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వనపర్తి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రటరీగా మండ్ల రాజు, ఉపాధ్యక్షులుగా ఎండి.మహిమూద్, పుట్ట ఆంజనేయులు, కె.సునీత, జి.శారద, ఎస్. రాజు, సహాయ కార్యదర్శులుగా గంధం సుమన్, ఎ.బుచ్చమ్మ, ఎస్.రాము, బి. కవిత, ఎ.బాలగౌడ్, 23 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు అన్ని పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ లో సీఐటీయు జిల్లా నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు మండల్ల రాజు, ఆర్.ఎన్. రమేష్, నిక్సన్, ఉషన్న, రాము, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు

- "ఆరోగ్య మహిళ" వైద్య పరీక్షలు వేగవంతం చేయాలి.
- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి
- ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి
- అన్ని మందులు అందుబాటులో ఉంచాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- జమ్మికుంట సామాజిక ఆస్పత్రి సందర్శన.





**జమ్మికుంట జూలై 16 (తెలంగాణ పత్రిక) :** జమ్మికుంట సామాజిక ఆసుపత్రి పరిధిలో మహిళలందరికీ ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షలు వేగవంతం చేయాలని, ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. వార్డులు, ఓపి విభాగం, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, లేబర్ రూమ్ సందర్శించారు. వార్డులు పరిశీలించి రోగులతో మాట్లాడారు.ఆస్పత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ప్రతి నెలా ఓపి, ఐపి, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య మహిళ, డెలివరీల నెలవారి నివేదికలను సిద్ధం చేసి పంపాలని అన్నారు. రోగుల పట్ల మానవీయకోణంలో వ్యవహరించి వారికి సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా బీపీ, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేటులో కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా చూడాలని సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 13 సంవత్సరాలు నిండిన మహిళలు,బాలికలందరికీ అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి మందులను అందించాలని అన్నారు.ఆస్పత్రికి వచ్చే రోగులకు వివిధ రకాల ఆరోగ్య సేవలు సులభంగా అర్థమయ్యే విధంగా బోర్డులు డిస్ప్లే చేయాలన్నారు. టీబి వ్యాధి నివారణకు వీలైనన్ని ఎక్కువ పరీక్షలు చేయాలన్నారు. ఊయలను అందరికీ కనిపించేలా ఆవరణలో ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలకు క్యాల్షియం, ఐరన్, మల్టీ విటమిన్, విటమిన్ సి మాత్రలు పంపిణీ చేయాలన్నారు. హాస్పిటల్లో కావలసిన అత్యవసర సదుపాయాలను వెంటనే సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రైవేట్ అంబులెన్సులు ఆస్పత్రికి దూరంగా నిలపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆడపిల్ల సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా పాల్గొన్నారు.



## కోదురుపాక ప్రభుత్వ పాఠశాలల డిఈఓ పర్యటన

- మధ్యాహ్నం భోజనం, పాఠశాల నిర్వహణపై పరిశీలన





**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 16) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామంలోని జడ్పీఎచ్ఎస్, ఏంపిపిఎస్ రెండు స్కూల్ లను డిఈఓ, వినోద్ కుమార్, సందర్శించడం జరిగింది అనంతరం విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ఈ రోజు బోయినిపల్లి మండలం కోదురుపాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్ ఉందా లేదా అని అడిగి తెలుసుకొని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ఆహార నాణ్యతను పరిశీలించడం జరిగింది.అలాగే (ఎఫ్ఎల్ఎన్) యొక్క జాతీయ లక్ష్యం పిల్లలందరూ గ్రహణ శక్తితో చదవడం మరియు ప్రతిస్పందించడం అవగాహనతో స్వతంత్రంగా వ్రాయడం సంఖ్యాభావం గణిత ఆలోచన సమస్య పరిష్కారం తార్కికతను అభివృద్ధి చేయడం కు తోడ్పడాలని తెలియజేయండం జరిగింది. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. బహుళ అంశాలపై సూచనలు ఇచ్చి, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్,జడ్పీఎచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రెండు పాఠశాలల, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## అకాల మరణం చెందిన కూరపాటి మరియమ్మ

- పార్థివదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ మిత్రబృందం



**తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా జూలై 16.( ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** ఖమ్మం జిల్లా పరిధిలోని నేలకొండపల్లి మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన కూరపాటి మరియమ్మ అకాల మరణం చెందారు ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ తన మిత్ర బృందంతో కలిసి మరియమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు మరియమ్మ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తో పాటు కుమ్మరి ఆనందరావు నల్లవాది రామారావు కొరపాటి పెద్ద భద్రయ్య నూకమల్ల ఉన్నాయా రాజు బుచ్చి రాములు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సరానికి 20 రూపాయిల ప్రీమియం తో 2లక్షల ప్రమాద భీమా



**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 17జూలై ( తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ నివాసులైన బానోతు జైత్రం మరియు కునుషోత హత్తి రామ్ లు ఇటీవల మరణించారు. వారి నామినీలకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం క్రింద రెండు లక్షల రూపాయిల చెక్కులను భద్రాద్రి కొత్తగూడెం ఎల్.డి. ఎం . రామిరెడ్డి మరియు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ పృథ్వీరాజు , అశోక్ చక్రవర్తి అందించారు. ఈ సందర్భంగా ఎల్. డి. ఎం. మాట్లాడుతూ %పీజేజేబీ% మరియు %పీఎంఎస్బీవై% పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అద్భుతమైన పథకాలనీ, కేవలం సంవత్సరానికి 436 రూపాయిలతో జీవిత భీమా మరియు 20 రూపాయిలతో ప్రమాద భీమా పొందవచ్చని తెలిపారు. అన్ని బ్యాంక్ శాఖలు మరియు పోస్ట్ ఆఫీసుల ద్వారా ఈ పథకం పొందవచ్చని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారి ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామపంచాయతీ లో అవగాహన మరియు ఇన్సూరెన్స్ నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఇన్సూరెన్స్ చేయించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విడ్స్ స్వచంద సంస్థ సీసీ నాగరాజు, కౌన్సిలర్స్ నవీన్, పవన్ కుమార్, కళ్యాణి, సెర్ఫ్ సిసి శిరీష, బ్యాంక్ మిత్ర చందులాల్, వివో ఏ లీలా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి. యస్.పి. జిల్లా కోఆర్డినేటర్ కిషోర్ మరియు సి. యస్. పి లు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎమ్మెల్సీనీ కలిసిన నాయకులు



**హుజురాబాద్ జూలై 16 (తెలంగాణ పత్రిక) :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశానికి విచ్చేసిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ కి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడతల ప్రణవ్ బాబు కి స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి ,దొంత రమేష్, సుంకరి రమేష్ ,జిల్లెల్ల తిరుపతిరెడ్డి, సతీష్ రెడ్డి, మేకల తిరుపతి,నల్ల కొండల రెడ్డి , శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు .. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టింది ప్రజలు కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారు మీరందరూ ఐక్యతగా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎంపిటిసిలను జెడ్పిటిసి లను ఎంపీపీలుగా జిల్లా పరిషత్ చైర్మన్గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఐక్యతగా పనిచేయాలని తెలపడం జరిగింది.

## బోర్నపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ



**రాయికల్ జూలై 16(తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా రాయికల్ మండల బోర్నపెల్లి గ్రామంలో మండల ఆర్ఐ పద్మయ్య, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన ఇండ్ల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరేష్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ రాజు లత, మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు, లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకుడు

- మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత.
- యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు



**జమ్మికుంట జూలై 16 (తెలంగాణ పత్రిక) :**జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి భధ్రయ్య అనారోగ్యంతో మృతిచెందగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాచనపల్లి గ్రామంలోని మృతుడు పర్లపల్లి భధ్రయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆయన భార్య భాగ్య, కూతురు రవళి లను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. భధ్రయ్య మృతి వారి కుటుంబానికి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ఆశీర్వాదం ఎల్లవేళలా వారి కుటుంబానికి ఉండాలని కోరారు. ఆయన వెంట హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి సందీప్, నాగులపల్లి మహేందర్, ఎడ్ల వెంకటేష్, మాడ్గుల వివేక్ తదితరులు ఉన్నారు.

## ఖానాపూర్ మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం





**నంగునూరు, జులై 16 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యాదమల్లు తల్లి నెల కిందట మరణించారు. విషయం ఆలస్యం గా తెలుసుకున్న సిద్దిపేట నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ గాదగోని చక్రధర్ గౌడ్ రూ.5000 ఆర్థిక సహాయం అందించారు. ఇదే గ్రామంలో బ్రెయిన్ డెడ్ అయి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గుండెల్లి వజ్రవ్వ అనే మహిళా మృతి చెందింది. ఈ విషయన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు గాదగోని చక్రధర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన చక్రధర్ గౌడ్ రూ.5, 000 ఆర్థిక సహాయం అందించారు. ఈ డబ్బులను నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివప్రసాద్ గౌడ్ తో పంపించారు. బుధవారం ఖానాపూర్ లో శివ ప్రసాద్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుమ సభ్యులతో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదివిన విద్యార్థి

- బాసర ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన చంద్ర వర్ధన్ గౌడ్ కు ఘన సన్మానం
- ఎంఈఓ యాదగిరి, ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య



**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,16 (తెలంగాణ పత్రిక):**వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదివిన హనుమాద్రి చంద్ర వర్ధన్ గౌడ్ అనే విద్యార్థి బాసర ట్రిబుల్ ఐటీ కి ఎంపికయ్యారు. బుధవారం విడుదల చేసిన రెండో జాబితాలో చంద్ర వర్ధన్ గౌడ్ ఎంపిక కావడంతో మండల విద్యాధికారి ఏ యాదగిరి విద్యార్థిని ఘనంగా సన్మానించారు. శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, అమూల్య, శైలజ, పద్మజ, వెంకట్ రెడ్డి,వాణిశ్రీ,జయసుధ, విజయ్, ప్రశాంతి దేవి,రేణుక దేవి,రాము పాల్గొన్నారు

## వేడుకున్న వెంటనే.. వరుణుడి రాక ఆనందంలో భక్తులు

- వర్షం కురిసిన సంతోషంలో మామిడాలపల్లి ఎస్సీ కాలనీవాసులు



**వీణవంక ప్రతినిధి, జులై 16( తెలంగాణ పత్రిక).**వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీవాసులు బుధవారం వర్షాలు కురవాలని వనభోజనాలకు వెళ్లారు. వనభోజనానికి వెళ్లిన వారిలో ఒక కుటుంబం పోచమ్మ అమ్మవారికి మొక్కుతూ, టెంకాయ కొడుతూ, నైవేద్యం పెడుతూ, యాట పిల్లని సమర్పిస్తూ, వరుణ దేవుని వేడుకోగా.. గంటలోపే వానదేవుడు అనుగ్రహించి మామిడాల పల్లి గ్రామాన్ని భారీ వర్షం కురిసింది. వనభోజనానికి వెళ్లిన వారు మాట్లాడుతూ... వర్షాలు లేకపోయినా రైతు సోదరులకు కొంత ఉపశమనం కలిగిందని, మేము వనభోజానాలకు వచ్చి, వర్షంలో తడిసిన కొంత ఇబ్బంది కలిగిన, మేము వేడుకున్న వెంటనే వర్షం రావడం మాకు సంతోషంగా ఉందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సింగరేణి కార్మికుడు మృతి




**మందమర్రి టౌన్ జులై 16 (తెలంగాణ పత్రిక ) :** మందమర్రి కి చెందిన సింగరేణి కార్మికుడు, పెద్దపల్లి మండలం, అప్పన్నపేట, వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో, మృతి చెందారు స్థానికుల కథనం ప్రకారం కార్మికుడు సత్యం, అతని కూతురు లావణ్య, బుధవారం వారి, స్వగ్రామం ఓదెల వెళుతున్నారు, ఈ క్రమంలో అప్పన్నపేట వద్ద, వారిని లారీ ఢీ కొంది, ఈ ప్రమాదంలో సత్యం, అక్కడికక్కడే మృతి చెందగా, లావణ్య, కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం, కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది,

## నాగా సీతారాములును సన్మానించిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్



**కొత్తగూడెం ఆర్ సి జూలై 16 (తెలంగాణ పత్రిక ) :**కొత్తగూడెం ( ) సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ను టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కోరారు. ఐఎన్టియుసి కొత్తగూడెం కార్యాలయంలో జనక్ ప్రసాద్ ను కలిసిన నాగా సీతారాములు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేసే పోరాటంలో తన వంతుగా సహాయం ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలోసెంట్రల్ సీనియర్ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కొత్తగూడెం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు, కార్పోరేట్ బ్రాంచ్ సెక్రటరీలు మహేష్,లలిత, స్వప్న,హేమ,ఫిట్ సెక్రటరీ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది కావస్తున్నా.. అమలుకు నోచుకోని 567 జీవో

- జీవో 567 అమలుకై ఎదురు చూస్తున్న రైతులు...
- రెండు లక్షలలోపు రైతులు కొండంత ఆశతో ఎదురుచూపులు..
- అవసరమైతే లోకాయుక్త, హైకోర్టులో దావా వేస్తాం..
- బొంతుపల్లి మాజీ ఉపసర్పంచుల డిమాండ్..



**వీణవంక ప్రతినిధి,జులై 16( తెలంగాణ పత్రిక) :** తెలంగాణ రాష్ట్రంలో పంట రుణ మాఫీ 2024 పథకం జి.ఓ పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంతో రైతులు ఎదురు చూపులు చూస్తున్నారని బొంతుపల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ బావు సంపత్, మాజీ ఉప సర్పంచులు చదువు జితేందర్ రెడ్డి, నరహరి మల్లారెడ్డి లు అన్నారు.2023అసెంబ్లీ ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ పార్టీ ప్రతీ రైతుకు రెండు లక్షలరుణమాఫీ చేస్తామని హామీ ఇస్తూ.. పార్టీ మ్యానిపేస్టోలో సైతం చేర్చారు.అధికారంలోకి వచ్చాక మాట మర్చి ప్రతీ రైతుకు కాకుండా, ప్రతీ రైతుకుటుంబానికి రెండు లక్షల రుణ మాఫీ అన్నారు.ఐనా అందరికి మాఫీ కాలేదని,రెండు లక్షలలోపు పంటరుణం ఉన్న రైతులకు సైతం చాలా మందికి కాలేదని వారు అన్నారు. వ్యవసాయ శాఖ పంట రుణమాఫీ పథకం 2024, జి.ఓ. నెంబర్ 567ను జులై 15. 2024న విడుదల చేసిందని, సంవత్సరం అయినా జీ.ఓఅమలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని, పంటరుణ మాఫీ 2024 పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణంచిన సమయంలో క్షుణ్ణంగా పరిశీలన తరువాతనే మార్గదర్శకాలను నిర్ణయి%శీ%చి రుణమాఫీ జీ.ఓ 567ను వ్యవసాయ శాఖ విడుదల చేసిందని జితేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణలో భూమి కలిగిన ప్రతీ రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ,12 డిసెంబర్ 2018 నుండి డిసెంబర్ 09, 2023వరకు కటాఫ్ తేదిగా నిర్ణయిస్తూ,అసలు, వడ్డీ కలిపి రెండు లక్షల వరకు ప్రతీ కుటుంబం రుణమాఫీఅర్హులు అని పైన తెలిపిన జీ.ఓ. ద్వారా తెలిపారని వారు అన్నారు .వ్యవసాయశాఖ విడుదల చేసిన పంట రుణమాఫీ 2024, 567 జీ.ఓ. కాఫీలో పథకం అమలుకు ఏర్పట్లు కాలంలో భాగంగా, 3వ పేజీలో స్పష్టంగా ,4.11మరియు,4.12లో ఏకుటుంబానికి అయినా రెండు లక్షలకు మించిరుణం ఉంటుందో అట్టి రైతులు రెండు లక్షల పైబడి ఉన్న రుణాన్ని మొదట బ్యాంక్ కు చెల్లించాలని,ఆ తరువాత అర్హత గల రెండు లక్షల మొత్తాన్ని రైతు కుటుంబీకులకు రుణఖాతాలకు బదిలి చేస్తామని, అందులోను మహిళా రుణానికి మొదటి ప్రాధాన్యతనిస్తూ,అట్టి రుణాన్ని మొదట మాఫీ చేసి మిగులు మొత్తం కుటుంబంలో ఉన్న పురుషులపేరు మీద తీసుకున్న రుణాలను చేయాలనీ అట్టి జీ.ఓ.లో పేర్కొన్నారని కానీ,సంవత్సరం అవుతున్నా రెండు లక్షలపైన రుణాలు ఉన్న రైతుల విషయంలో ఎలాంటి ముందడుగు పడలేదని, కొందరు రైతులు ప్రభుత్వ జీ. ఓను నమ్మి రెండు లక్షల పైన ఉన్న మొత్తాన్ని చెల్లెంచిన రైతులు ఉన్నారని జితేందర్ రెడ్డి అన్నారు.రుణమాఫీ విషయంలో జిల్లా స్థాయిలో 130కీ పైగా పిర్యాదులు వస్తే పరిష్కారం కాలేద న్నారు.కుటుంబానికి ఎంత రుణం ఉన్నా ఎలాంటి షరతులు లేకుండా వెంటనే ప్రతీ రైతు కుటుంబానికి రెండు లక్షల రుణ మాఫీ చేయాలనీ చదువు జితేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే, ప్రభుత్వం ఇచ్చిన జీ. ఓ. ప్రభుత్వమే అమలు చేయడం లేదని లోకాయుక్త లో గాని, హైకోర్టు లో గాని రైతులతో కలిసి రిట్ వేస్తామని అన్నారు.

## విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం





**బోయినపల్లి (తెలంగాణ పత్రిక, జులై, 16) :**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపపల్లి మండలం బూరుగుపల్లి గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని ,విద్యార్థులకు ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్, ఆధ్వర్యం లో బహుమతుల ప్రదానం చేశారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి మెమెంటో, నోట్ బుక్ ,పెన్ ,ద్వితీయ, తృతీయ బహుమతి గెలుపొందిన వారికి కూడా మెమెంటో,నోట్ బుక్ ,పెన్ అందజేశారు.పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్, మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ యొక్క ప్రాముఖ్యతను వారు భారత దేశ స్వాతంత్ర ఉద్యమం లో దేశం కోసం ఏ విధంగా పనిచేశారు తెలియజేయడం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు నేతాజీ ,అంబేద్కర్ ,స్వామి వివేకానంద, లాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో గాను కృషి చేశారని స్వాతంత్రం తీసుకురావడం లో ఆయన పాత్ర దేశ ప్రజలు మరువలేరనిదని అని అన్నారు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన మహోన్నత పోరాట ధీరుడు నేతాజీ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆత్మీయ స్వచ్ఛంద ప్రధాన కార్యదర్శి బోయిని వేణు యాదవ్,ఉపాధ్యక్షులు ఎడపల్లి వంశీ,నాయకులు గణేష్,అనిల్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి పర్యావరణాన్ని పరిరక్షించాలి

- హుస్నాబాద్ ను ప్లాస్టిక్ రహిత నియోజకవర్గం గా తీర్చిదిద్దుదాం.
- గ్రామ గ్రామాన స్టీల్ బ్యాంక్ ఏర్పాటుకు శ్రీకారం.
- నేడు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నియోజకవర్గంలో పర్యటన.
- పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి



**హుస్నాబాద్ జూలై 16 (తెలంగాణ పత్రిక) :** పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజవర్గం మొత్తం విడతల వారిగా గ్రామగ్రామాన స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నట్లు పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయడానికి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారునేడు హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రంలో స్టీల్ బ్యాంక్ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లాంచనంగా ప్రారంభిస్తారని తెలిపారు నియోజకవర్గంలోని 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తామని,ఇక నుండి పెళ్ళిళ్ళు , శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి స్టీల్ సామాగ్రి వాడకం తప్పనిసరి చేస్తున్నట్లు వెల్లడించారు

నియోజవర్గంను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చడానికి తన తండ్రి పేరిట పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నారు. స్టీల్ బ్యాంక్ ద్వారా పెళ్ళిళ్ళు, శుభకార్యాల్లో స్టీల్ వస్తువుల వినియోగం పెంచి ప్లాస్టిక్ ను తగ్గించేలా చర్యలు తీసుకోనున్నారు. దీనిపై ఇప్పటికే మహిళా సంఘాల ద్వారా గ్రామగ్రామాన అధికారులు అవగాహన కల్పించారు.ఈ స్టీల్ బ్యాంక్ రేపు గురువారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రంలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని విడతల వారిగా అన్ని మండలాలు ,హుస్నాబాద్ పట్టణం 164 గ్రామాల్లో 276 మహిళా సంఘాల ఆధ్వర్యంలో వీటి నిర్వహణ కొనసాగించనున్నారు. పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ లో టిఫిన్ ప్లేట్స్,లంచ్ ప్లేట్స్ , వాటర్ టీ గ్లాస్ లు ,కప్స్ , డిష్ లు ,బకెట్లు , చెంచాలు వంటలకు అవసరమైన గిన్నెలు ఈ స్టీల్ బ్యాంక్ లో అందుబాటులో ఉంచనున్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో ని అన్ని మండలాల , హుస్నాబాద్ మున్సిపాలిటీ లోని 6,443 మహిళా సంఘాల్లో 69,706 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో సెర్ప్ కింద 164 గ్రామాల్లోని 276 మహిళా సంఘాలు ,మెప్మా కింద హుస్నాబాద్ మున్సిపాలిటీ లోని 20 వార్డుల్లో 22 మహిళా గ్రూప్ లో 5141 మంది సభ్యులు ఉన్నారు. వీటికి స్టీల్ బ్యాంక్ అందించనున్నారు.గవర్నర్ పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హైమవతి పర్యవేక్షించి అన్ని ఏర్పాట్లు చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి మొదటిసారి గవర్నర్ వస్తుండడంతో కార్యక్రమంలో పాల్గొనడానికి స్థానిక నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

## ప్రజా సమస్యలు తీర్చకపోతే ప్రభుత్వాలపై ప్రత్యక్ష పోరాటమే

- పేద ప్రజల పక్షాన నిలబడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ
- వేల కోట్లు సంపాదించిన వారు అసెంబ్లీ,పార్లమెంటులలో ఉన్నారు.
- బిజెపికి కమ్యూనిస్టులు ఎరుపు రంగు అంటే భయం
- సిపిఐ సిద్దిపేట జిల్లా 4 వ మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.






**హుస్నాబాద్ జూలై 16 (తెలంగాణ పత్రిక) :**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రత్యక్ష పోరాటానికి సిపిఐ పార్టీ సిద్ధమేనని,పేద ప్రజల సమస్యల నుండి పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ వారికి అండదండగా నిలుస్తున్న పార్టీ కి 100 సంవత్సరాల చరిత్ర ఉందని ఈ చరిత్రను ఏ పార్టీ తిరగరాయదని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో స్థానిక కేజేఆర్ గార్డెన్ లో నిర్వహించిన సిద్దిపేట జిల్లా నాలుగవ మహాసభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అనంతరం సిపిఐ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో ప్రపంచ స్థాయిలో సిపిఐ పార్టీకి మంచి గుర్తింపు ఉందని సిపిఐ పార్టీకి ప్రపంచ దేశాలలో అధికారంలో ఉందని రష్యా, కెనడా, జర్మని అమెరికా లాంటి అగ్ర రాజ్యాలలో సిపిఐ పార్టీ ఎర్ర జెండాను ఎత్తుకొని ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిని సంపాదించుకుందని ఆయన గుర్తు చేశారు. ప్రాంతీయ పార్టీలు కేవలం వాళ్ళ యొక్క ఉనికిని చాటుకొని స్వలాభం కోసం ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయని, అధికారంలో వచ్చి వేల కోట్లు సంపాదించుకోవడానికి ఈ ప్రాంతీయ పార్టీలు పుట్టాయని ప్రాంతీయ పార్టీలకు జాతీయ పార్టీలకు పేద ప్రజల సమస్యలు ఏమాత్రం పట్టవని ఆయన విమర్శించారు పేద ప్రజల పక్షాన పోరాడి నిలిచింది ఒక సిపిఐ పార్టీ అని సిపిఐ కార్యకర్తగా ఈరోజు మంచి స్థానం సంపాదించుకున్న వ్యక్తి పేద వర్గానికి చెందిన వాడేనని కమ్యూనిస్టుగా పుట్టి కమ్యూనిస్టుగా చావడమే సిపిఐ పార్టీ కార్యకర్త ముఖ్య లక్షణం అని ఆయన అన్నారు సిపిఐ పార్టీలో చాలామంది ప్రాణ త్యాగం చేసిన చరిత్ర ఉందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కానీ మలి దశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి రాష్ట్రాన్ని సాధించడంలో ఎంతో ముఖ్య పాత్ర పోషించింది సిపిఐ పార్టీ యెనని సాంబశివరావు అన్నారు. సిపిఐ పార్టీ పక్షాన ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఒకటే కోరుతున్నానని ప్రజా సమస్యలను తీర్చకపోతే ప్రభుత్వాలపై ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం కావలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి కమ్యూనిస్టులు,ఎరుపు రంగు అంటే భయం పుడుతుందని ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజాక్షేత్రంలో నిలదీసే సమయం దగ్గర్లోనే ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో మేము పొత్తు పెట్టుకుని ఒక సీటు మాకు కేటాయించడం జరిగిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కి సహకరిస్తామని కాకపోతే ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎప్పుడైతే విఫలం అవుతుందో అప్పుడు ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన నిలబడి పోరాటానికి సిద్ధంగా ఉంటామని ఆయన అన్నారు అంతకుముందు హుస్నాబాద్ పట్టణంలో అంబేద్కర్ కూడలి నుండి మల్లె చెట్టు చౌరస్తా మీదుగా సిపిఐ పార్టీ సభా ప్రాంగణం వరకు కార్యక ర్తలు భారీ కవాతు నిర్వహించి సభా ప్రాంగణానికి చేరుకున్నారు హుస్నాబాద్ పట్టణం పూర్తిగా ఎరుపు రంగుగా మారిపోయింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చేయడం లింగమూర్తి, సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, హుస్నాబాద్ మండల కార్యదర్శి గడిపే మల్లేష్, అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, విద్యార్థి సంఘ నాయకులు జేరిపోతుల జనార్ధన్, జనగాం రాజకుమార్ వివిధ అనుబంధ సంఘ నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులు ప్రజల ఫిర్యాదులను పరిష్కరించాలి

- నూతన సభ్యులకు ఐడి కార్డుల పంపిణీ
- ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు,పెందోట భూశంకరాచారి

హుస్నాబాద్, జూలై 16 (తెలంగాణ పత్రిక) :నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో )నేషనల్ చైర్మన్ ఐలేని శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెందోట భూశంకరాచారి జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు రవీందర్, హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎదులాపురం నవీన్, మండల ఉపాధ్యక్షులు వేముల వెంకటరమణ, మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగ ఆంజనేయులు, పట్టణ ఉపాధ్యక్షులు ఆషాడం శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు కోడూరి శ్రీదేవి,ఆధ్వర్యంలో నూతన సభ్యులకు ఐడి కార్డు లతో పాటు



అపాయింట్మెంట్ పత్రాలను అందజేశారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు భూశంకర చారి మాట్లాడుతూ ప్రజలు కార్యాలయంలో వచ్చి తమ సమస్యలను ఫిర్యాదులను వెంటనే అధికారులు స్వీకరించి వాటిని పరీక్షికరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రజలు ,అధికారుల మధ్య నిర్లక్ష్యం వెంటనే అధికారులు స్వీకరించి వాటిని పరీక్షికరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, బాధితుడు, బాధితురాలు గాని మన ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో కి ఫిర్యాదు చేసిన యెడల రాజ్యాంగానికి లోబడి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి సమస్య పరిష్కరించే దిశగా కృషి చేయాలని ప్రజలందరికీ అందుబాటులో ఉండి న్యాయం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ గా పంజా సంపత్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు గా బొమ్మగాని హరిబాబు, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ గడిపే సంపత్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా తగరం లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శిగా అమోజు ఆంజనేయులు, చిగురుమామిడి మండల అధ్యక్షులుగా బూర్ల రాజు, అక్కన్నపేట కన్వీనర్ గా చొప్పరి సంపత్ నియమిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలో తీసుకెళ్లాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి
- బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయండి
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, వొడితల సతీష్ కుమార్

హుస్నాబాద్, జూలై 16 (తెలంగాణ పత్రిక) :రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వైఫల్యాలను గ్రామ గ్రామాన ప్రజలలో తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం లో ఈరోజు కోహెడ మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ గ్రామాలవారిగా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.
రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు.





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు.
గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాం లో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ,, జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు.
భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

# హుస్నాబాద్ పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించండి

- కేంద్ర మంత్రిని కోరిన బిజెపి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు

హుస్నాబాద్, జూలై 16 (తెలంగాణ పత్రిక) :హుస్నాబాద్ పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని హుస్నాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు భక్తుల శంకర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. బుదవారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు వరియోగుల మురళీధర్ తో మర్యాద పూర్వకంగా



కలిశారు.హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రహరీ గోడ, ఆలయ ముఖద్వార తోరణం నిర్మాణానికి ,ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించి, కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఇటీవలబండి సంజయ్ జన్మదిన సందర్భంగా బత్తుల శంకర్ బాబు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, విజయవంతం చేయగా శంకర్ బాబును కేంద్ర మంత్రి అభినందించారు. బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా పేద విద్యార్థులకు బాసటగా నిలిచేందుకు "మోదీ కానుక సైకిల్" పంపిణీ కార్యక్రమం హుస్నాబాద్ నియోజకవర్గంలో వచ్చే వారంలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ వరియోగుల మురళీధర్ స్వామి, ప్రధాన కార్యదర్శి వరియోగుల అనంతస్వామి, కోశాధికారి మంథని శ్రీనివాస్ తదితరలు పాల్గోన్నారు.

# ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు కు ఇసుక మొరం అనుమతి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్

కామారెడ్డి టౌన్, జూలై 16 ( తెలంగాణ పత్రిక) : ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి లబ్ధిదారులకు ఇసుక అవసరం పడినప్పుడు పంచాయతీ సెక్రెటరీ కీ దరఖాస్తు సమర్పించిన లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ బుధవారం సబ్ కలెక్టర్, ఆర్డీఓ లు, తాసిల్దార్స్, ఎంపీడీవోస్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ టెలికాన్ఫరెన్స్ లో ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఇసుక రవాణా గురించి ఎంపీడీవోలకు, పంచాయతీ సెక్రెటరీలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా ఇవ్వబడుతుంది



,రవాణా ఏర్పాటు లబ్ధిదారులే చేసుకోవాలి అని అన్నారు. అంతేకాక ఇసుక లభ్యత లేనట్లయితే పక్క మండల నుంచి ఇసుకను పొందవచ్చు అని పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లకు మొరం అవసరమైన వారు పంచాయతీ కార్యదర్శి సిఫారసుతో ట్రాక్టర్కు 300 చొప్పున టిప్పర్ కు 1200 చొప్పున డిడి రూపంలో చెల్లించి మొరం అనుమతి పొందవచ్చు అని అన్నారు. ఇట్టి ఇసుక రవాణాపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆర్డీవోలు,
ఏడి మైన్స్ కు ఆదేశాలుఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ బాన్స్ వాద కిరణ్మయి, పి.డి హౌసింగ్ విజయ పాల్ రెడ్డి ,తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# ధర్మారెడ్డి పల్లి కాలువ పనులు పూర్తి చేయాలి

- పనులు వచ్చే వానకాలం వరకు పూర్తి కావాలి.
- పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టు సిబ్బందికి తెలిపినారు ఎమ్మెల్యే కుంభం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 16 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఈరోజు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ధర్మారెడ్డి కాలువ పనులను త్వరగా పూర్తిచేయాలని గోకారం చెరువు వద్ద ధర్మారెడ్డి పెల్లి కాలువ పనులను పరిశీలిస్తూ అధికారులతో రైతులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.
కాలువ పనులు వేగవంతంగా పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీరు అందే విధంగా చర్య తీసుకోవాలని, గత పాలకులు పట్టించుకోలేని పాపానికి ఇక్కడి రైతులు చాలా



నష్టపోయారని, ధర్మరెడ్డిపెల్లి కాలువ వెడల్పు లేనందున చాలా ఇబ్బందులకు గురి కావడం జరిగిందని, ఇప్పుడు దాదాపు 350 క్యూసెక్కుల నీళ్లు ప్రవహించేటట్లు కాలువను ఏర్పాటును చేస్తున్నామని, ఇది ఇందిరమ్మ రాజ్యం అని రైతులు ఎవరు అధైర్య పడవదని ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వమని, నిన్న మొన్నటి వరకు కంటే పది రేట్లు ఎక్కువ వచ్చే కాలువను ఏర్పాటు చేసి దాదాపు ఈ కాలువ 12 కిలోమీటర్ల వరకు విస్తరింప చేస్తున్నామని,ఈ కాల్వ ద్వారా గోకారం నుండి నార్కెట్పల్లి మండలం లింగోటం వరకు విస్తరించి ఉంటుందని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల నాయకులు యుగంధర్ రెడ్డి కూలిపేమల్లేశం బద్దం సంజీవరెడ్డి ఈతాప రాములు రేఖల ప్రభాకర్ గుండు దానయ్య నూతి రమేష్ పులిపల్పుల రాములు చెరుకుశివయ్య పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య కాసుల వెంకన్న గరిసె రవి పలుసం సతీష్ గౌడ్ వంగాల వెంకన్న మామిడి సత్తిరెడ్డి పాశం స్వామి మామిడి నరేందర్ రెడ్డి గంగ దారి పాండు శ్రీధర్ రెడ్డి జడిగి మల్లేశం పబ్బు ఎల్లయ్య ఉక్కుర్తి స్వామి బాతరాజు నరసింహ తుమ్మల శ్రీను చిట్టేడి జనార్ధన్ రెడ్డి ఆర్డీఓ ఎంపీడీవో ఎమ్మార్వో సిబ్బంది,మరియు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు,

# జుజ్జులరావుపేట గ్రామ కార్యదర్శి కి వినతి పత్రం

- పలు సమస్యలపై నివేదికను వినతి పత్రం ద్వారాసమర్పన
- స్పందించిన జుజ్జులరావుపేట గ్రామ కార్యదర్శి
- జుజ్జులరావుపేట గ్రామానికి ఎల్లవేళలా నా వంతు పూర్తి సహకారం అందిస్తా.

కొత్తగూడెం ఆర్ సి జూలై 16 (తెలంగాణ పత్రిక ) :ఉమ్మడి ఖమ్మం జిల్లా.కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామ కార్యదర్శి కి వినతి పత్రం అంద జేయటానికి ఖమ్మం జిల్లా భార తీయ జనతా పార్టీ అధ్య క్షులు నెల్లూరి కోటేశ్వరరావు మరియు కూసుమంచి మండల అధ్యక్షు రాలు పుణ్యవతి ఆదేశాలనుసా రం భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కౌన్సిల్ మెంబర్ పొన్న%శీ% ఉపేందర్ నాయుడు జుజ్జు లరావుపేట గ్రామ కార్యదర్శి కి గ్రామానికి సంబంధించిన



కొన్ని విషయాలను కార్యదర్శి తెలియ పరచడం జరిగినది. ఈ వర్షాకాల సమయంలో గ్రామానికి సంబంధించిన వీధిలైట్లు , సైడ్ కాలంలో డ్రైనేజీ పూడికతీత , వీధి శుభ్రతలు , సకాలంలో మిషన్ భగీరథ , గ్రామ మంచినీటి సరఫరా , గ్రామ పురువీధుల్లో దోమల నివారణ , సాయంత్రం టైములో దోమల నివారణకు పిచికారి చర్య , గ్రామంలో నిత్య ము సీసీ కెమెరా పర్యవేక్షణ , మరి యు ప్రస్తుతము వన మహో త్సవం జరుగుతున్న సందర్భంగా గ్రామ వీధుల్లో రోడ్లుకు ఇరు ప్రక్క న మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కౌన్సిల్ మెంబర్ పొన్న ఉపేందర్ నాయుడు జుజ్జులరావుపేట గ్రామ శాఖ బూత్ కమిటీ అధ్యక్షులు ఆదూరి భుజంగ రెడ్డి , బక్కతట్ల వెంకట రామయ్య మరియు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసినా

- చుంచుపల్లి (తెలంగాణ పత్రిక) మండల రిపోర్టర్. కొల్లూరు వెంకటేశ్వర్లు



కొత్తగూడెం ఆర్ సి జూలై 16 (తెలంగాణ పత్రిక ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. ఈదురు గడ్డ గ్రామపంచాయతీలో ని వైరా శాసనసభ్యులు. మాలోతు రాందాస్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన. తెలంగాణ పత్రిక చుంచుపల్లి మండల రిపోర్టర్. కొల్లూరు వెంకటేశ్వర్లు. మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమంలో. చురుకుగా పాల్గొని. అలుపెరగని పోరాటం చేసిన మా నాయకుడు. మాలోతు రాందాస్ నాయక్ కి. శుభాకాంక్షలు తెలియజేసిన రియల్ ఎస్టేట్ వెంకన్న. ఈ యొక్క కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# బచ్చుల కోరి వెంకటయ్య దశదిన కర్మ లో పాల్గొన్న

- యాదవ సంఘం జిల్లా నాయకులు. ఎల్లావుల పాపారావు %ఢ% బి ఆర్ ఎస్ యువజన నాయకులు, తరాల మహేష్ యాదవ్

కొత్తగూడెం ఆర్ సి జూలై 16 (తెలంగాణ పత్రిక ) : ఉమ్మడి ఖమ్మం జిల్లా వాస్తవ్యులు. ముచ్చర్ల గ్రామములో. బచ్చల కోరి వెంకటయ్య. దశ దిన కర్మలలో పాల్గొని. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి. నివాళులర్పించిన. యాదవ సంఘం జిల్లా



నాయకులు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని. యాదవుల సమస్యల మీద ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి. ఆయన మరణం మాకు తీరని లోటు అని. ఆయన కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో. బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు, జక్కుల శ్రీనివాస్ యాదవ్. తరాల నరేంద్ర యాదవ్. తదితరులు పాల్గొని నివాళులర్పించారు

# రైతుల హరిగోశలు సాగర్ ఎడమ కాలువకు నీటిని వెంటనే విడుదల చేయాలి

- సామాజిక కార్యకర్త సుంకర క్రాంతి కుమార్. డిమాండ్

నేరేడుచర్ల: బిజులై 16 (తెలంగాణ పత్రిక) :సాగర్ ఆయకట్టు రైతులు ఎగువ నుంచి వస్తున్న నీటితో సాగర్ ఇప్పటికే నిండుకుండను తలపిస్తుండడంతో ఆనందోత్సాహాలలో ఉండగా ఇప్పటివరకు నీరు విడుదల కాకపోవడంతో ఇప్పటికే బోర్లు బావులు ఆధారంగా నార్లు పోసుకున్న రైతులు కోళ్ల నీరు సరిపోక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో కొందరు నాటుకు సమాయత్తమవుతుండగా బోర్ల, బావుల నీరు సరిపోకుంటే నాటు వేస్తే పొలం ఎండిపోతుందని ఆందోళనలో ఉన్నందున వెంటనే సాగర్ ఆయకట్టు రైతుల కోసం ఎడమ కాల ద్వారా పూర్తిస్థాయిలో నీటిని అందించి



రైతులని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం మాజీ జిల్లా కార్యదర్శి సామాజిక కార్యకర్త సుంకర క్రాంతి కుమార్ బుధవారం విలేకరుల సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నిరుపేద మహిళకు కస్తూరిబా హాస్టల్ లో వాచ్మెన్ ఉద్యోగం ఇచ్చి ఆదుకోండి



హుజురాబాద్ జూలై 16 (తెలంగాణ పత్రిక) :వికలాంగుడైన భర్త, నిరుపేద కుటుంబానికి చెందిన తమకు కస్తూరిబా హాస్టల్ లో నైట్ వాచ్ మెన్ ఉద్యోగం ఇచ్చి ఆదుకోండి.ఇటీవల జమ్మికుంట కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలలో నైట్ వాచ్మెన్ గా నోటిఫికేషన్ విడుదల చేయగా జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన పాతకాలస్వరూప భర్త శ్రీనివాస్ దరఖాస్తు చేసుకున్నారు.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన పాతకాల స్వరూప 2006 లో బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన రాచపల్లి శ్రీనివాస్ తండ్రి రామయ్య వికలాంగుడను ఆదర్శ వివాహం చేసుకోగా తమకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె జన్మనిచ్చారు. నాటి నుండి నేటి వరకు వికలాంగుడైన తన భర్త శ్రీనివాస్ అనారోగ్య సమస్యలు గురి కావడంతో ప్రతినెల హాస్పిటల్కు చూపిస్తూ మందులు వాడుతూ చాలీచాలని జీవనం గడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నిరుపేదలైన తమకు కస్తూర్బా గురుకుల బాలికల గురుకులంలో నైట్ వాచ్మెన్ ఉద్యోగం కల్పి ంచి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ఆర్థిక సహాయం అందించిన ఇన్స్టామార్ట్ రైడర్స్



కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, జూలై16(తెలంగాణ పత్రిక ) :కరీంనగర్ లోని ఇన్స్టామార్ట్ రైడర్స్ తమ తోటి రైడర్ అన్వార్ కి ఆసరాగా నీల్చారు. ప్రమాదవాశాత్తు బైక్ ఆక్సిడెంట్ జరిగింది.రైడర్స్ కట్టారాంపూర్ లోని మైదానంలో క్రికెట్ మ్యాచ్ ఆడి ప్రైజ్ మనీ 5000 రూపాయలు అన్వార్ కి అందించారు.అన్వార్ మాట్లాడుతూ మనిషి పరిచయం వేరు, సహాయంవేరు,పరిచయం ఉన్న మనిషి సహాయం చేస్తాడన్న నమ్మకం లేదు
సహాయం చేసే ప్రతిమనిషి పరిచయం ఉండాల్సిన అవసరం లేదు అని మీరందరు నిరూపించారని,నాకు సహాయం చేసిన ప్రతి ఒక్క ఇన్స్టామార్ట్ రైడర్స్ కి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఇన్స్టామార్ట్ ఎస్ ఎం కుమార్ స్వామి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో రైడర్స్ అందరు పాల్గొన్నారు.

# గవర్నర్ కి ఘన స్వాగతం పలికిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 16 :తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం నిజామాబాదుకు విచ్చేసిన సందర్భంగా,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్: రేకులపల్లి భూపతి రెడ్డి గవర్నర్ కి పుష్పగుచ్ఛంతో ఆత్మీయంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గవర్నర్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హుందాన్, జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో జిపిఎస్ గుర్బాబాడి స్కూల్‌లో పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జూలై 16 :**లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో జిపిఎస్ గుర్బాబాది స్కూల్‌లో నోట్బుక్స్, పెన్లు, న్యూట్రిషన్ జ్యూస్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా అధ్యక్షులు సోడి కృపాల్ సింగ్ హాజరై మాట్లాడుతూ, జీరో స్కూల్‌ను పునర్జీవనం తీసుకురావడంలో పాఠశాల హెడ్‌మాస్టర్ చిన్నయ్య స్వామి, వాణి టీచర్‌లను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, అందుకే నోట్బుక్స్, పెన్ల పంపిణీ చేయడం జరుగుతుందని, చక్కగా చదువు కొనసాగేలా అన్ని రంగాలలో ముందుకు నడవాలని కోరుకున్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నిర్వాహకులు విద్యార్థులకు నోట్బుక్స్, పెన్లు న్యూట్రిషన్ జ్యూస్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో అధ్యక్షులు లింబాద్రి, కార్యదర్శి రాఘవేంద్ర బాబు, ఖజానాదారు అంకం రాజేందర్, దాత గురుప్రసాద్ పాల్గొన్నారు.

## టీఎన్జీవో ఎస్ అధ్యక్షుడు సుమన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా బోనాల ఉత్సవాలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 16 :**ప్రతి ఆషాడమాసంలో జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ లో వెలసిన శ్రీశ్రీశ్రీ నవదుర్గ ఆలయంలో టీఎన్జీవోఎస్ అధ్యక్షుడు సుమన్ ఇతర కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి,సిపి సాయి చైతన్య,నుడా ఛైర్మెన్ కేశ వేణు,లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా ప్రజలు సుభిక్షంగా ఆనందోత్సవాల మధ్య ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వారు అన్నారు. టీఎన్జీవో ఎస్ వారు ప్రతి సంవత్సరం నవదుర్గ మాత ఆలయంలో బోనాల పండగ నిర్వహించడం ఎంతో శుభ సూచకమని అమ్మవారి దయ వివిధ శాఖలు పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు, అవరోధాలు లేకుండా ఎలాంటి మహమ్మారిలు రాకుండా కోరారు. అలాగే ఇంత పెద్ద ఎత్తున టీఎన్జీవో అధ్యక్షుడు సుమన్ కులమతాలకు తేడా లేకుండా అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు చేయడంతో పాటు మహా అన్నదాన ప్రసాదం వితరణ కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు.

## చేయుతనిచ్చే సేవై నిలుద్దాం:ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 16 :**ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో సేవా కార్యక్రమాల్లో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా తోడు లేని వారికి తోవై నిలబడాలని మరియు ఆకలితో ఉన్న వారికి నిత్యం అన్నదానం చేయ్యాలని పిలుపునిచ్చారు. తమ కార్యవర్గ ప్రతినిధులకు అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు కార్యదర్శి వాలా బాలకిషన్ కలిసి ఐడి కార్డులను అందచేశారు ఈ కార్యక్రమంలో సంస్థ కార్యవర్గం లోని కోశాధికారి జయదేవ్ వ్యాస్ ఉపాధ్యక్షురాలు సుజాత సుర్యరాజ్,గౌరవ సలహాదారులు పట్టేవార్ శ్రీనివాస్,సుమీల శర్మ, ఈ.సి మెంబెర్స్ మద్ది గంగాధర్,యం.వి సుజాత రెడ్డి,సంతోష్ రెడ్డి మరియు దాతలు బోడ హన్మండ్లు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో జిపిఎస్ గుర్బాబాడి స్కూల్‌లో పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జూలై 16 :**లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో జిపిఎస్ గుర్బాబాది స్కూల్‌లో నోట్బుక్స్, పెన్లు, న్యూట్రిషన్ జ్యూస్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా అధ్యక్షులు సోడి కృపాల్ సింగ్ హాజరై మాట్లాడుతూ, జీరో స్కూల్‌ను పునర్జీవనం తీసుకురావడంలో పాఠశాల హెడ్‌మాస్టర్ చిన్నయ్య స్వామి, వాణి టీచర్‌లను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, అందుకే నోట్బుక్స్, పెన్ల పంపిణీ చేయడం జరుగుతుందని, చక్కగా చదువు కొనసాగేలా అన్ని రంగాలలో ముందుకు నడవాలని కోరుకున్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నిర్వాహకులు విద్యార్థులకు నోట్బుక్స్, పెన్లు న్యూట్రిషన్ జ్యూస్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో అధ్యక్షులు లింబాద్రి, కార్యదర్శి రాఘవేంద్ర బాబు, ఖజానాదారు అంకం రాజేందర్, దాత గురుప్రసాద్ పాల్గొన్నారు.

### యూనియన్ బ్యాంకు లో

## ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం

- మహబూబ్ నగర్ యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్లు టి. రమేష్ బాబు, టి. రాజేష్ బాబు



**తెలంగాణ పత్రికు చారకొండ :**యూనియన్ బ్యాంకు లో రైతులకు, ఖాతాదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని మహబూబ్ నగర్ యూనియన్ బ్యాంకు చీఫ్ మేనేజర్లు రమేష్ బాబు, సురేష్ బాబు అన్నారు. బుధవారం వివిధ పత్రికల్లో చారకొండ యూనియన్ బ్యాంకు మేనేజర్ రమేష్ రైతులు, ఖాతాదారుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తున్నారని వచ్చిన వార్తలకు స్పందించిన జిల్లా యూనియన్ బ్యాంకు చీఫ్ మేనేజర్లు రమేష్ బాబు, రాజేష్ బాబు చారకొండ యూనియన్ బ్యాంకు ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు, ఖాతాదారులకు సకాలంలో క్రాప్ లోన్లు, గోల్డ్ లోన్లు చెల్లించి రైతులు, ఖాతాదారుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని బ్యాంకు మేనేజర్ రమేష్ కు సూచించారు. బ్యాంకులో ఎలాంటి ఇబ్బందుల ఎత్తకుండా చూసుకోవాలని రైతులకు, ఖాతాదారుల లావాదేవీల కు సంబంధించిన పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మేనేజర్ రమేష్ కు ఆదేశించారు. చారకొండలో 1978లో యూనియన్ బ్యాంకు ను ఏర్పాటు చేయడం జరిగిందని దాదాపు 47 ఏళ్లు అయిందని అన్నారు. యూనియన్ బ్యాంకు లో క్రాప్ లోన్లు, గోల్డ్ లోన్లు, ముద్ర లోన్లు, వెహికిల్ , ఎస్ ఎం ఈ, గృహ రుణాలు,
వ్యవసాయ సంబంధిత రుణాలు, డైరీ లోన్స్, కోళ్ల పరిశ్రమలు తదితర లోన్లు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. యూనియన్ బ్యాంకు లో ఇప్పటివరకు 150 కోట్ల టర్నోవరుకు చేరుకుందని అన్నారు. ఖాతాదారులు, రైతులు యూనియన్ బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మేనేజర్ రమేష్, అచ్చంపేట యూనియన్ బ్యాంక్ మేనేజర్ కోళ్ల. నరసింహ, బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

# అట్టహాసంగా తెలంగాణ యూనివర్సిటీలో స్నాతకోత్స వేడుకలు

- రాష్ట్రంలోనే తెలంగాణ విశ్వవిద్యాలయం అగ్రభాగాన ఉంది
- గవర్నర్,ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జూలై 16 :**తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మకమైన రెండవ స్నాకోత్సవం విజయవంతం మైందని వైస్ -ఛాన్సర్ ఆచార్య టి యాదగిరిరావు తెలిపారు. విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన స్నాతకోత్సవ ప్రాంగణంలో స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందం,బాంబు డిస్పోజల్ టీం, ఇంటలిజెన్స్ అధికారులు పర్యవేక్షణలో భారీ బందోబస్తు మధ్య అంగరంగ వైభవంగా స్నాతకోత్సవం పూర్తయింది. ఈ సందర్భంగా గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ చాన్సర్ విష్ణుదేవ్ వర్మ గారికి ఏడవ పటాలపు గాడ్ ఆఫ్ హెూనర్ టీం మరియు బ్యాండ్ టీం ఆర్ఎస్ఐ కొమ్ము శ్రీకాంత్ ఆధ్వర్యంలో గౌరవ వందనం సమర్పించినారు. అనంతరం గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి జిష్ణుదేవ్ వర్మ స్నాతకోత్సవాన్ని ఉద్దేశిస్తూ ప్రసంగిస్తూ రాష్ట్రం పేరుతో ఏర్పాటుచేసిన తెలంగాణ విశ్వవిద్యాలయానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని గర్వంగా చెప్తున్నానని తెలిపారు. చైతన్యవంతమైన ఈ మట్టిలోని ప్రజల ఆకాంక్షలు,ఎ ామర్థ్యాలు విశ్వవిద్యాలయ అభివృద్ధిలో స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ విశ్వవిద్యాలయం సాధించిన విజయాలు, విశేషమైన ప్రగతిపూర్వకమైన సంఘటనలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. 2006లో ఆరు కోర్సులతో ప్రారంభమై నేడు ఏడు విభాగాలలో 24 ఉపవిభాగాలుగా 31 కోర్సులతో బిక్నూరు సారంగపూర్ క్యాంపస్లతో సహా ఇక్కడ ప్రధాన క్యాంపస్ లో విద్యా వికాసం చెందడం ఆనందంగా ఉందని తెలిపారు. గడిచిన 19 సంవత్స రాల కాలంలో ఇక్కడి అధికారులు అధ్యాపకుల ు,విద్యార్థులు పరిశోధకుల ఉమ్మడి కృషి అంకితభావం ప్రతిబింబిస్తుందన్నారు. స్నాతకోత్సవ ఏర్పాట్లు కేవలం విద్యాపరమైన లక్ష్యసాధన మాత్రమే కాదని విశ్వవిద్యాలయంలో నాణ్యమైన,సాంకేతిక విద్య,ఉపాధి కల్పించే భవిష్యత్ ప్రయాణానికి మార్గాన్ని నిర్దేశిస్తుందన్నారు. 2023 - 24 రాష్ట్ర ఆర్థిక సర్వే ప్రకారం 51 శాతం పట్టభద్రులు దేశానికి నైపుణ్యాల కొరత తీరుస్తూ ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. ఈ విశ్వవిద్యాలయం అనేకమైన, ఆశాజనకమైనటువంటి పారిశ్రామిక విద్యాపరమైన సంబంధాలతో ముందుకు పోవడం స్వాగతించాల్సిందన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చెప్పినట్లు విద్య యొక్క అంతిమ లక్ష్యం సృజనాత్మకమైన మానవుని తయారు చేయడంతో పాటు,ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ చారిత్రాత్మకమైన అభివృద్ధిని స్పృశించడం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొఠారి కమిషన్ లో చెప్పినట్లుగా దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుందనేది విశ్వవిద్యాలయ విజయాలు రుజువు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన భారత రసాయన శాస్త్ర సాంకేతిక సంస్థ మాజీ డైరెక్టర్ ఆచార్య శ్రీవారి చంద్రశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం నుండి బయటకు వెళ్లిన ప్రతి విద్యార్థికి ఆందోళనతో పాటు అవకాశాలు కనిపిస్తాయి అన్నారు. ఆందోళన చెందకుండా అవకాశాల వైపు పరిగెత్తాలి అన్నారు. వర్తమాన కాలంలో అనేక అవకాశాలతో విద్యార్థులు తమ నైపుణ్యాలను, కౌశలాలను, అభిరుచులను ఉపయోగించుకొని అనేక రకాలుగా స్థిరపడే అవకాశం ఉందన్నారు విద్యార్థులు ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది జీవితమనేది పందెం లాంటిది కాదని ఇది ఒక ప్రయాణం మాత్రమేనని గుర్తు చేశారు. ఈ ప్రయాణానికి సమయస్ఫూర్తి లోతైన అధ్యయనం తో పాటు తీసుకునే నిర్ణయాలు మీద భవిష్యత్ నిర్ణయం జరుగుతుందని తెలిపారు. వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఈ యాదగిరిరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న కోర్సుల వివరాలతో పాటు అవస్థాపన సౌకర్యాలను సమగ్రంగా తెలియపరిచారు. విశ్వవిద్యాలయంలో సమీప భవిష్యత్తులో ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పరిపాలనా భవనము 500 మంది విద్యార్థినిలకు అన్ని రకాల వసతులు ఉండే విధమైన బాలికల హాస్టల్ ను, వెయ్యి మంది కెపాసిటీతో ఉండే ఆడిటోరియం అన్ని హంగులతో క్రీడా మైదానం అభివృద్ధి లాంటి భవిష్యత్ ప్రణాళికలను తెలియజేశారు. విశ్వవిద్యాలయం విస్తరణలో భాగంగా విశ్వవిద్యాలయ పరిధిని నిజామాబాదు కామారెడ్డి నుండి ఆదిలాబాద్ నిర్మల్ జిల్లాలకు విస్తరించే కృషి చేస్తానన్నారు. ఈ విశ్వవిద్యాలయ మౌలికమైన అభివృద్ధి, ప్రజా ప్రతినిధులతో పాటు,బోధన బోధనేతర సిబ్బంది యొక్క కృషి మీదనే ఆధారపడుతుందని తెలియజేశారు. ఈ స్నాతకోత్సవంలో 15 విభాగాలలో 2014 నుండి 2023 వరకు 132 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందించినారు. 156 మంది పరిశోధకులకు డాక్టరేట్ పట్టాలిచ్చారు. ఈ స్నాతకోత్సవంలో డీన్స్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్,ప్రొఫెసర్ అపర్ణ,ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ లావణ్య,ప్రొఫెసర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవంలో ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల,ప్రొఫెసర్ హారతి,ప్రొఫెసర్ నాగరాజు,ప్రొఫెసర్ కనకయ్య,ప్రొఫెసర్ విద్యావర్ధిని, ప్రో అరుణ ప్రొఫెసర్ నాగరాజు పాత, పి ఆర్వో డైరెక్టర్ డా.ఏ పున్నయ్య లతో పాటు బోధన బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులు ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షంలో నిలుస్తున్న నవీన్ రెడ్డి

- సీఎంఆర్ఎఫ్ ద్వారా 34 మంది లబ్ధిదారులకు నూతన జీవన ఆశ
- తక్షణ వైద్య అవసరాలకు ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్సీ



**షాద్‌నగర్, జూలై 16 (తెలంగాణ పత్రిక):**పేదలకు సంక్షేమం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు శాసన మండలి సభ్యుడు నాగరకుంట నవీన్ రెడ్డి చెక్కులు, ఎల్ఓసీలు పంపిణీ చేశారు. షాద్‌నగర్‌లోని కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో 34 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్, కేశంపేట, కొత్తూరు, నందిగామ, చౌదర్‌గూడ, కడ్తాల, కుల్కచర్ల, చిన్నచింతకుంట, దామరగిద్ద, మరికల్, పెంట్లవెల్లి, చిన్నంబావి మండలాల లబ్ధిదారులు పాల్గొన్నారు. ముఖ్యంగా పేదవర్గాల వారు వైద్య ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిధి వారికి బాసటగా నిలుస్తోంది. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యం. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఆరోగ్య రంగాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా చూస్తోంది. సీఎం సహాయ నిధి ఎంతోమందికి ప్రాణాధారంగా మారుతోంది. అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి రామకృష్ణ, బాబురావు, శేఖర్ పంతులు, కాట్న రవీందర్, యారం శేఖర్ రెడ్డి, నాగిళ్ల వెంకటేష్, బాలరాజు గౌడ్, శ్రీశైలం యాదవ్, గోపాల్ గౌడ్, పిట్టా ప్రేమ్ కుమార్, అశోక్ రెడ్డి, సోలిపూర్ ఆంజనేయులు, మధుసూదన్ రావు, నరేందర్ రెడ్డి, మున్నూరు నరేందర్, ఘనపూర్ నర్సింలు, గుట్ట రాజు, సుధీర్, మధు తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు స్పందిస్తూ "ఈ ఆపద సమయంలో చేసిన సహాయం మాకు గొప్ప ఊరట ఇచ్చింది. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేసిన మానవతా సహాయం మర్చిపోలేం. ఆయనకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు.

# పాల్వంచ సొసైటీకి పంట రుణాలకు 33 లక్షల రూ// మంజూరు

- సొసైటీ అధ్యక్షులు కొత్వాల
- కొత్త రుణాలకు అర్హులైన రైతులు ఆగస్టు 1 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి-కొత్వాల



**కొత్తగూడెం ఆర్ సి జూలై 16 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా రైతులు పంట రుణాలకు గాను,33 లక్షల రూ// లు మంజూరు అయ్యాయని,సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. బుధవారం పాల్వంచ సొసైటీ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం,నిర్వహించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ 2025-26 ఖరీఫ్ సీజన్ కు గాను డిసిసిబి. ద్వారా ఇప్పటి వరకూ రుణాలు పొందని కొత్త వారికి, సొసైటీ ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు వారి అర్హత ప్రకారం అదనంగా ఇచ్చుటకు కేటాయించారన్నారు. కొత్తగా రుణాలకు దరఖాస్తు చేసుకునే రైతులు,ఆగస్టు 1 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని,కొత్వాలఅన్నారు. రైతులు తమ భూమి వివరాలతో పట్టాదారు పాసుబుక్, 1- బి, పహాని, ఈసి, నో డ్యూస్, ఆధార్ తో పాటు నాలుగు ఫోటోలు సొసైటీ కార్యాలయంలో ఇవ్వవచ్చని అన్నారు. సొసైటీ ద్వారా రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, సబ్సిడీపై విత్తనాలు పంపిణీ, ధాన్యం కొనుగోలు, సభ్యులకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, రుణాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని,కొత్వాల, అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కొత్వాల,అన్నారు.
ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, జరబన సీతారాం బాబు, భూక్య కిషన్, నిమ్మల సువర్ణ, బర్ల వెంకటరమణ, సొసైటీ సీఈఓ జి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా ప్రముఖులతో గవర్నర్ ఇష్టాగోష్టి

- ఫొటో ఎగ్జిబిషన్ సందర్శన





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై16 :** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాకు చెందిన వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన కవులు, కళాకారులు, రచయితలు, జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందిన క్రీడాకారులు, సామాజిక కార్యకర్తలు పలు రంగాలకు చెందిన ప్రముఖులతో ఇష్టాగోష్టి జరిపారు. తెలంగాణ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం, కలెక్టరేట్ కు విచ్చేసిన గవర్నర్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాకు చెందిన శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ తదితరులు గవర్నర్ ను పూలబొకేలు అందించి సాదరంగా స్వాగతం పలికారు. జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరు ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మొదటగా సందర్శించారు. జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి ఫోటో ఎగ్జిబిషన్ ఆధారంగా ఆయా శాఖల కార్యక్రమాల వివరాలను తెలియజేయగా, గవర్నర్ ఎంతో ఆసక్తితో ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు.
అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన జిల్లాకు చెందిన కవులు, కళాకారులు, రచయితలు, జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందిన క్రీడాకారులు, సామాజిక కార్యకర్తలు పలు రంగాలకు చెందిన ప్రముఖులతో ఇష్టాగోష్టి భేటీ నిర్వహించారు. ఆయా రంగాలలో సేవలందిస్తున్న ప్రముఖుల గురించి గవర్నర్ పేరుపేరున వివరాలు తెలుసుకుని అభినందించారు.
పిన్న వయసులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణ, అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారిణి గూగులోత్ సౌమ్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రమేష్ కార్తీక్ నాయక్ లతో పాటు బల్లాష్టు మల్లేష్ (థియేటర్ ఆర్టిస్ట్), కందకుర్తి యాదవరావు (చరిత్రకారులు), చిన్ని కృష్ణుడు (ఆదర్శ రైతు), అమృతలత (ప్రముఖ రచయిత), నాలేశ్వరం శంకరం (కవి), వీ.పీ. చందన్ రావు (కవి, రచయిత), అష్ట గంగాధర్ (జానపద కళాకారులు), పాయల్ కోట్గిర్కర్ (ప్రముఖ తబలా వాయిద్య కారులు), పంచరెడ్డి లక్ష్మణ్ (ప్రముఖ కవి), గణపతి అశోక శర్మ ( అష్టావధాని), తల్లావజ్జల మహేష్ బాబు (ప్రముఖ కవి), కాసర్ల నరేష్ రావు ( కవి, రచయిత), ఘనపురం దేవేందర్ (కవి, వ్యాఖ్యాత), డాక్టర్ డి.శారద (ప్రముఖ విద్యావేత్త, రచయిత), గంట్యాల ప్రసాద్ (సాహితీవేత్త), తిరుమల శ్రీనివాస్ ఆర్య (ప్రముఖ కవి), కత్తి గంగాధర్ (సాంస్కృతిక విభాగం విలేఖరి), బోచ్కర్ ఓంప్రకాష్ (కవి, అష్టావధాని), ఆరుట్ల శ్రీదేవి (సాహితీ పరిశోధకులు), శ్రీమన్నారాయణ చారి (కవి, ప్రముఖ వ్యాఖ్యాత), కళా లలిత (ప్రముఖ యాంకర్), బి.కళా గోపాల్ (కవి, రచయిత), మద్దుకూరి సాయిబాబు (సామాజిక సేవా కార్యకర్త, రచయిత), చింతల గంగాదాస్ (కవి, వ్యాఖ్యాత), చింతల శ్రీనివాస్ గుప్తా ( ప్రముఖ కవి), డాక్టర్ అన్నందాస్ జ్యోతి (విద్యావేత్త, రచయిత), కైరకొండ బాబు (ప్రముఖ చిత్రకారులు), సిర్ప లింగం (ప్రముఖ కళాకారులు), చిందు బాబయ్య (కళాకారులు), మహమ్మద్ రషీద్ (రేలా రే రేలా ఫేం కళాకారుడు), సాయి లవోల (జానపద కళాకారులు), జయలక్ష్మి (నాట్య గురువు), గంగాదేవి (జానపద గాయని), పసునూరి వినయ్ కుమార్ (కొరియోగ్రఫర్), టి. స్వప్నా రాణి (మ్యూజిషియన్), కే. సంతోష్ కుమార్ ( వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్), అష్ఫాక్ ఆసిఫ్ (ఉర్దూ కవి, వ్యాఖ్యాత), దారం గంగాధర్ (రచయిత)
తదితర 40 మంది వివిధ రంగాల ప్రముఖులతో చర్చ గోష్టి జరిపిన అనంతరం గవర్నర్ వారితో పాటు, జిల్లా అధికారులతో కలిసి ఫోటో సెషన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్ Epaper.Telanganapatrika.in


# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కి టీజేఎస్ నాయకుల వినతి

- స్థానిక సంస్థల ఎన్నికలో మా పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వండి
- టీజేఎస్ జిల్లా అధ్యక్షులు మోరే గణేష్, యువజన సమితి జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్



**కరీంనగర్ తెలంగాణ పత్రిక జులై 16:**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీజేఎస్ బలంగా ఉన్న స్థానాల్లో టికెట్లు కేటాయించాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ని తెలంగాణ జనసమితి నాయకులు కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.గత రాచరిక పాలనను గద్దెదింపడంతో పాటు ప్రజా ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా ఏర్పాటు చేయడం కోసం ప్రొఫెసర్ కోదండరాం కృషి చేశారని టీజేఎస్ నాయకులు గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలబడడానికి తెలంగాన జన సమితి పార్టీకి శాసనసభ ఎన్నికల్లో కానీ పార్లమెంట్ ఎన్నికల్లో కానీ ఎటువంటి ప్రాతినిథ్యం లేకపోయినప్పటికి తెలంగాణ రాష్ట్రానికి పట్టిన టిఆర్ఎస్ దుర్మార్గపు పాలన ఓడిపోవాలని ప్రొఫెసర్ కోదండరాం కాగ్రెస్ పార్టీ మద్దుతుగా నిలబడడం జరిగిందని,సంస్థగతంగా తెలంగాణ జన సమితి బలంగా ఉన్నప్పటికిని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకు చీలకూడదన్న ఉద్దేశంతో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్కు మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.అయితే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కు తెలంగాణ జన సమితి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయడం జరిగింది.ఈ తరుణంలో రాబోయె స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ జన సమితి కార్యకర్తలను గెలిపించాల్సిన బాధ్యత ప్రొఫెసర్ కోదండరాంతో పాటు కాంగ్రెస్ పార్టీపై కూడా ఉందని టీజే ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమలో జిల్లా అధ్యక్షులు మోరే గణేష్, యువజన సమితి జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్, జిల్లా ఉపాధ్యక్షులు కర్రే సతీష్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి భాను,శంకరపట్నం మండల అధ్యక్షులు నెలవేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్ట్ ఫంక్షనల్ వర్టికల్, నందు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి వివిధ కేసులలో నిందితులకు శిక్షలు పడే విదంగా కృషి చేసిన

- ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ కు ప్రశంస పత్రం అందించి అభినందించిన, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్




**కొత్తగూడెం ఆర్ సి జూలై 16 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పర్యవేక్షణ విధులు చేస్తున్న జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్లు జరిగిన. నెలవారీ క్రైమ్ సమీక్ష సమావేశంలో భాగంగా.ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్,ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ప్రశంస పత్రం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, డి.సి.ఆర్.బి డిఎస్పీ ఎన్ మల్లయ్య స్వామి, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్, డి.సి.ఆర్.బి సిబ్బంది ఎస్సై ప్రవీణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

# మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణ నిధుల కోసం విజ్ఞప్తి



**కరీంనగర్ తెలంగాణ పత్రిక జులై 16:**బుధవారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ని కరీంనగర్ లోని వారి నివాసం లో గన్నేరువరం లక్ష్మీ నరసింహస్వామి మున్నూరు కాపు పటేల్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బాలయ్య ఆధ్వర్యంలో కలిసి అసంపూర్తిగా ఉన్న సంఘ భవన కాంపౌండ్ నిర్మాణానికి ఎంపీ ఫండ్స్ నుండి 10 లక్షల రూపాయలను మంజూరు చేసి గన్నేరువరం లో ఉన్న 200 మున్నూరు కాపు కుటుంబాల కు సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరడం జరిగింది దీనికి వారు సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే నిధులు మంజూరు అయ్యేవిధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో గన్నేరువరం మున్నూరు కాపు సంఘము ఉపాధ్యక్షుడు పుల్లెల రాము నాయకులు పుల్లెల జగన్ మోహన్ పాల్గొనడం జరిగింది.?

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి జిల్లాలో 100% గెలిచి ముఖ్యమంత్రికి గిఫ్ట్ గా ఇవ్వాలి

- ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంట్లో ప్రతి వ్యక్తికి చేరవేసే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలి
- రేజర్ల గ్రామం లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమం లో మట్టా దంపతులు



**సత్తుపల్లి, జులై 16 (తెలంగాణ పత్రిక) :**స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి జిల్లాలో 100% గెలిచి ముఖ్యమంత్రికి గిఫ్ట్ గా ఇవ్వాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం రేజర్ల గ్రామం లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమం లో మట్టా దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంట్లో ప్రతి వ్యక్తికి చేరవేసే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలి అన్నారు. రేజర్ల ప్రభుత్వ పాఠశాల చిన్నారులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. రేజర్ల గ్రామం లో బిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారుడు కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి వారి సహకారంతో రేజర్ల గ్రామంలో సుమారు 40 లక్షలు రూపాయలతో వ్యవసాయ గోదాం ప్రారంభించారు. రేజర్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పల్లె దవాఖా నూతన భవనమును ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి వారి సహకారంతో రేజర్ల గ్రామంలో చెరువు వద్ద బతుకమ్మ ఘాటును 50 లక్షలు రూపాయలతో ఘాట్ ను ప్రారంభించారు. రేజర్ల ప్రభుత్వ పాఠశాలలో బిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతులు మీదుగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు షూస్, సాక్సులు అందజేశారు. రేజర్ల గ్రామంలో ప్రజలు రేజర్ల గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు. రేజర్ల ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు. మా కష్ట సుఖాల్లో ఆనాటి నుండి ఈనాటి వరకు మాకు తోడునీడగా ఉన్న రేజర్ల గ్రామ ప్రజలకు అభివృద్ధిని అందిస్తామని హామీ ఇచ్చారు. బిఎంఆర్ ట్రస్టు ద్వారా కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి రేజర్ల ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు ద్వారా పేద ప్రజలకు సహాయం అందిస్తున్నందుకు వారిని వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి, తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి మీ అందరి ఆశీస్సులు పరుగులు పెడుతుందని, ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందని ప్రజల ఆశీస్సులతో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదరణలో పేద ప్రజలకు అందుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. మీరందించిన ఈ ఎమ్మెల్యే పదవి మీ ఆశీస్సులతో వచ్చిందని, నిత్యం ప్రజలకు ఈ సత్తుపల్లి నియోజకవర్గంలో నిత్యం అందుబాటులో ఉంటామని తెలియజేశారు. పాఠశాల చిన్నారులు ఉద్దేశించి ప్రతి ఒక్కరు మంచిగా చదువుకోవాలని, పుట్టిన ఊరుకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, చదివే ఒక ఆయుధంగా మన జీవితాన్ని మంచిగా మలుచుకోవాలని చిన్నారులకు తెలియజేశారు. ఒక అమ్మ లాగా రేజర్ల ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు. పాఠశాల చిన్నారులతో భోజనం చేస్తూ అమ్మ లా వారి చదువు, పాఠశాలలో రోజు వారి భోజనం వివరాలు, ఆరోగ్య వివరాలు తెలుసుకుంటూ ప్రతి చిన్నారిని పలకరిస్తూ, వారితో కాసేపు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో రేజర్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# జిల్లాలోని రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలి

- రైతులకు ఆయిల్ పామ్ సాగు, లాభాలపై అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ఏటూరునాగారం(ములుగు) జులై16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**జిల్లాలోని రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు.బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆయిల్ పామ్ సాగుపై వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సంయుక్త సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగురైతులకులాభదాయకమని వ్యవసాయ ఉద్యాన శాఖలు సంయుక్త కృషి తో 2025 26 సాగు లక్ష్యాలను పూర్తి చేయాలనీ తెలిపారు. అలాగే మండల వ్యవసాయ అధికారి వారిగా సాగు లక్ష్యాలను నిర్దేశించి, పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు.పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అవగాహన సదస్సులు, ప్రచారం నిర్వహించాలని సూచించారు. పామ్ ఆయిల్ పంట సాగు ద్వారా రైతులకు అనేకలాభాలుచేకూరుతాయని, ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ, రాయితీల వివరాలనుతెలియపరచాలన్నారు.జిల్లాలో మండల ాల వారిగా ఏ ఈ ఓ క్లస్టర్ వారిగా 5 ఎకరాలు పైబడిన రైతుల వివరాలను, బోరు సౌకర్యం కలిగిన రైతులను గుర్తించి ప్రతి ఒక్కరిని ఆయిల్ పామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మొత్తం 5000 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేయాలని, నిర్దేశించిన టార్గెట్లను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సంజీవ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, వ్యవసాయ , ఉద్యాన అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వంద సంవత్సరాల పోరాటాల చరిత్ర సీపీఐ ది

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు




**పెనుబల్లి, జులై 16 (తెలంగాణ పత్రిక) :**భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ది వంద సంవత్సరాల పోరాట చరిత్ర అని, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ ఆశాదీపమని భాగం హేమంతరావు అన్నారు. బుధవారం మండల పరిధి లోని గట్టుగూడెం గ్రామం లో జరిగిన సీపీఐ పెనుబల్లి మండల 9వ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటుందని పేదవాడి భూమి కోసం, భుక్తి కోసం అలుపెరగని పోరాటాలు చేసిందని పాలకపక్షాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిలదీస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మించిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో భూ పోరాటంలో విజయం సాధించామని అనేక సంవత్సరాలుగా పోడు భూములపై చేసిన పోరాటాలు చేసిన ఫలితంగా హక్కులు సాధించామని, ఇది సిపిఐ విజయమని పేర్కొన్నారు. అదే విధంగా దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని గిరిజన చట్టాలను అటవీ చట్టాలను కార్మికుల చట్టాలను మార్చివేస్తూ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం పనిచేస్తుందని దుయ్యబట్టారు ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను దారుణంగా కాల్చి చంపుతున్నారని ఇది చట్ట వ్యతిరేకమైనదని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న మైనింగ్ ను అనుయాయులకు కట్టబెట్టడానికే అడవిలో విధ్వంసకాండ సృష్టిస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా ప్రజలు ప్రజాస్వామికవాదులు బిజెపి వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ వామపక్ష భావజాలం తక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీగా అనేక సమస్యలపై పోరాడి ప్రజా సమస్యలను పరిష్కరించి ఉద్యమ పార్టీగా కొనసాగుతున్నామని ఇది ఇక్కడి కార్యకర్తల కృషి అని అభినందించారు. అదేవిధంగా భవిష్యత్ ఉద్యమ బలోపేతానికి పార్టీ కార్యకర్తలంతా ఏకతాటిగా పనిచేయాలని పిలుపునిచ్చారు ఈనెల 19, 20 వ తేదీల్లో మధిరలో ఖమ్మం జిల్లా మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభ లో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించబడుతుందని ఈ మహాసభ జయప్రదానికి కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు పిఎసిఎస్ డైరెక్టర్ పద్దం జోగయ్య అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగు నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, జిల్లా నాయకులు సీతామాలక్ష్మి మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, నాయకులు పొదిల భాస్కర్, తడికమళ్ళ యోబు, చిల్లి ముంత ముత్తారావు,సరియం నాగేశ్వరావు, పైద కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ జగదీష్ రెడ్డి పోంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



**కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాసు (పోస్ట్ ఆఫీస్ సెంటర్) :**కొత్తగూడెం:-పదవి లో ఉన్నప్పుడు చేపట్టిన సంస్కరణలు, నిర్ణయాలతో పది మందికి మేలు జరగాలని కోరుకునే వ్యక్తి పోంగులేటి శ్రీనివాసరెడ్డి, అని కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసు, అన్నారు.. అలాంటి వ్యక్తి వ్యక్తి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు.. మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎదుగుదల చూసి ఓర్వలేక చేస్తున్న జగదీశ్ రెడ్డి ఖబడ్దార్..పోంగులేటి చరిష్మా ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు, నిత్యం ప్రజలతో మమేకమయ్యే మంత్రి పై నిందలు వేస్తారా, పొంగులేటి శ్రీనన్న పై మరోసారి ఎలాంటి వ్యాఖ్యలు చేసిన ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# జిలేబీ,సమోసాలు భారతీయ వంటకాలేనా....?

## నిజంగా ఇవి ఆరోగ్యానికి హానికరమేనా..?



**తెలంగాణ పత్రిక బ్యూరో :** జిలేబీ,సమోసావంటకాల్లో నూనె, చక్కెర స్థాయులు ఎక్కువగా ఉంటున్నాయని,సిగరెట్ ప్యాకెట్లపై పెట్టిన హెచ్చరిక బోర్డుల్లాగే జిలేబి,సమోసాల పై,ప్రజలకు అవగాహన కల్పించేందుకు బోర్డులు ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.అయితే, కేంద్రం ఈ వార్తల్ని కొట్టిపారేసింది. సాధారణ ఆరోగ్య సలహా మాత్రమే జారీ చేశామని,సంబంధిత వంటకాల పేర్లను ప్రస్తావించలేదని స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో అసలు జిలేబీ,సమోసాలు భారతీయ వంటకాలేనా? ఇంకెక్కడినుంచైనా వచ్చాయా?అని చాలా మంది శోధించడం మొదలుపెట్టారు? జిలేబీ,సమోసాల మూలాల గురించి తెలిస్తే కచ్చితంగా ఒకింత ఆశ్చర్యపోవాల్సిందే.మధ్య ఆసియా,అఫ్గానిస్థాన్ నుంచి సమోసా మన దేశానికి వచ్చింది. దీనిని అక్కడ సంబుసా అని పిలిచేవారు.సాధారణంగా అక్కడ సమోసాను మాంసంతో నింపేవాళ్లు.13-14 శతాబ్దాల కాలంలో దిల్లీ సుల్తాన్‌ల పాలనలో ఇది భారత్‌కు వచ్చింది.ఆ తర్వాత కాలంలో దానికి స్థానిక రుచులు తోడయ్యాయి.మాంసం బదులు బంగాళాదుంపలు,ఇతర కూరగాయలను సమోసాలో నింపడం మొదలు పెట్టారు.కొన్ని నివేదికల ప్రకారం,భారత్‌లో ప్రతి సంవత్సరం 2,100 కోట్ల సమోసాలు విక్రయిస్తున్నట్లు అంచనా.జిలేబీని కొందరు స్వదేశీ వంటకంగా చెబుతుంటారు.కానీ, దీని మూలాలు పశ్చిమాసియాలో ఉన్నాయట.అక్కడ దీనిని జిలేబియా అని పిలిచేవాళ్లు. భారత్‌కు ఈ వంటకం పరిచయం కాకముందు,ఇరాన్,అరేబియా దేశాల్లో విస్తృత ప్రాచుర్యం పొందింది.మొఘల్ చక్రవర్తులు భారతదేశాన్ని పాలించిన 15వ శతాబ్దకాలంలో ఈ వంటకం భారత్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు దీనిని దేశ వ్యాప్తంగా ఎక్కువ మంది ఇష్టపడే వంటకాల్లో ఒకటిగా పేరు గడించింది. భారత్‌లో యేటా 34 కోట్ల జిలేబీ విక్రయాలు సాగుతున్నట్లు ఓ నివేదిక చెబుతోంది.

**నిజంగా ఇవి ఆరోగ్యానికి హానికరమేనా..?**

ఆరోగ్య నిపుణుల మాటల ప్రకారం,జిలేబీ,సమోసా, లడ్డూలలో అధిక మొత్తంలో నూనె, చక్కెర స్థాయులు ఉండటం వాస్తవమే.వీటిని మోతాదుకు మించి తీసుకుంటే అనారోగ్యానికి దారి తీసే అవకాశాలు ఉన్నాయి. ఉదాహరణకు ఒక గులాబ్ జామ్‌లో దాదాపు నాలుగైదు టీస్పూన్‌ల చక్కెర ఉంటుంది.అదే ఒక సమోసాలో 11 నుంచి 12 గ్రాముల ఆయిల్ ఉంటుందని అంచనా.ఇలాంటి ఆహార పదార్థాలు రోజూ తింటే,ఊబకాయం,మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు వచ్చేందుకు ఆస్కారం ఉంది. అలాగని వీటిపై నిషేధం విధించాలన్న ఆలోచన ప్రభుత్వాలకు లేదు.కాకపోతే,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యాన్ని నిపుణులు చెబుతున్నారు.

# స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందించిన బాల్య మిత్రులు



**వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబ ావి మండలం తేదీ జులై16 :**చిన్నంబావిమండలంలోని పెద్దదగడ గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి కి ఇటీవల అనారోగ్యంతో తన భర్త అకాల మరణం పొందడంతో ఆమె కుటుంబానికి కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి పూర్వ విద్యార్థి మిత్రులు. అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఆమె పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ.45,000 సేకరించిన నగదును భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా ఆమెకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసనిచ్చారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో మౌనిక, ముని, పృద్వి, గిరి, సోను, బాలకృష్ణ తదితరులు ఉన్నారు

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

## నేడు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి,ఎమ్మెల్యే మట్టా పర్యటన



సత్తుపల్లి, జులై 16 (తెలంగాణ పత్రిక) :రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదుప్ దురిశెట్టి, జిల్లా అధికారులు, జిల్లా,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నేడు పలు కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, సత్తుపల్లి నుంచి ఒక ప్రకటన వెలువడింది. కార్యక్రమంలో భాగంగా ఉదయం 9:30 గంటలకు సత్తుపల్లి పట్టణంలోని రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాల పథకం కింద స్వయం సహాయక బృందాలకు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో మహిళలతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొననున్నారు. ఉదయం 11:20 లకు పెనుబల్లి మండలం పాత కుప్పెనకుట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన నున్నారు. కావున ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయ కులు, మండల, గ్రామ నాయకులు,కార్యకర్తలు, మహిళా శక్తి సభ్యులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

## యోజకవర్గంలో మంత్రి పొంగులేటి,ఎమ్మెల్యే మట్టా పర్యటన



సత్తుపల్లి, జులై 16 (తెంగాణ పత్రిక) :రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీవాస రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దంగస్ నాయక డాక్టర్ మట్టా దంగస్ నాయక నేడు ప కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాయం, సత్తుపల్లి నుంచి ఒక ప్రకటన మెవడింది. కార్యక్రమంలో భాగంగా – దయం 9:30 గంటకసత్తుపల్లి పట్టణంలరాణి సెబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి సంబరా పదగామంలో గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొననున్నారు. కావున ఈ కార్యక్రమంలో అశాఖ ప్రభుత్వ అధికారు, సత్తుపల్లి ప్రింట్, ఎక్ట్రా"క్ మీడియా సోదరు, జిల్లా కాంగ్రెస్ నాయకయోజకవర్గ కాంగ్రెస్ నాయక మండ, గ్రామ నాయకకార్యకర్తు, మహిళా శక్తి సభ్యు, ప్రజ పాల్గొకోరారు.

## దసరా, దీపావళి పండుగలకు ఉచితంగా చీరలు పంపిణీ

- మహిళా సంఘాలు ఏర్పాటు పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన



ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,సత్తుపల్లి జూలై 16 (తెలంగాణ పత్రిక) :తెలంగాణలోని మహిళలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పారు. దసరా దీపావళి పండుగలకు ఉచితంగా చీరలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోబో తుందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని రేజర్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ 60 ఏళ్లు నిండిన మహిళలతో ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అలాగే 15 ఏళ్లు నిండిన ప్రతి మహిళ సంఘాల్లో ఉండేలా చూడాలని సూచించారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని. పదిమందికి ఉపాధి కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి మహిళ గర్వంగా తల ఎత్తుకొని జీవించేలా స్వయం ఉపాధి సంక్షేమ పథకాలు. ప్రత్యేకంగా రూపొందించి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## నేడు వైరాలో గిరిజన సంఘం విస్తృత స్థాయి సమావేశం

- హాజరవుతున్న సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్

తెలంగాణ పత్రిక, జులై 16 ఖమ్మం స్టాపర్ /వైం :తెలంగాణ గిరిజన సంఘం( టీజీఎస్ )ఉమ్మడి ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశం గురువారం వైరా పట్టణం బోడెపూడి భవన్ లో జరుగుతుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బానోత్ బాలాజీ భూక్యా వీరభద్రం తెలిపారు, గిరిజన సమస్యలు, విద్యా, వైద్యం, పోడు భూముల సమస్య, తండాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని, జిల్లా గిరిజన అభివృద్ధికి ఐటీడీఏ ఏర్పాటు, అనేక అంశాలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు వైరా సమావేశం లో రూప కల్పన చేస్తున్నట్లు వారు తెలిపారు, సమావేశం కు ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరామ్ నాయక్ హాజరవుతున్నట్లు తెలిపారు, సమావేశానికి సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు ఆహ్వానితులు అందరూ సకాలంలో ఉదయం 10 గంటలకు చేరుకోవాలని వారు ఒక ప్రకటనలో కోరారు,

## కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగస్వాములందరిపై విచారణ జరపాలి

- మధన్ మోహన్ రావు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



కామారెడ్డి, జూలై 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లో భాగస్వామ్యం అయిన వారి ఎవరు ఆస్తులు లెక్క కట్టినా అంచనాకు మించి ఉన్నాయి.
ఈఏన్సీ మరళీధర్ రావు దగ్గరే 5 వందల కోట్ల పైన ఉన్నాయి అంటే...కేసీఆర్ ,కేటీఆర్, హరీష్ దగ్గర ఎంత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.శ్రీధర్ ,హరిరామ్ నాయక్ ల దగ్గర ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయి.కాళేశ్వరం నిర్మాణం లో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్కరి పై విచారణ జరపాలి.కేసీఆర్ అసమర్థత తో ప్రాజెక్టులు పూర్తి కాలేదు.బిఆర్ఎస్ ప్రభుత్వం లో పదేళ్లు ఇరిగేషన్ శాఖ ను కేసీఆర్ ,హరీష్ రావే చూసారు.దోపిడీ దారుల ఆస్తులు జప్తు చేసి పేద ప్రజలకు పంచాలి.

## మర్యాదపూర్వకంగా కలిసిన మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్



కామారెడ్డి, జులై 16,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.వాలియా కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ కు బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.గతంలో డాక్టర్ బి వాలియా సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో ప్రొఫెసర్ ఆర్థోపెడిక్ గా పనిచేసి ప్రమోషన్పై కామారెడ్డి జిల్లా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టారు.

## దసరా, దీపావళి పండుగలకు ఉచితంగా చీరలు పంపిణీ

- మాయమాటలతో మహిళలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రజల కష్టాలుమరిచి సంబరాలు చేయడం సిగ్గుచేటు..
- రూ.2500 మహిళాభృతి, రూ.4వేల పెన్షన్ ఎక్కడ..
- సాగునీరు లేక తల్లడిల్లుతున్న తెలంగాణా రైతాంగం..
- మంత్రుల పర్యటనతో పెద్దపల్లికి ఒరిగిందేమీలేదు..
- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి..



పెద్దపల్లి, ప్రతినిధి జూలై16(తెలంగాణ పత్రిక): ఎన్నికల సందర్భంగా మహిళాలోకానికి ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని బిఆర్ఎస్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహరరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ధికార ప్రతినిధి చిరుమల్ల రాకేష్ తో కలిసి ఆయన మాట్లాడుతూ, ప్రజలు, రైతుల కష్టాల గురించి ముగ్గురు మంత్రులు మాట్లాడకపోవడం, కేవలం సంబరాలకే పరిమిత కావడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500, వృద్దులకు ఇస్తామన్న రూ.4వేల పెన్షను, 200యూనిట్ల కరెంటు, ఉచితబస్సు, తులం బంగారం, వంటి హామీలు సరిగా అమలు కావడం లేదని వారు విమర్శించారు.బిరైతుభరోసా కాదు.ఎన్నికల భరోసా. అధికారంలోకి వస్తే రుణాలు మాఫీ చేస్తామని బింకాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకోకుండా రైతులను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే దాసరి అన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తుండటంతో రైతుభరోసా ప్రకటించిన ముఖ్యమంత్రి మిగతా రెండుపంటల రైతుభరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్షాలు లేక రైతులు ఆకాశం వైపు దీనంగా చూస్తున్నారని కాళేశ్వరం పంపుల ద్వారా నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సూచించారు. కేసిఆర్ మీద కోపంతో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని హితవు పలికారు. రైతుల ఓపిక నశిస్తే తెలంగాణ అట్టుడికిపోతదని హెచ్చరించారు. అక్రమ అరెస్టులతో కార్యకర్తలను ఆపలేరు..–చిరుమల్ల రాకేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి.. మంత్రుల పర్యటన సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేయడం పట్ల బిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరుమల్ల రాకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో శాంతిభద్రతలు గాడితప్పాయని, హత్యలు, హత్యాయత్నాలు, దొంగతనాలతో వర్ధిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు, రైతులకోసం న్యాయమైన డిమాండ్ల కోసం కధంతొక్కుతున్న బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి, నిర్భందాలకు గురిచేసినంత మాత్రానా ఉద్యమాలను అణచలేరని స్పష్టం చేశారు. నీళ్ళులేక తల్లడిల్లుతున్న రైతంగానికి కాళేశ్వరం ద్వారం సాగు నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లలా పనిచేస్తున్నారని రాకేష్ ఆరోపించారు. ఈ సమవేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు వంగల తిరుపతిరెడ్డి, పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, నాయకులు పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, పెద్ది వెంకటేష్, కొండయ్య రాజా, ఆర్నకొండ రాజు, ఫహీం, సలావుద్దీన్, ఆరేపల్లి సరేష్, ఉప్పు శివకుమార్, కొమురయ్య, దరుగుల రవి, తంగళ్ళపల్లి కుమార్, ఇబ్రహీం, ఆడెపు రాజు, సుధాటి కరుణాకర్, తూముల శ్రీనివాస్, బోయిని మనోజ్, కిరణ్, దిలీప్ , శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అనవసర కార్యక్రమాలు తగదు

- రేవంత్ సర్కారు విద్యా వ్యవస్థను పటిష్టంగా అమలు పరుస్తుంది
- ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలి
- కుకునూరుపల్లి మండల విద్యా శాఖ అధికారుల తీరును ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్తాం
- మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి



గజ్వేల్, జులై 16,(తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి సర్కారు రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టంగా అమలు పరచేందుకు ఎంతో కృషి చేస్తుందని కొండపాక మార్కెట్ కమిటీ విరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కుకునూరుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుకునూరుపల్లి మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం చాలా తగ్గిందని ఆయన అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని వారిని తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు పని చేయాలన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో మండల విద్యా శాఖ అధికారుల తీరు చాలా ఆశ్చర్యకరంగా ఉందన్నారు. మండల విద్యా శాఖ అధికారి అనవసరపు కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నరన్నారు. గతంలో కూడా ఇలాంటి కార్యక్రమాల వల్లనే పదవ తరగతి ఫలితాల శాతం తగ్గిందన్నారు. అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. అనవసర కార్యక్రమాల జోలికి వెళ్ళవద్దని ఆయన సూచించారు. ప్రయివేట్ పాఠశాలపై కూడా విద్యా శాఖ అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. ప్రభుత్వ ఆశయాలను అధికారులు పాటించడం లేదన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో విద్యా శాఖ అధికారులు ప్రవర్తిస్తున్న తీరును త్వరలోనే జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## నానో యూరియాతో సత్ఫలితాలు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





ఏటూరునాగారం(ములుగు) జులై16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:వ్యవసాయ రంగంలో నానో యూరియాతో సత్ఫలితాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుధవారం మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలోని స్నేహ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ కేంద్రం లో వ్యవసాయ శాఖ, ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యం లో నానో యూరియా ప్లస్, నానో డీఏపీ పై ( డ్రోన్ తో పిచికారి చేసే )అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా నానో యూరియా ద్వారా పొలాల్లో వేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నదని అన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతోమొట్టమొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత ఓ భారతీయుడిని ఇది దేశానికే గర్వకారణం అన్నారు. సత్వర ప్రయోజనం అందించే నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించుటకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో సమావేశాలునిర్వహించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. రైతు శిక్షణ కార్యక్రమాలు ప్రదర్శన నిర్వహించి నానయురియాను ఎలా ఉపయోగించాలి రైతులకు ప్రత్యక్షంగా చూపించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల అధిక దిగుబడి, ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, పర్యావరణహితం కలుగుతుందన్నారు.లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. పంట సాగుకు ముందుకువచ్చే రైతులకు ప్రభుత్వ సబ్సిడీలతో పాటు, ఇతర అన్ని విధాల తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి.సురేష్ కుమార్,
ఇఫ్కో డిఎం విశాల్ షిండే, స్నేహ ఎఫ్ పి ఓ సి ఈ ఓ చాంద్ పాషా, ఎఫ్ పి ఓ డైరెక్టర్లు అశోక్, పోరికా ప్రమేలా, కవిత, ఎం పి డి ఓ హనుమంత్ రావు, , టిజివిబి బ్యాంక్ మేనేజర్, మండల వ్యవసాయ అధికారులు నల్లెల్లా శ్రీధర్, పరమేశ్వర్, ఏ ఈ ఓ రామ్‌చంద్రాపూర్ కావ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ ఏర్పాటు ను విరమించుకోవాలి. జి ఓ నెం:49 రద్దు చేయాలి




బండారు రవికుమార్( తెలంగాణ పత్రిక )అదిలాబాద్ జిల్లా జూలై 16 :ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కో కన్వీనర్ కుమ్రం భీం ఆసిఫాబాద్ టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ ఏర్పాటును విరమించుకోవాలని జీవో 49 రద్దు చేయాలని, దీని వలన జీవో( 49 తో) ఆసిఫాబాద్ జిల్లా లోని 339 గ్రామాలకు మనుగడ లేకుండా పోతుందని వెంటనే దాన్ని ఉపసంహరించుకోవాలని ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కో కన్వీనర్ బండారు రవి కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఉట్నూర్ లోని పంక్షన్ హాల్ లో జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు..ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ ఉన్నందున గ్రామసభలు నిర్వహించకుండా ప్రజాభిప్రాయ సేకరణ తీసుకోకుండా, పీసా చట్టం అమలు చేయకుండా జీవో తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధము అన్నారు . అటవీ శాఖ ఇప్పటికే ఆదివాసీ గ్రామాలకు ద్వారా మంజూరైనా బోర్లు, త్రిఫేస్ కరెంట్, రహదారులను గ్రామాలలో వేయనీయకుండా అడ్డుపడుతున్నారు. ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లను సైతం కట్టకుండా అడ్డుపడుతున్నారు. ఇప్పటికే కవ్వాల్ టైగర్ జోన్ పేరుతో ఆదివాసీల అభివృద్ధి ఎన్నో ఆంక్షలు పెట్టి అభివృద్ధికి అడ్డుపడుతున్నారని మళ్ళీ 49 టైగర్ కంజర్వేషన్ పేరుతో ఆదివాసీల మనుగడ ప్రశ్నర్థకం చేసే ప్రయత్నాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు భూపాల్, ఉడతా రవీందర్, పైళ్ల ఆశయ్య దర్శనాల మల్లేష్, కుశన్న రాజన్న, పూసం సచిన్, ఎర్ర పున్నం, తొడసం శంబు, అన్నమొల్ల కిరణ్, బొజ్జ ఆశన్న, కోట శ్రీనివాస్ అశోక్, ఆత్రం తనుష్ తదితరులు పాల్గొన్నారు
అభినందనలతో బొజ్జ ఆశన్న జిల్లా అధ్యక్షులు

## మాజీ నక్సలైట్ కు సుఫారీ ఇచ్చి చంపే పిచ్చినా ఎమ్మెల్యే మనుమడు

- కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్యే మనుమడు హస్తం ఉన్నట్లు సమాచారం
- కోటి రూపాయల వివాదంతోనే అనిల్ హత్యకు కారణమా
- మాజీ నక్సలైట్ కు గన్ను కొనిచ్చిన ఎమ్మెల్యే మనుమడు




తెలంగాణ పత్రిక/కొల్చారం/మెదక్ జిల్లా :ఎస్సీ సెల్ కాంగ్రెస్ కార్యదర్శి అనిల్ హత్యలో కీలక అప్డేట్ ఆర్థిక లావాదేవులే ఈ హత్యకు కారణం అని తెలుస్తుంది ఈ హత్య ఘటనతో కడప జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే మనుమడు హస్తం ఉన్నట్లు తెలుస్తుంది అనిల్ కి ఎమ్మెల్యే మనుమడితో ఆర్థిక సంబంధాలు ఉన్నట్టు సమాచారం ఓ ల్యాండ్ సెటిల్మెంట్లో కోటి రూపాయలు డిమాండ్ చేసిన అనిల్ డబ్బులు ఇవ్వకపోవడంతో అతని నుండి బెంజ్ కార్ లాక్కున్నాడు నిన్న గాంధీభవన్ సమావేశానికి హాజరైన అనిల్ ఆ తరువాత రియల్ ఎస్టేట్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి.. గొడవ పడినట్టు తెలుస్తుంది హైదరాబాద్ నుంచి అనిల్ ను రెండు కార్లల్లో వెంబడించిన దుండగులు హత్య చేశారు ఓ మాజీ నక్సలైట్ తో ఎమ్మెల్యే మనుమడు ఒప్పందం కుదుర్చుకున్నట్టు సమాచారం ఆ గ్యాంగుకు ఎమ్మెల్యే మనుమడు తుపాకి సైతం అందజేసినట్లు తెలుస్తుంది అనిల్ కేసు తవ్వే కొద్ది సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి అనిల్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు గత నాలుగైదు ఏళ్లుగా మెదక్ జిల్లా కావచ్చు హైదరాబాద్ కేంద్రంగా తాను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న క్రమంలో కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్యే మనుమడుతో అతనికి పరిచయం ఏర్పడింది ఆ పరిచయం కాస్త వాళ్ళ ఇద్దరి మధ్య కూడా స్నేహానికి దారి తీసినటువంటి పరిస్థితి అదేవిధంగా వీళ్ళిద్దరూ కూడా రియల్ ఎస్టేట్ చేస్తూ వీళ్ళిద్దరి మధ్య ఆర్థిక సంబంధాలు ఏర్పడ్డాయి ఏర్పడిన తర్వాత వీళ్ళిద్దరూ హైదరాబాదులో నానకరం గూడ అనేది చాలా ప్రైమ్ లొకేషన్ ఓ ల్యాండ్ సెటిల్మెంట్లో ఈ ఎమ్మెల్యే మనబడి నుంచి కోటి రూపాయలు డిమాండ్ చేశారు అనిల్ కానీ ఆ ఎమ్మెల్యే మనుమడు ఇవ్వకపోవడంతో అనిల్ అతని దగ్గర ఉన్నటువంటి బెంజ్ కార్ ఏదైతే ఉందో అతని నుంచి లాక్కొని అనిల్ వచ్చాడు నిన్న ప్రమాదానికి గురైనటువంటి సమయంలో కూడా అనిల్ వద్ద బెంజ్ కార్ ఉంది గత నాలుగైదు నెలల నుంచి ఈ బెంజ్ కార్ను అనిలే నడుపుతున్నట్టు అయితే మనకు సమాచారం అందుతుంది అయితే నిన్న గాంధీభవన్లో ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించినటువంటి కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశానికి హాజరవ్వడం జరిగింది సమావేశం ముగించుకొని వస్తున్నటువంటి క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది...

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం
Epaper.Telanganapatrika.in



# ఆర్యవైశ్య అన్నదాన సత్రంపై విచారణ చేపట్టాలి

- మనం పత్రికలో వరుస కథనాలపై స్పందించిన సామాజిక కార్యకర్త
- ప్రజావాణిలో ఆధారాలతో ఫిర్యాదు

కొత్తగూడెం ఆర్ సి జూలై 16 (తెలంగాణ పత్రిక) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కొత్తగూడెం :-జూలై 16 భద్రాద్రి జిల్లా సూపర్ బజార్ సెంటర్లో ఉన్న ఆర్యవైశ్య అన్నదాన సత్రం లోపాలపై సంబంధిత ప్రభుత్వ అధికారులు విచారణ చేపట్టాలని సామాజిక కార్యకర్త మురళి డిమాండ్ చేశారు.అన్నదాన సత్రం లోపాలపై ఇటీవల మనం పత్రికలో వరుస కథనాలు రావడం జరిగింది. ఈ కథనాలకు స్పందించిన సామాజిక కార్యకర్త మురళి భద్రాద్రి జిల్లా కలెక్టరేట్లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్యవైశ్య అన్నదాన సత్రంపై విచారణ జరపాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మురళి మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణం ఎంజీ రోడ్డులో ఆర్య వైశ్య అన్నదాన సత్రం ఉందని ఈ సత్రాన్ని కొందరు దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. గతంలో ఈ సత్రంలోని నిత్య అన్నదానం జరిగేదన్నారు. 1933 సంవత్సరంలో బ్రిటిష్ కాలంలో ఈ సత్రం స్థాపించారన్నారు.



కోపరేటివ్ సొసైటీ హైదరాబాద్ లో సత్రం 140/1960 నెంబర్ లో రిజిస్ట్రేషన్ అయిందన్నారు.అయితే ఈ సత్రానికి కమిటీ కూడా ఉందని తెలిపారు. 2008 సంవత్సరం నుండి 2011 వరకు కమిటీ ఉందని ఆ తర్వాత నుండి కొత్త కమిటీ ఏర్పాటు కాలేదు అన్నారు. కొత్త కమిటీ ఏర్పాటు కాకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఈ సత్రం ఆస్తి విలువ దాదాపు 200 కోట్లుగా ఉంటుందని చెప్పారు. అయితే తేదీ23-2-2004న ఆర్ సీ నెంబర్ 1/2004 ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ దేవాదాయ శాఖ ఖమ్మం అధికారులు సత్రంను పూర్తిగా ఎండోమెంట్ చేయమని అధికారులు సత్రం ఇన్చార్జి కోరినట్లు కూడా సమాచారం ఉందన్నారు. ఈ సత్రం పరిధిలో చుట్టూ దుకాణాలు కూడా ఉన్నాయని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సత్రంపై ఎలాంటి ఆడిట్ లేనందువ కొందరు కలిసి ఆర్య వైశ్య సత్రం నిధులను వారి సొంత అవసరాలకు వినియోగించుకున్నట్లుగా తెలిసిందన్నారు. కమిటీలోని కొందరు అక్రమాలకు పాల్పడుతున్నట్లు కూడా ప్రచారం ఉందన్నారు. సత్రానికి సంబంధించిన షాపులను సొంతంగా మార్చుకునేందుకు ఒక వ్యక్తి జీవో 76 ద్వారా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నట్లుగా ఆరోపించారు.సత్రంపై వస్తున్న ఆరోపణలపై అధికారులు విచారణ జరిపి సత్రం ద్వారా నిత్య అన్నదానంతో పాటు 2008లో ఉన్న కమిటీ సభ్యులను కూడా విచారణ జరపాలని కోరారు. ఆర్యవైశ్య సత్రాన్ని అక్రమార్కులు దోచుకోకుండా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పథంలో కొనసాగే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు సత్రం ఎండోమెంట్ పరిధిలోని పూర్తిస్థాయిలో నడిచే విధంగా చూడాలని సామాజిక కార్యకర్త మురళి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ మోడల్ కాలనీలు చేపట్టకు జాయింట్ టీం సర్వే

- జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి
- స్లమ్ ఏరియాలలో సర్వే జరగాలి
- శనివారం నాటికి నివేదికలు అందించాలి
- గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్







సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై16 తెలంగాణ పత్రిక : హైదరాబాద్ జిల్లాలోని ఇందిరమ్మ మోడల్ కాలనీ చేపట్టుటకు జీహెచ్ఎంసి రెవెన్యూఅలాగే హౌసింగ్ అధికారులు స్లం ఏరియాలలో జాయింట్ సర్వే చేసి నివేదిక అందించాలని గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. బుధవారం హైదరాబాద్ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా చేపట్టే ఇందిరమ్మ మోడల్ కాలనీల నేపథ్యంలో గుర్తించినటువంటి స్లం ఏరియాలలో జాయింట్ టీం సర్వే చేపట్టి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వివరాలు అందజేయాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో 4 లక్ష 50 వేల ఇండ్లు మంజూరు కాగా జిల్లాలో దాదాపు లక్ష యాభై వేలకు పైగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లాలోని ఇందిరమ్మ మోడల్ కాలనీలో నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 106 స్లం ఏరియాలలో తాత్కాలికంగా నిర్మించుకున్న ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి జాయింట్ టీం వచ్చే శనివారం నాటికి నివేదిక అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున ఇల్లు నిర్మించేందుకు సంసిద్ధంగా ఉందని జాయింట్ టీం పక్కాగా సర్వే చేసి వచ్చే శనివారం నాటికి నివేదికలు అందించాలని ఆమె ఆదేశించారు. అదేవిధంగా గుర్తించిన లబ్ధిదారులకు జీహెచ్ఎంసి ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జీహెచ్ఎంసి జాయింట్ కమిషనర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ రెవిన్యూ ముకుంద రెడ్డి, డీఆర్ఓ వెంకటాచారి, సూపరింటెంట్ ఇంజనీర్ హౌసింగ్ వెంకట్ దాసు రెడ్డి, ఆర్డీవోలు రామకృష్ణ,సాయిరాం,పిడి హౌసింగ్ విజయ కుమార్,జీహెచ్ఎంసిఅధికారులు, తహసిల్దార్లు,గృహనిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరా మహిళా శక్తి సంబరాలకు హాజరైన మంత్రులు

- మహిళా సంఘాలకు రూ. 30 కోట్లు వడ్డీని చెల్లించాం"
- మహిళలకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రులు.
- సంగారెడ్డి జూలై 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం
- సంగారెడ్డి జిల్లాలో మహిళా మణులు ఆర్థికంగా బలపడేందుకు స్వయం సమృద్ధి.. సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది







సంగారెడ్డి :పట్టణంలోని పోతిరెడ్డిపల్లి పీఎస్ఆర్ గార్డెన్లో ఇందిరా మహిళా శక్తి సంబరాలను మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి పరిశ్రమల శాఖ మంత్రి, మరియు ఆరోగ్య వైద్య శాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహా మంత్రుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి అలాగే టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, మరియు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐ ఐసి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి కలెక్టర్ ప్రవీణ ఇద్దరు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి స్వాగతం పలికారు.ఇందులో భాగంగా దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మహిళా సంఘాలకు 30 కోట్లు వడ్డీని చెల్లించామని తెలిపారు, మహిళా సంఘాల సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 30 కోట్లు వడ్డీని తిరిగి మహిళా సంఘాలకు అందించిందని మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. సంగారెడ్డి పట్టణం లోని పీఎస్ఆర్ గార్డెన్ లో ఇంద్ర మహిళ శక్తి సంబరాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రూ. 20, కోట్ల రుణాలు అందించడమే లక్ష్యంగా నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలను నిర్లక్ష్యం చేసిందని 10 సంవత్సరాలుగా మహిళలకు ఇబ్బందులు పెట్టి మహిళలకు ఏ ఒక్క మేలు కూడా చేయలేదని ఆయన మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ గవర్నమెంట్ లో ఇందిరా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇవ్వడం మొదలైనవి అని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఈ ప్రభుత్వం మహిళా సంఘాలను కోటీశ్వరులను చేస్తుందని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రులు. కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, మరియు దామోదర రాజనర్సింహా గారి చేతులమీదుగా బుధవారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డును ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని వారు తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు అందరికీ అర్హులైన వారికి ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేస్తుందని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు ఇస్తుందని వారు తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైనటువంటి ప్రజలు ఈ ప్రభుత్వంలో మెరుగుపడాలని మంత్రులు సూచించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన కాంగ్రెస్ పార్టీతో సమానం రాదని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు ఇలాంటి అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోని అందరికీ అండగా నిలుస్తుందని అలాంటప్పుడు కాంగ్రెస్ను నమ్ముకుని ఉన్న ప్రజలందరికీ మేలు జరుగుతుందని ఆయన తెలపడం జరిగింది. మహిళలు ఆర్థికంగా బలపడేందుకు స్వయం సమృద్ధి సాధించేందుకు జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు ఇంద్ర మహిళా శక్తి కింద తీసుకున్న రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ తిరిగి చెల్లించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు 2024 25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో రుణాలు తీసుకోవాలని సకాలంలో చెల్లించాలని వారు తెలిపారు. రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ తిరిగి చెల్లించనుండడంతో మహిళా సంఘాలు సభ్యుల్లో హర్షం వ్యక్తం అవుతుంది ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్, బీజేపీ నాయకులు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్





చిన్నకోడూరు/సిద్దిపేట, జూలై 16, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై పలువురు బిఆర్ఎస్, బీజేపీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. బుధవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్, మండల అధ్యక్షుడు బత్తిని గణేష్ తో కలిసి పార్టీలోకి చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ రావడం రాజకీయంగా బీసీలకు మహర్దశ రానుందని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ సామాజిక న్యాయం దిశగా పాలన చేస్తూ అన్ని వర్గాలకు పెద్ద పీట వేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అండగా నిలవాలని, రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి కల్లూరు నరసింహులు, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనంతగిరి చంద్రశేఖర్, ఫిషర్మెన్ కమిటీ గుండు వెంకట్, మండల ప్రధాన కార్యదర్శి కొమిరాలు, కార్యదర్శి బర్ల స్వామి, ఎస్టీ సెల్ నాయకులు దేవదాసు శేఖర్, చిన్నకోడూరు గ్రామ కమిటీ అధ్యక్షులు గుడిమల్ల మల్లేశంలతో పాటు నూతనంగా పార్టీలో చేరిన బిఆర్ఎస్, బీజేపీ నాయకులు అల్లీపూర్ పీఏసీఎస్ డైరెక్టర్ రెడ్డి మహేందర్, బిఆర్ఎస్ బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి బైరోజు దుర్గా చారి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కుమ్మరి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం బీజేపీ నాయకులు శేఖర్, రవి, శ్రీనివాస్ కనకయ్య, మల్లేశం తదితరులు పార్టీలో చేరారు.

# రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వీరమ్మ బోనాల జాతరలో పాల్గొన్న జీవన్ రెడ్డి



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 16 :జగిత్యాల పట్టణంలోని నిజామాబాద్ రోడ్ మంచినీటి బావి సమీపంలోని మదేలేశ్వర స్వామి వీరమ్మ బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు జీవన్ రెడ్డి.మాజీ మంత్రి జీవన్ రెడ్డి భక్తులకు రజక కుల బాంధవులకు జగిత్యాల పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘ అధ్యక్షుడు రవి ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ,దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ శంకర్ పీసీసీ కార్యదర్శి బండ శంకర్ , మాజీ కౌన్సిలర్ బింగి రవి ,గాజుల రాజేందర్ ,బదుగు రాజేందర్ ,కట్కూరి రాజేందర్ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, గిరిధర్ నీలం పెద్దులు ,బొల్లి శేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గవర్నర్ చే డాక్టరేట్ అందుకున్న డాక్టర్ బాలు



కామారెడ్డి, జూలై 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ఈ రోజు తెలంగాణ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన 2వ స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చే అర్థశాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీని ఈ రోజు తెలంగాణ యూనివర్సిటీలో అందుకోవడం జరిగింది.రక్తదానంలో చేసిన సేవలకు గాను గతంలో తమిళ్ సై సౌందర్య రాజన్ చే ఒక బంగారు,రెండు వెండి పథకాలను కూడా అందుకోవడం జరిగింది.అర్థశాస్త్రంలో డాక్టరేట్ సాధించడానికి సహకరించిన వైస్ ఛాన్సలర్ యాదగిరిరావు,రిజిస్ట్రార్ యాదగిరి,సూపర్వైజర్,అసోసియేట్ ప్రొఫెసర్ పాత నాగరాజు,ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి,సహాయ ఆచార్యులు డాక్టర్ పున్నయ్య,డాక్టర్ సంపత్,డాక్టర్ స్వప్న,డాక్టర్ దత్తహరి,డాక్టర్ శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉన్నత పాఠశాలలో ఉచిత దంత వైద్య పరీక్షలు డాక్టర్ రాజు



గొల్లపల్లి జూలై 16 తెలంగాణ పత్రిక : గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ రాజు మాట్లాడుతూ, పిల్లలందరూ దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోజుకు రెండు సార్లు బ్రష్ చేసుకోవాలని అలాగే అతిచల్లటి పదార్థాలను, అతివేడి పదార్థాలను అసలే తీసుకోరాదని తెలుపుతూ, విద్యార్థులందరికీ దంతాల సంరక్షణ పట్ల సంపూర్ణమైన అవగాహన కల్పించారు. వైద్య పరీక్షల అనంతరం విద్యార్థులందరికీ అవసరమైన మందులను, బ్రష్ %ం% పేస్ట్ లను ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమ ఏర్పాటుకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు కర్నాకర్, రాజేశం, హరికృష్ణ, సత్య సంధయ్య రాజనరసయ్య

# స్ఫూర్తి ఫౌండేషన్ కు నోట్ బుక్స్ అందజేత





కల్లూరు, జూలై 16 (తెలంగాణ పత్రిక) :స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన రాచప్రోలు రాజశేఖర్ తండ్రి రాచప్రోలు ఆదాము జ్ఞాపకార్థం, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కొరకు తలపెట్టిన ఒక పలక... ఒక బలపం... ఒక పుస్తకం.... కార్యక్రమ%శీ% ద్వారా ఫౌండేషన్ వారు చేసే కార్యక్రమాలు వాట్సాప్ మధ్యమాలు, న్యూస్ పేపర్స్ ద్వారా చూసి, రాజశేఖర్ చిన్న తనంలో పలక,పుస్తకం కొనుక్కోడానికి పడిన ఇబ్బంది ఇప్పుడు అలా ఏ విద్యార్థి ఆలా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో స్పందించి 60 నోట్ బుక్స్ ను స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి, ఉబ్బన బాబురావు ద్వారా అందజేశారు.. ఫౌండేషన్ వారు చేసే సేవా కార్యక్రమాలను చూసి స్పందించి సహకరించిన రాచప్రోలు రాజశేఖర్ కి ఫౌండేషన్ చైర్మన్ , ప్రతినిధి వరకా రామారావు కృతజ్ఞతలు తెలియచేసారు.

# గ్రంధాలయ చైర్మన్ , వరించిన పసుపులేటిని సన్మానించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్16 జూలై ( తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గ్రంధాల చైర్మన్ పదవిని బీసీ సోదరుడు పసుపులేటి వీరబాబు ని ఎంపిక చేసిన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కురిమెల్ల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు ఘనంగా శాలువాతో సత్కరించి స్వీట్ల పంపిణీ చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా బీసీ సోదరుడైన పసుపులేటి వీరబాబు గ్రంథాలయ చైర్మన్ గా అవిరులమైన కృషి చేస్తానని బీసీ సమాజానికి తోడ్పాటు గా ఉంటానని తెలియజేశారు ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా ఎన్నో రాజ్యాంగబద్ధమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు

# ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన



అక్కన్నపేట జూలై 16 తెలంగాణ పత్రిక :అక్కన్నపేట మండలం గొల్లకుంట గ్రామంలో హుస్నాబాద్ బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. హుస్నాబాద్ సురక్ష ఆసుపత్రి డాక్టర్. ధర్మ, గైనకాలజీ సౌజన్య సహకారంతో 102 మంది గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించి, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కె.యాదగిరి మాట్లాడుతూ ఇలాంటి ప్రజా వైద్య సేవలు అందించిన ఆసుపత్రి యాజమాన్యానికి, దాక్టర్లకు, బాలవికాస సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సభ్యులు జ్యోతి ,నిర్మల ,శ్రీమతి గ్రామ ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది రాజు, నరేష్ ,అంజలి ,దీప తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధనగిరి పెద్దమ్మ గుడికి 47 లక్షల నిధులు మంజూరు

- మంత్రి పొన్నంకు కృతజ్ఞతలు తెలిపిన గోవర్ధనగిరి గ్రామస్తులు



**అక్కన్నపేట జులై 16 తెలంగాణ పత్రిక** :అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామ పెద్దమ్మ గుడి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చే రూ.47 లక్షల నిధులు మంజూరీ కి కృషి చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ లకు గోవర్ధనగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ, గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలుపుతూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల ఉపాధ్యక్షులు జేరుపోతుల అంజన్న, గ్రామ అధ్యక్షులు పంగ మహేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఎం. సారయ్య, ముదిరాజ్ సంఘ సభ్యులు పెండల స్వామి, పెండల కుమార్, మెడబోయిన కనకయ్య, పెండల సాయిలు, గొర్ల కనకయ్య, మాజీ ఎంపీటీసీ లోకిని ఎల్లయ్య, పెండల మహేష్, అల్లాడి రవి, దిండిగాల రాజయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**చిన్నకోదూరు/ సిద్దిపేట, జూలై 16 (తెలంగాణ పత్రిక):**విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసులు తెలిపారు. బుధవారం ఇబ్రహీంనగర్ ఆదర్శ పాఠశాల, కళాశాలలో మత్తు పదార్థాలపై స్థానిక పోలీసులు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించారు.విద్యార్థులందరూ ముఖ్యంగా గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన విద్యార్థులు పట్టణాలకు చదువు నిమిత్తం వచ్చి వివిధ ఆకర్షణలకు లోనై క్రమంగా మత్తు పదార్థాలకు అలవాటై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. విద్యార్థులను మంచితనాన్ని , అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని డ్రగ్ డీలర్స్ విద్యార్థులకు వీటిని క్రమంగా అలవాటు చేస్తున్నారు. గంజాయి, చరస్, బ్రౌన్ షుగర్ వంటి మత్తు పదార్థాలకు అలవాటై తమ జీవితాలను బలి చేసుకుంటున్నారు. ట్రాఫిక్ భద్రత గురించి మరియు మైనర్ డ్రైవింగ్ వల్ల ఎదురయ్యే పరిణామాల్ని కూడా చక్కగా వివరించి పిల్లలకు అవగాహన కలిగించారు. సైబర్ భద్రతపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ జి వెంకట్ గౌడ్, ప్రిన్సిపల్ పి.సతీష్ కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు ఒంటి కాలుపై నిల్చోని నిరసన ఏఐటీయూసీ




**కల్లూరు జూలై 16 (తెలంగాణ పత్రిక) :** వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి కార్మికులు మూడో రోజున వంటి కాలుపై నిల్చోని నిరసన వ్యక్తం చేస్తూ సమ్మె చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ముందు మూడో రోజున నిరసన కార్యక్రమంలో భాగంగా కార్మికులు రోజువారి నిరసన లో భాగంగా వేతనాలు వేసే వరకు కూడా నిరసన కార్యక్రమాలు చేస్తామని జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు తెలిపారు. అసలే పేద కుటుంబాలైనా వారు పూట గడవని పరిస్థితిలో ఉన్నారని వారికి వేతనాలు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. ఈనెల 23వ తేదీ లోపు వేతనాలు జమ చేయనిచో పూర్తిగా విధులకు గైరహాజరవుతామని ఈ కార్యక్రమంలో సిపిఐమండల కార్యదర్శి దామాల దయాకర్ రావు కార్మికులు స్వరూప ,సురేంద్ర ,ప్రమోద్, నాగమణి ,కోటేశ్వరి, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన పాశుపతయాగం



**తెలంగాణ పత్రిక, జులై 16 ఖమ్మం స్టాపర్/ వైరా :**తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించబడుతున్న పాశుపత యాగం ఈరోజు అత్యంత వైభవంగా మహా పూర్ణాహుతితో ముగిసింది ఇట్టి పూర్ణాహుతి కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీ సముద్రాల వేణుగోపాల ఆచార్యులు పాల్గొని పూర్తి చేశారు 33 జిల్లాల నుండి వేలాదిగా తరలి వచ్చి కార్యక్రమం విజయ వంతం చేశారు సుమారు 2000 మంది పైగా అర్చకులు పాల్గొని తెలంగాణా రాష్ట్రం అభివృద్ధిపథం లో కొనసాగాలని రాష్ట్రం లో ప్రథమ స్థానం లో నిలవాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వ పెద్దల ను వేలాది మంది అర్చకులు ఆశీర్వదించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న సముద్రాల వేణుగోపాలచారి గారు మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చకుల న్యాయమైన కోర్కెలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఇట్టి కార్యక్రమం లో ఖమ్మం జిల్లా నుండి అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ కార్యదర్శి మరింగంటి భార్గవ చార్యులు కన్వీనర్ అన్నవజ్జుల ప్రసాద శర్మ యశ్వంత్ శర్మ నందుల ఉదయ్ శర్మ మట్టపల్లి మల్లికార్జున శర్మ ఇంగువ రామకృష్ణ శర్మ కురిమేటి రామ కృష్ణ శాస్త్రి నరేంద్ర చారి నాగేంద్ర చారీ ఇంగువ పూర్ణానంద శర్మ ఇంగువ సంగమేశ్వర ప్రసాద్ చిలక మర్రి స్వామి నాథన్ చిలుకూరి నాగమూర్తి , ఉమేష్ బాజీపేయి ,బుర్ర సుందర్ కుమార చార్యులు తెరల భాను ప్రసాద్ శర్మ ఇతర నాయకులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ గృహాల కు అధికారులు వెంటనే మార్కౌట్ ఇవ్వాలి



**కామారెడ్డి ,జూలై 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల గురించి చర్చించడం అయినది మంజూరు అయిన ప్రతి లబ్ధిదారు వెంటనే మార్కోటింగ్ చేసుకొని పనులు చేసుకోవాల్సిందిగా కోరడమైనది మరియు హరితహారం లో భాగంగా మొక్కలు నాటుట కార్యక్రమం కూడా విజయవంతం చేయాలని కోరడమైనది మరియు గ్రామాలలో వర్షాకాలమును దృష్టిలో పెట్టుకొని తగునీటి ని వేడి చేసుకుని, చేతులు బాగా శుభ్రం చేసుకుని భోజనం చేయటకు ప్రజలను అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శిలకు కోరడం జరిగింది మరియు గ్రామంలో ఎలాంటి అంటువ్యాధులు రాకుండా మురుగు కాలువలు, రోడ్లు, పైప్ లైన్ లీకేజీలు వెంటవెంటనే మరమ్మతులు చేస్తూ గ్రామమును పరిశుభ్రంగా ఉంచుటకు మరియు పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హెడ్ క్వార్టర్ మెంటన్ చేయాలని తెల్పడమైనది మరియు వాటర్ ట్యాంకులను ప్రతి మాసం నందు మూడు రోజులు శుభ్రం చేయవలసిందిగా అట్టి ఫోటోలు గ్రూపులో పంపవలసిందిగా సంబంధిత రిజిస్టర్లు రాయవలసిందిగా ఆదేశించడం జరిగిందని పంచాయతీ డెవలప్మెంట్ ఇండెక్స్ ఉత్తమ గ్రామపంచాయతీ ఎంపిక నిమిత్తం కేంద్ర ప్రభుత్వం సూచన ప్రకారం తగు జాగ్రత్తలు తీసుకొని అవార్డు గురించి అన్ని శాఖ అధికారులతో మమేకమై ఇట్టి నివేదికను తీసుకొని పంపవలసిందిగా ఎంపీడీవో సూచించారు

## బుధవారం బోధన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి

- ప్రభుత్వ పాఠశాలు “ఇంగ్లీష్ క్లబ్”గా మారాలి
- చల్లూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల జిల్లాకు ఆదర్శనీయం

**వీణవంక ప్రతినిధి, జులై 16( తెలంగాణ పత్రిక) :** ఈనాటి పోటీ ప్రపంచంలో విభిన్న రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శనీయమని, ఆంగ్లంలో పట్టు సాధించేందుకు ఇక్కడ ప్రారంభించిన ఇంగ్లీష్ క్లబ్ ను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.వీణవంక మండలం చల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో “బుధవారం బోధన” కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పెయింటింగ్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. అనంతరం “ బుధవారం బోధన” కార్యక్రమంలో మాట్లాడుతూ.. విద్యార్థులను అన్ని రంగాల్లోనూ తీర్చిదిద్దేందుకు చల్లూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం తీసుకున్న చర్యలను అభినందించారు. ఇక్కడి విద్యార్థి ప్రపంచ వేదిక టెడ్ హెడ్ కార్యక్రమానికి ఎంపికవడం పట్ల అభినందించారు. వినూత్న రీతిలో జడ్పీహెచ్ఎస్ చల్లూరు పేరుతో వార్త ఛానల్ ప్రారంభించడాన్ని అభినందించారు. ఇలాంటి వినూత్న ఆలోచనలను ప్రతి పాఠశాలకు చేరవేయాలని, అన్ని





పాఠశాలల్లోనూ ఇలాంటి విధానాలు అమలు చేయాలని అన్నారు. బుధవారం బోధన కార్యక్రమం అన్ని పాఠశాలల్లోనూ అమలు చేస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠాలను ఉపాధ్యాయుల సమక్షంలో మరింతగా నేర్చుకోవచ్చని తెలిపారు.చల్లూరు పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిని ఆంగ్ల విద్యలో పట్టు సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా ఇంగ్లీష్ క్లబ్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చల్లూరు విద్యార్థులు రూపొందించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పెయింటింగ్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, ఈ ఎగ్జిబిషన్ ను తల్లిదండ్రులకు కూడా చూపించాలని అన్నారు.విద్యాశాఖ వివిధ కార్యక్రమాలపై విద్యా వాహిని యూట్యూబ్ ఛానల్ ని ఏర్పాటు చేశామని, ఈ ఛానల్ లో ప్రభుత్వ పాఠశాల కార్యక్రమాలు వీక్షించవచ్చని తెలిపారు.విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపిస్తూ వాటిపై రివ్యూ రాయించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణి తహసిల్దార్ రజిత ఎంపీడీవో శ్రీధర్, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ చారి పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలన వీణవంక మండలం చల్లూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. లబ్ధిదారు ఐలవేణి స్వరూప కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని నిర్మాణం దశను బట్టి వెంట వెంటనే ప్రభుత్వం నుండి సొమ్ము చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రజిత, ఎంపీడీవో శ్రీధర్ ఉన్నారు.

## లాలాగూడలోని అసుపత్రిని తనిఖీ చేసిన

- రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై16 తెలంగాణ పత్రిక** :సికింద్రాబాద్‌లోని లాలాగూడలోని కేంద్రీయ రైల్వే హాస్పిటల్‌ను సంజయ్ కుమార్ శ్రీవాస్తవ తనిఖీ చేశారు.ఈ తనిఖీ సమయంలో ఆయనతో పాటు దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నిర్మల రాజారాం, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, సెంట్రల్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఐ.శివనాగ ప్రసాద్, సీనియర్ వైద్యులు, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు.ఈ సందర్భంగా సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఓల్డ్ ఔట్-పేషెంట్ బ్లాక్ (ఓ.పి.డి)లోనున్న ఆప్తోమాలజీ, డెంటల్,ఈఎన్టి,చెస్ట్ క్లినిక్ వంటి మొదలగు క్లినిక్‌లను తనిఖీ చేశారు.జనరల్ మేనేజర్ కొత్త ఓపిడి బ్లాక్‌లో,రేడియాలజీ యూనిట్, డాక్టర్ల కన్సల్టేషన్ గదులు,రిటైర్డ్ ఉద్యోగుల వెయిటింగ్ లాంజ్‌లను తనిఖీ చేశారు.



అందుబాటులో ఉన్న చికిత్సకుసంబందించిన సౌకర్యాల గురించి ఆయన పెన్షనర్లు, కుటుంబ సభ్యులతో సంభాషించారు.ఇంకా మెరుగైన వైద్యం అందించడానికి అదనంగా కావాల్సిన సౌకర్యాల గురించి అభిప్రాయాన్ని వారినుండి తీసుకున్నారు.జనరల్ మేనేజర్ అత్యవసర వార్డు (క్యాజువల్టీ), స్పెషల్ వార్డు, ఇంటెన్సివ్ కరోనరీ కేర్ యూనిట్, డయాలసిస్ యూనిట్,



నూతనంగా ప్రారంభించబడిన కార్డియాక్ క్యాత్ ల్యాబ్,రికవరీ రూమ్‌ను తనిఖీ చేశారు. జనరల్ మేనేజర్ శుభ్రత,పని వాతావరణాన్ని పరిశీలించారు. కొంతమంది రోగులతో మాట్లాడుతూ వారికి అందుతున్న సౌకర్యాలు చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు.వీటితోపాటు పురుషుల మెడికల్ వార్డులు,ప్రసూతి వార్డు,న్యూ బోర్న్ శిశువులకు సంబందించిన నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ మొదలైన వాటిని కూడా తనిఖీ చేశారు.

## పొందుర్తి చెక్‌పోస్ట్ పై ఏసీబీ అధికారుల దాడి

**కామారెడ్డి , జులై 16,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** :కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండలం పొందుర్తి ఆర్టీఏ చెక్ పోస్టుపై ఏసీబీ అధికారులు బుధవారం ఉదయం దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. ఏసీబీ అధికారులు చెక్?పోస్ట్?లో విధులు నిర్వహించారు. నిత్యం చెక్?పోస్ట్ సిబ్బందికి లంచాలు ఇచ్చే డ్రైవర్లు.. రోజూ మాదిరిగానే డబ్బులు తీసుకెళ్లి ఏసీబీ అధికారులకు అందజేయడం గమనార్హం.చెక్?పోస్టులో అక్రమంగా వసూళ్లు జరుగుతున్నాయనే సమాచారం మేరకు అధికారులు దాడులు చేశారు. చెక్? పోస్ట్? సిబ్బంది నియమించుకున్న ప్రైవేట్? వ్యక్తులు లారీ డ్రైవర్ల నుంచి డబ్బులు తీసుకుంటుండగా రెడ్? హ్యాండెడ్?గా పట్టుకున్నారు. అసిస్టెంట్



ఎంవీఐ శ్యామ్, ప్రైవేట్ వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అనంతరం సిబ్బందిని బయటకు పంపి చెక్?పోస్ట్? కౌంటర్?లో ఏసీబీ అధికారులు విధులు నిర్వహించారు. వాళ్లు ఏసీబీ అధికారులని తెలియని లారీ డ్రైవర్లు రోజూ మాదిరిగానేతీసుకెళ్లి లంచాలు ఇచ్చారు. పొందుర్తి చెక్?పోస్టుపై ఏసీబీ దాడులు.. డబ్బులు తీసుకుంటూ దొరికిన ఏజెంట్లువివరాలు నమోదుడబ్బులు ఇస్తున్న లారీ డ్రైవర్ల వివరాలను ఏసీబీ అధికారులు నమోదు చేసుకున్నారు. గతంలో ఎప్పుడైనా డబ్బులు ఇచ్చారాఎవరికి ఇచ్చారు. ఎంత మొత్తం ఇచ్చారనే వివరాలను ఆరా తీశారు. అవినీతి అధికారుల ఆట కట్టించడానికి ఏసీబీ అధికారులు తీసుకున్న చర్యలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మండలలలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ

**మంగపేట జూలై 16 (తెలంగాణ పత్రిక)** :మండల కేంద్రంలో స్థానిక విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని మెస్ చార్జీలు పీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్ విడుదల చెయ్యాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి విద్యార్థులతో తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ గా వెళ్లి మండల కమిటీ మండల ఉపాధ్యక్షులు చందు ఆధ్వర్యంలో మండల జాయింట్ రిజిస్ట్రేషన్ అధికారికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ హాజరైన మాట్లాడుతూ అకాడమిక్ ఇయర్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా మండల వ్యాప్తంగా ప్రభుత్వ బడులలో పూర్తిస్థాయిలో పుస్తకాలు యూనిఫామ్ సైన్స్ ల్యాబ్ కంప్యూటర్ టీచర్ లేనటువంటి పరిస్థితి నెలకొంది అదే




విధంగా హాస్టల్లో మెస్ చార్జీలు విడుదల కాక విద్యార్థులకు పౌష్టికాహారం అందలేక బలహీన పడుతున్నారు పూర్తిస్థాయిలో తరగతి గదిలో ఫ్యాన్లు బెంచీలు కాంపౌండ్ వాల్ త్రాగునీరు సమస్య అదే విధంగా ఉంది మెనూ ప్రకారంగా భోజనం హాస్టల్లో పెట్టడం లేదని మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని ఇలా అయితే విద్యార్థులకు విష జ్వరాలు గజ్జి తామర లాంటివి అచ్చే అవకాశం ఎక్కువగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు కళాశాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్ విడుదల కాక పేద మధ్య తరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు సర్టిఫికెట్లు ఇవ్వలేని పరిస్థితి ఉందని పూర్తిస్థాయిలో చదువు చదవలేక పోతున్నారు అదే క్రమంలో స్కూలు విద్యార్థులు కళాశాల విద్యార్థులు వారి యొక్క గ్రామం నుంచి వచ్చే క్రమంలో ఇసుక లారీలు ఇబ్బందికరంగా రోడ్లపై ఉన్నాయని అధికారులు వాటిని అరికట్టాలి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించాలని అన్నారు కళాశాల విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటు చెయ్యాలని వారు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది దీనిపై అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోకిల బాలిశ్వర్ సహకారదర్శి మధులత జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి నర్సింగరావు కిరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఇందిరా గాంధీ స్ఫూర్తితో మహిళలు సామాజికంగా, రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలి

- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు

**పరకాల నియోజకవర్గం జులై 16 తెలంగాణపత్రిక :** హనుమకొండ హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ హాల్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన “అధినేత్రి”.. మహిళా నాయకత్వ కార్యక్రమ శిబిర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అని అన్నారు. దేశ జనాభాలో సగం మంది మహిళలు ఉన్నారని, మహిళలను వ్యాపార, రాజకీయ రంగంలో మహిళలు వెనుకబడి ఉన్నారని అన్నారు. మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.నాడు ఇందిరా గాంధీ మహిళా శక్తి అంటే ఏమిటో చూపించారని, మహిళలకు అవకాశం వస్తే ఏ విధంగా ముందుకు వెళ్లగలరో ఇందిరాగాంధీ ని స్ఫూర్తి తీసుకోవాలన్నారు. సోనియమ్మ ఆశీర్వాదం, రాహుల్ గాంధీ సూచనలతో మహిళలకు కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళా రిజర్వేషన్లు ప్రోత్సాహం అందించిందని, కులగనన చేసి మహిళలకు భాగస్వామ్యం కల్పించేందుకు కృషి, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేలా కృషి చేస్తున్నామన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి మహిళ నాయకురాలిగా




లో ఏర్పాటు చేయబోతున్నామన్నారు.మహిళలు అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇప్పిస్తున్నామని,ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలను ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు అన్యాయం చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వంలో పావుల వడ్డీ, అభయ హస్తం రుణాలు ఇస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను ఆర్థికంగా ఎదిగేలా
కృషి చేస్తున్నారన్నారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు,సోలార్ పవర్ ప్లాంట్స్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ



ఎదగాలన్నారు.ప్రతి ఇంటికి స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో డైరీ, స్కిల్ డెవలప్మెంట్ ను పరకాల నియోజకవర్గం

పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.

# ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు కు ఇసుక మొరం అనుమతి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్



**కామారెడ్డి, జూలై 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి లబ్ధిదారులకు ఇసుక అవసరం పడినప్పుడు పంచాయతీ సెక్రెటరీ కీ దరఖాస్తు సమర్పించిన లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ బుధవారం సబ్ కలెక్టర్, ఆర్డీఓ లు, తాసిల్దార్స్, ఎంపీడీవోస్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ టెలికాన్ఫరెన్స్ లో ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఇసుక రవాణా గురించి ఎంపీడీవోలకు, పంచాయతీ సెక్రెటరీలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా ఇవ్వబడుతుంది ,రవాణా ఏర్పాటు లబ్ధిదారులే చేసుకోవాలి అని అన్నారు. అంతేకాక ఇసుక లభ్యత లేనట్లయితే పక్క మండల నుంచి ఇసుకను పొందవచ్చు అని పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లకు మొరం అవసరమైన వారు పంచాయతీ కార్యదర్శి సిఫారసుతో ట్రాక్టర్కు 300 చొప్పున టిప్పర్ కు 1200 చొప్పున డిడి రూపంలో చెల్లించి మొరం అనుమతి పొందవచ్చు అని అన్నారు. ఇట్టి ఇసుక రవాణాపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆర్డీవోలు, ఏడి మైన్స్ కు ఆదేశాలుఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ బాన్స్ వాడ కిరణ్మయి, పి.డి హౌసింగ్ విజయ పాల్ రెడ్డి ,తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి

- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి
- చేయూత పథక అమలుపై సమీక్ష
- హిట్ అండ్ రన్ కేసులకు పరిహారంపై దృష్టి పెట్టాలి







**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై16 తెలంగాణ పత్రిక :** జిల్లాలో చేయూత పెన్షన్ పటిష్టంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి సంబంధిత అధికారులను ఆదేశించారు బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహణపై ఆమె సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం మొత్తం 11 రకాల లబ్ధిదారులకు వర్తిస్తుందని పేర్కొంటూ, మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల పురోగతిని పరిశీలించారు.అదేవిధంగా వివిధ దశల్లో ఉన్న దరఖాస్తుల పెండింగ్‌ను ఈ నెలాఖరుకల్లా పూర్తిగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.లబ్దిదారులు కనుగొనలేని సందర్భాల్లో సంబంధిత తహసిల్దార్ వారి పేరు మీద ధృవీకరణ నివేదిక ఇచ్చి,వారిని శాశ్వత వలసదారులుగా గుర్తించాల్సిందిగా ఆదేశించారు.మరణించిన లబ్దిదారుల వారసులను గుర్తించి,వారి పేరు మీద నిధులు మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలోజాతీయ కుటుంబపథకంఅమలు సరైనరీతిలో జరగటంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా కుటుంబ పోషకుడు మృతి చెందినప్పుడు కుటుంబానికి రూ.20,000 ఒక్కసారిగా ఆర్థిక సహాయం అందించాల్సి ఉంటుందనీ అయితే జిల్లాలో ఈ పథక అమలు తగిన స్థాయిలో జరగకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాలకు వెంటనే లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో హిట్ అండ్ రన్ కేసుల సందర్భంలో ప్రభుత్వం అందించే రూ.5 లక్షల నష్టపరిహారం గురించి ప్రస్తావించారు.అలాగే అర్హులైన బాధితులు లేదా వారి కుటుంబాలకు ఈ సమాచారం తెలిసేలా ప్రచారం చేయాలని,వారికిసమయాను కూలంగా పరిహారం అందేలా చూడాలని సూచించారు.ప్రజల సంక్షేమం కోసం రూపొందించబడిన పథకాలు అర్హులైన వారికి వేగంగా,పారదర్శకంగా అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ గారు పిలుపునిచ్చారు.ఈ సమీక్షా సమావేశంలో చేయూత సెర్ఫ్ డైరెక్టర్ గోపాలరావు,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముఖుంద రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి,హైదరాబాద్ ఆర్డీవో రామకృష్ణ,సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం, సంబంధిత తహసిల్దార్లు పాల్గొన్నారు..

# జిల్లా ఇన్చార్జి మంత్రి. రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి స్వయం సహాయక సంఘాల మహిళల ను కోటీశ్వరులుగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం







**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 16సంగారెడ్డి జిల్లా :** స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక స్వాలంబనకు ఇందిరా మహిళా శక్తి దోహదం: వివేక్ వెంకటస్వామి, జిల్లా ఇన్చార్జి మంత్రి. రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి స్వయం సహాయక సంఘాల మహిళల ను కోటీశ్వరులుగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం దామోదర్ రాజనర్సింహరాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి. ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాము. రెండు పడక గదుల ఇండ్లు ఇస్తామంటూ పదేళ్లపాటు రాష్ట్ర ప్రజలను మోసం చేసింది గత ప్రభుత్వ నాయకులు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం10 సం “ రాల పాలనలో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.జిల్లాకు 13000 కొత్త రేషన్ కార్డుల మంజూరు.లి త్వరలో లబ్ధిదారులకు పంపిణీ.మంత్రుల చేతుల మీదుగా వడ్డీ రాయితీ చెక్కుల పంపిణీ.స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులు గా మార్చాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లు అన్నారు.

బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమానికి వారు టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య లతో కలిసిముఖ్య అతిథులు హాజరై మాట్లాడారు. ఈ సందర్భముగా కార్మిక ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక స్థలంబన కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు . గత ప్రభుత్వం పది సంవత్సరాలపాటు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేస్తామంటూ కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీశారు. తప్ప ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూములు ఇవ్వలేదన్నారు. కానీ మాన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు. గత పది సంవత్సరాలలో జిల్లాలో, రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డును గత ప్రభుత్వం ఇవ్వలేదని కానీ మన ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సంగారెడ్డి జిల్లాకు 13వేల పైచిలుకు రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీ కార్డు హామీల్లో భాగంగా ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 200 యూనిట్ల ఫ్రీ కరెంటు గ్యాస్ సిలిండర్ పై రూ. 500 రాయితీ, రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల్లో స్వయం సహాయక సంఘాల మహిళలతో మౌలిక వసతుల మెరుగు కోసం కృషి స్వయం సహాయక సంఘాల మహిళలకు ద్వారా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో క్యాంటీన్ల ఏర్పాటు రాష్ట్రంలోని మొదటి పెట్రోల్ పంపు సంగారెడ్డిలో ఏర్పాటు చేయడం లాంటి ఎన్నో కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక స్వాలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మహిళలు తో పాఠశాల గదుల నిర్మాణం కళాశాల గదుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు సైతం మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.

# దమ్మపేటలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు

- గ్రామీణ మహిళలలో ఉత్సాహం నింపిన వేడుక

వడ్డీలేని రుణాలు రెండు కోట్ల 50 లక్షల విలువైన చెక్కుల పంపిణీ



**తెలంగాణ పత్రిక జులై 16 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** దమ్మపేట : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం మందలపల్లి గిరిజన బాలుర జూనియర్ కళాశాలలో ఓ అద్భుతమైన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల నుండి వచ్చిన ద్వాక్రా మహిళలు వేలాదిగా పాల్గొన్నారు. ద్వాక్రా మహిళల సాంస్కృతిక ప్రతిభకు ప్రాధాన్యతను ఇస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు తదితర చక్కని కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో విజేతలకు నిలిచిన ద్వాక్రా మహిళలకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని ద్వాక్రా మహిళలకు సుమారు రూ 2 కోట్లు 50 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామీణ మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల బలోపేతానికి దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో ఉన్నత స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు



**ఇల్లంతకుంట జూలై 16 తెలంగాణ పత్రిక :**మానకొండూర్ నియోజకవర్గ రాజకీయాల్లో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ కు, రోజుకో షాక్ తగులుతున్న పరిస్థితి నెలకొంది. తాజాగా ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులు, ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెబుతూ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.బుధవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నూతనంగా చేరిన నేతలకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ “కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు, ప్రగతిశీల పాలన ప్రజల్ని ఆకట్టుకుంటున్నాయన్నారు. పార్టీ బలోపేతానికి ఎవరు కష్టపడి పనిచేస్తారో వారికి తగిన గౌరవం లభిస్తుంది. పార్టీ అంతర్గత వ్యవహారాలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, బహిరంగ వేదికలపై మాట్లాడవద్దు” అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసి మెలిసి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పీసీసీ కోఆర్డినేటర్ పాశం రాజేందర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేంద్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జ్యోతి, పార్టీ నాయకులు ఎలగందుల ప్రసాద్, పసుల వెంకటి, చిట్టి ఆనంద్ రెడ్డి, ఆకుల సత్యం, యాదవ రెడ్డి, తీగల పుష్పలత, కె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఖబడ్దార్ జగదీష్ రెడ్డి పోంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



**(తెలంగాణ పత్రిక )జూన్16 :** కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్... పదవి లో ఉన్నప్పుడు చేపట్టిన సంస్కరణలు, నిర్ణయాలతో పది మందికి మేలు జరగాలని కోరుకునే వ్యక్తి పోంగులేటి శ్రీనివాసరెడ్డి అని కూసుమంచి మండలం సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు.. అలాంటి వ్యక్తి వ్యక్తి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు.. మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి ఎదుగుదల చూసి ఓర్వలేక చేస్తున్న జగదీశ్ రెడ్డి ఖబడ్దార్..పోంగులేటి చరిష్మా ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు, నిత్యం ప్రజలతో మమేకమయ్యే మంత్రి పై నిందలు వేస్తారా, పోంగులేటి శ్రీనన్న పై మరోసారి ఎలాంటి వ్యాఖ్యలు చేసిన ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## 18 నిజామాబాద్ లో వికలాంగుల చేయూత పెన్షన్ దార్ల సదస్సు



**కామారెడ్డి ,జులై 16,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రం లో పెద్దమ్మ దేవాలయం ఆవరణలో బుధవారం జరిగిన వికలాంగులు చేయూత పెన్షన్ దారుల సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జి మంథని సామ్యెల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా విహెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కోలా బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీ పసులాది బాలమణి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొత్తూరు సాయిలు మాదిగ, విహెచ్ పి ఎస్ నాయకులు కమ్మరి రాజ్యలక్ష్మి,నల్లపు కుమారస్వామి,ఈరోల్ల నర్సయ్య, జ్యోతిలక్ష్మి, ఆంజనేయులు, చాకలి సతీష్,సల్ల సుజాత,వడ్ల నాగలక్ష్మి,బేలు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పాలాభిషేకం



**నల్లబెల్లి జులై 16 తెలంగాణపత్రిక :**నల్లబెల్లి మండలం లో బుచ్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారునికి 5 లక్షల రూపాయల లబ్ధిలో భాగంగా మొదటి విడతగా లక్ష రూపాయలు బాదావత్ మౌనిక సుమన్ ఖాతాలో జమ కావడం జరిగిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు చార్ల శివారెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య బౌసింగ్,%అంబఅ% నియోజకవర్గ అధ్యక్షులు భేతి భరత్, మండల కార్యదర్శి జిల్ల మునేందర్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నలగొండ సుధాకర్, మండల యువజన నాయకులు ద్యాగాల కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య బాలాజీ, బత్తిని మహేష్, ప్రేమ్ సింగ్, సుమన్, బాదావత్ బాలాజీ, భూక్య రమేష్, భూక్య జగన్, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**మల్యాల, 16 జూలై తెలంగాణ పత్రిక :**మండలంలోని నూక పల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు నూలుగొండ సురేష్, 30 యువకులు తో పాటు రామన్నపేటకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నుండి మైనార్టీ మహిళ బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, మాజీ ఎంపీపీ దారం ఆది రెడ్డి,మ్యాక లక్ష్మణ్, శనిగారపు తిరుపతి, మిట్టే శ్రీనివాస్, కంచర్ల లక్ష్మణ చారి, బీవీ రమణ పటేల్ నాగులపేట సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల హక్కుల పోరాట సమితికి 30 వేల రూపాయలు విరాళం అందజేత

- 29 ఆవిర్భావ సభ ఎమ్మెల్యే సమక్షంలో పోస్టర్ ఆవిష్కరణ
- స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జులై 16 :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల. భువనగిరి శాసనసభ్యులు స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి,ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి సుందరయ్య విజ్ఞాన భవనం హైదరాబాదులో ఆగస్టు 3న మీటింగ్ మరియు 29వ ఆవిర్భావ దినోత్సవంకు తన వంతు సహాయంగా 30000 రూపాయలు మండల అధ్యక్షులు ఉండాడు ఆంజనేయులు యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు బొలుగుల నరసింహకు అందజేసినారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు బత్తిని సహదేవు, చెరుకు శివయ్య గౌడ్ పాశం స్వామి పాశం సత్తిరెడ్డి వెంకన్న కార్యదర్శి ఉండాడి సాయి కోశాధికారి బొలుగుల శ్రీను కుల పెద్దలు బుడ్డ మల్లయ్య బొలుగుల శ్రీను మానుపాటీ లక్ష్మయ్య బోలుగులచిన్న నర్సింహా బొలుగుల పద్మ కోనేరు సరిత ఉండాడీ బుచ్చమ్మ ఉండాడి యాదగిరి పాల్గొన్నారు.

## వికలాంగుల ధ్రువపత్రాల ను పరిశీలించిన అధికారులు



**కామారెడ్డి ,జూలై 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** :కామారెడ్డి జిల్లా వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ సహాయ ఉపకరణాల (స్కూటీ,బ్యాటరీ ట్రై సైకిల్,బ్యాటరీ ఆటో ,లాప్ టాప్, 5జి స్మార్ట్ ఫోన్ ) కొరకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగుల ల ధ్రువ పత్రాలను అడిషనల్ కలెక్టర్ వి.విక్టర్ గారి అధ్యక్షతన వెరిఫికేషన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల , శ్రీనివాస్ వైద్య శాఖ,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అంజయ్యనగర్ ఉన్నలో బస్తీదవాఖాన ను

### వేరే ప్రాంతానికి మార్చాలి: ఏనుగుల తిరుపతి





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై16 తెలంగాణ పత్రిక** :ఓల్డ్ బోయినిపల్లి 119 డివిజన్ పరిధిలో ఉన్న అంజయ్య నగర్ లో బస్తీ దవాఖాన ను బిజెపి నేత ఏనుగుల తిరుపతి సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను ప్రజలనుఅడిగి తెలుసుకు న్నారు.అనంతరం అంజయ్య నగర్ లో ఉన్న స్ట్రీట్ లైట్స్ డ్రైనేజీ సమస్య లను గుర్తించి సంబందించ అధికారులకు తెలియజేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖాన,కాలనీ లో ఉన్న అమ్మవారి దేవాలయం ఉన్నందున బస్తీ దవాఖాన ను వేరే ప్రాంతానికి తరలించాలని బస్తీ వాసులు ఏనుగులు తిరుపతి కోరారు.ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, డివిజన్119 అధ్యక్షుడు సంతోష్ గౌడ్ రాజముత్తుల,అమర్,సాయి స్థానిక నాయకులు నర్సింగ్ రావు,మక్కల అశోక్,సాంబ రావు తదితరులు పాల్గొన్నారు..

## దశ దిన కర్మ కు హాజరైనా బిఆర్ ఎస్

### మండల పార్టీ అధ్యక్షుడు నాయకులు



**నల్లబెల్లి జులై 16 తెలంగాణపత్రిక** :నల్లబెల్లి మండలం అసరవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు నేల వెల్లి వీరన్న ,వెంకన్న, రాజు గార్ల తండ్రి గారైన నేల వెల్లి జానయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బుధవారం రోజు వారి దశ దిన కర్మ కార్య క్రమానికి హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబం సభ్యులను పరామర్శించిన బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ భానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ , మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ ,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్ , మాజీ సర్పంచులు నూనావత్ రాజు, లావుడియా తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అజ్మీరా బాసు,, మాజీ ఎంపిటిసి గుగులోతు సారయ్య,లతో పాటు గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పెరమండ్ల బాబు,బాదావత్ బాలు, అజ్మీర చందర్, అజ్మీర వీరన్న, పరామర్శించిన వారిలో ఉన్నారు,

## అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు

- ఆరుట్లలో చురుగ్గా కొనసాగుతున్న ఇండ్ల నిర్మాణాలు
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



**మంచాల జులై 16 (తెలంగాణ పత్రిక ):-** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.బుధవారం మం చాల మండలం ఆరుట్ల గ్రామంలో ఇంది రమ్మ ఇంటికి స్లాబ్ వరకు నిర్మాణం పూర్తి చేసిన రావుల మహేష్ తండ్రి వెంకటయ్య ఇల్లు నిర్మాణ పనులను ఇందిరమ్మ కమిటీ ఆధ్వ ర్యం లో పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యు లు బుట్టి కృష్ణ,మార లక్ష్మణ్,కంబాలపల్లి బుగ్గరాములు,కోరే బాబు,కాంగ్రెస్ పార్టీ నాయ కు లు మార సురేష్,చిందం ఐలయ్య,ఆర్ల మల్లేష్,ఆర్ల శ్రీకాంత్,చీమర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పాముల దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే.సుజాత సూచన మేరకు సదస్సు నిర్వహించిన

- స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్, ప్రాణధార ట్రస్ట్ సభ్యులు మహేష్, ముజఫర్





**కొత్తగూడెం ఆర్ సి జూలై 16 (తెలంగాణ పత్రిక)** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మున్సిపాలిటీ పరిధిలోని. రాజీవ్ పార్క్ వాకర్స్ తో, రామవరం లోని ఏకలవ్య స్కూల్లో, పాత కొత్తగూడెం తెలంగాణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విష సర్పాలు ప్రదర్శించి వివరించారు, "రైతు నేస్తాలైన సర్పాలను కాపాడుకుందాం వాటి బారిన పడకుండా జాగ్రత్త పడదాం" అని పిలుపునిచ్చారు. సర్పాలు జీవవైద్యంలో భాగమని, ఔషధాల తయారీకి పాము విషమును ఉపయోగిస్తారని గుర్తించి వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 లో పామును చేర్చారని వివరించారు. కీటకాలు మిడతలు, కప్పలు,ఎలుకలు పంది కొక్కులు వంటి వాటి నియంత్రణకు తోడ్పడతాయని,అన్ని పాములు విషపూరితం కావని ఉద్దేశపూర్వకంగా పాములు కాటు వేయవని వివరించారు. పాము కాటు, కు చేయవలసినవి,చేయకూడనివి వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ ఇన్స్పెక్టర్ లు అహ్మద్, అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వీరభద్రా చారి, ఏకలవ్య స్కూల్ ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపాల్ సైకాలజీ కౌన్సిలర్ సత్యం తెలంగాణ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోయినిపల్లి మండల కేంద్రంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది

- స్తంభంపల్లి గ్రామ అసంపూర్తిగా ఉన్న హై లెవెల్ వంతెన పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ
- జూలై 21 సోమవారం నుండి రిలే నిరాహార దీక్షలు



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 16)** :రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం స్తంభంపెల్లి గ్రామంలో ఉన్న గంజి వాగు వద్ద అసంపూర్తిగా ఉన్న హై లెవెల్ వంతెన వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే, స్వయంగా 9జూలై రోజు బ్రిడ్జి పనులను సందర్శించి వెంటనే ప్రారంభిస్తామని చెప్పి ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. కానీ నేటికీ పది రోజులు గడుస్తున్న దాదాపుగా 14నెలల నుండి అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న పనులు చేయడంలో జాప్యం చేయడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పాదయాత్ర చేసిన, బైక్ ర్యాలీ చేసిన మరెన్నో గ్రామ ప్రజలు ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదు.కాబట్టి ఈనెల 20వ తారీకు లోపు జాప్యం చేయకుండా పనులు మొదలు చేయాలని లేని పక్షంలో అఖిలపక్ష సమావేశంలో తీర్మానం చేసినట్టుగా 21 వ తారీకు నుండి బోయినిపల్లి మండల కేంద్రంలో రిలే నిరహార దీక్షలు చేయడం కోసం తీర్మానించడం జరిగుతుంది. కావున రెండు నియోజకవర్గాలకు ప్రధానమైనటువంటి రోడ్డు అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రజలకు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి మండల ప్రజలందరూ కూడా 21 సోమవారం నుండి జరిగే నిరాహార దీక్షల లో పాల్గొని విజయవంతం చేయాలని మండల ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, బిజెపి సీనియర్ నాయకులు బొంగాని అశోక్ గౌడ్, సిపిఎం మండల కార్యదర్శి గురజల శ్రీధర్, తాజా మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్,బిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి తిరుపతి, బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి,బీఎస్పీ జిల్లా నాయకులు అల్వాల అజయ్, తదితరుల పాల్గొన్నారు

## భూ సమస్య దరఖాస్తులను జూలై నెలాఖరు వరకు పరిష్కరించాలి



- భూ భారతి దరఖాస్తుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 16 ( తెలంగాణ పత్రిక )** :రెవెన్యూ సదస్సులు ప్రజల నుంచి వచ్చిన భూ సమస్య దరఖాస్తులను నిబంధనల ప్రకారం జూలై నెలాఖరు వరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో భూ భారతి దరఖాస్తుల పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా జిల్లాలో విజయవంతంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి జూలై చివరి నాటికి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ఈ సమావేశంలో రెవె న్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, సురేష్, జిల్లాలోని అందరూ తహసీల్దార్ లు,సం బంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 2025-26 ఖరీఫ్ సీజన్ కు ధాన్యం మద్దతు ధర ఖరారు

- గ్రేడ్ ఏ రకానికి 2389 రూపాయలు, కామన్ రకానికి 2369 రూపాయల మద్దతు ధర
- ధాన్యం మద్దతు ధర పై పత్రికా ప్రకటన విడుదల చేసిన అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 16 ( తెలంగాణ పత్రిక )** : 2025-26 ఖరీఫ్ సీజన్ కు ధాన్యం మద్దతు ధర ఖరారయిందని అదనపు కలెక్టర్ డి.వేణు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు రానున్న 2025-26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, గ్రేడ్ ఏ రకానికి 2389 రూపాయలు, కామన్ రకానికి 2369 రూపాయల మద్దతు ధర కేంద్ర వ్యవసాయ శాఖ నిర్ణయించిందని,

రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువ ధరకు

దాన్యం అమ్మ వద్దని అదనపు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు

## వెల్దుర్తి మండల్ డిప్యూటీ తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన టేక్మాల్ శ్రీనివాస్



**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,16 (తెలంగాణ పత్రిక)** :వెల్దుర్తి డిప్యూటీ తాసిల్దారుగా టేక్మాల్ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. మెదక్ జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురు డిప్యూటీ తాసిల్దారులు బదిలీ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. టేక్మాల్ శ్రీనివాస్ తూప్రాన్ నుండి వెల్దుర్తికి రాజేశ్వరి వెల్దుర్తి నుండి నార్సింగ్ కలెక్టరేట్ అటాచ్డ్. స్వప్న చేగుంట నుండి నర్సాపూర్ తాసిల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి




**గంగాధర జూలై 16 (తెలంగాణ పత్రిక)** : గంగాధర మండలం లోని తాజా మాజీ సర్పంచ్లు తమకు పెండింగ్ లో ఉన్న బిల్లులను ఇప్పించాలని ఎంపీడీఓ కి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. గత ఐదేండ్ల పదవి కాలంలో ప్రభుత్వం అందించిన సూచనలు, ఆదేశాల మేరకు అప్పులు చేసి గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్గ్రౌండ్ డ్రైనేజీలు, వైకుంఠదామం, రైతు వేదిక, మిషన్ భగీరథ, వీధిలైట్ల నిర్వహణ, పల్లెప్రకృతి వనం,లాంటి అభివృద్ధి పనులను చేపట్టామని పేర్కొన్నారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించ కపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలో ఉన్న బిల్లులు రాక ఒక పక్క ఆత్మహత్యలు చేసు కునే పరిస్థితి నెలకొన్నది అని అన్నారు .ఇప్ప టికైనా పెండింగ్ బిల్లులు విడుదల చేసి తమ కుటుంబాలు ఆదుకోవాలని కోరారు. లేని యెడల ఆత్మహత్యలే శరణ్యం అని అన్నారు.

## ప్రభుత్వ స్థలాల రక్షణకు ప్రతిష్ట చర్యలు చేపట్టండి

- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి






**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై16 తెలంగాణ పత్రిక** : జిల్లాలో ప్రభుత్వ స్థలాలుఆక్రమణకు గురికాకుండా పట్టిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థలాల ఆక్రమణలను నిరోధించేందుకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని, ప్రభుత్వ స్థలాలను కాపాడటం ప్రతి రెవెన్యూ అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాల రక్షణ పై కలెక్టరేట్ లో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవోలు),మండల రెవెన్యూ అధికులు (ఎంఆర్ఓలు),కలెక్టరేట్ విభాగాల సిబ్బందితో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.
చెరువుల పరిరక్షణ,భవన నిర్మాణ అనుమతుల విషయంలో ఉన్న ఆలస్యం, తగిన కారణాలు లేకుండా సిఫార్సులు చేయడం అలాగే నిరాకరించడం వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ప్రతిపాదనకు సరైన వాస్తవాధారాలతో నివేదిక ఇవ్వాలని సూచించారు.అదే విదంగా న్యాయ సంబంధిత కేసులపై సమీక్ష నిర్వహించి ముఖ్యంగా కోర్టు కేసులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారుల ను ఆదేశించారు. న్యాయస్థానాల గౌరవాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలన్నారు. పెండింగ్లో ఉన్న అంశాలను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు వేగవంతంగా సేవలు అందించాలన్నారు. తెలంగాణ జనాభాలో సుమారు మూడవ వంతు మంది హైదరాబాద్ లో నివసిస్తున్న నేపథ్యంలో ప్రతి శాఖ ప్రజల కోసం సమర్థవంతంగా,వేగంగా సేవలందించే విధంగా పనిచేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముకుంద రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి,లా ఆఫీసర్ శ్రీధర్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్, హైదరాబాద్ ఆర్డీవో రామకృష్ణ, సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరామ్,తహసీల్దార్లు తదితరులు హాజరయ్యారు.

## ఇబ్రహీంపట్నం డిపో నుండి వచ్చే అన్ని బస్సులు ఇంజాపూర్ కట్టమైసమ్మ దగ్గర ఆపాలి

- డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన ం సిపిఎం నాయకులు







**తుర్కయంజాల్ మున్సిపాలిటీ జూలై 16( తెలంగాణ పత్రిక):-** ఇబ్రహీంపట్నం డిపో నుంచి వచ్చే అన్ని బస్సులు ఇంజాపూర్ కట్ట మైసమ్మ దగ్గర ఆపాలని డిపో మేనేజర్ కి బుధవారం సిపిఎం పార్టీ సుందరయ్య నగర్ కాలనీ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని 22 23 24 వార్డులో ఉండే సుందరయ్య,లక్ష్మీ నగర్,ఇందిరమ్మ,సాయినాథ్,శ్రీరంగాపురం శ్రీనివాస్,ఆపిల్ రెవెన్యూ,బొక్క నారాయణరెడ్డ,సాయి ప్రియ కాలనీలు తుర్కయంజాల్ కట్టకింద ఉన్నాయి.ఈ యొక్క కాలనీలకు బస్టాండ్ ఇంజాపూర్ కట్ట మైసమ్మ గుడి దగ్గర ఉండడంతో గత రెండు,మూడు నెలల కాలం నుండి అక్కడ ఆర్టీసీ బస్సులు సరిగా ఆపడం లేదు మార్నింగ్ నాలుగు గంటల నుండి పనుల కోసం పేదలు రోడ్డుపైన బస్సులు ఎక్కడానికి వస్తుంటారు సరిగా ఆపకపోవడంతో విద్యార్థులు మహిళలు కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని బస్సులను ఆపాలని ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం ఇంజాపూర్ జోన్ బాధ్యులు మండల సత్యనారాయణ సుందరయ్య నగర్ శాఖల కన్వీనర్ పోడేండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సులు అదేవిధంగా హైదరాబాద్ నుంచి ఇబ్రహీంపట్నం వెళ్లే బస్సులు కట్ట మైసమ్మ టెంపుల్ దగ్గర ఆపాలని డిమాండ్ చేశారు.లేనియెడల కాలనీలో ఉండే ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ యొక్క కార్యక్రమంలో సుందరయ్య నగర్ సిపిఎం శాఖ కార్యదర్శి ఐతరాజు కృష్ణ,నాయకులు బి శంకరయ్య,కే కుమార్,కే సత్యం,జి సాయి,ఎం నరసింహ,జి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in


# పెబ్బేరు పట్టణ కేంద్రంలో 30పడకల హాస్పిటల్'కు గోదాముకు భూమి పూజ

- పెబ్బేరు పట్టణ కేంద్రాని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తా స్థానిక ఎమ్మెల్యే



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 16:** పెబ్బేరు పట్టణ కేంద్రంలో 30పడకల హాస్పిటల్'కు, గోదాముకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఈ సందర్భంగా మాజీ సర్పంచి అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గతంలో మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఎన్నో విధాలుగా పెబ్బేరుకు 30 పడకల హాస్పిటల్ మంజూరు కావాలని మేము ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదు, కానీ ఇప్పుడు వచ్చిన మన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి చొరవతో పెబ్బేరుకు 30 పడకల హాస్పిటల్ మంజూరు చేయించారు. ఎమ్మెల్యే చొరవతో పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఇంకెన్నో అభివృద్ధి పనులు చేయాలని, వారిని మేము ఆశిస్తున్నాం అన్ని అన్నారు. అనంతరం ఎద్దుల విజయవాడ రెడ్డి మాట్లాడుతూ పెబ్బేరు ఎన్హెచ్ 44కు సమీపంలో ఉన్నందున తరుచు ఆక్సిడెంట్ లు జరుగుతున్న నేపథ్యంలో ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న వారికీ వైద్యం కొరకు 20 కిలోమీటర్లు వెళ్లకుండా, దగ్గర్లోనే వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో మా ఎమ్మెల్యేకు సమస్య చెప్పిన వెంటనే మాకు 30 పడకల హాస్పిటల్ మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ సందర్భాన్ని ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి మాట్లాడుతూ పెబ్బేరుకు త్వరలోనే సంతస్థలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా, రెవెన్యూ మినిస్టర్ దగ్గర ఫైల్ ఉంది. త్వరలోనే సంత సమస్య పరిష్కారం అవుతుంది. అయిన వెంటనే పెబ్బేరు సంతలోని రెండు రోజులు దగ్గరుండి ఉండి కంచ వేయిస్తా అని హామీ ఇచ్చారు. అదేవిదంగా పెబ్బేరు రెవెన్యూ డివిజన్ కూడా కాబోతుంది, త్వరలోనే పెబ్బేరుకు సర్కిల్ ఆఫీసు కూడా రాబోతుంది, పెబ్బేరుకు ఏ వసతులు అవకాశం ఉన్న చేయడానికి నేను సిద్ధంగా ఉన్న అన్ని ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ, హాస్పిటల్స్ సిబ్బంది, పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిఎరవెల్లి ముత్యంరావు




**పెద్దపల్లి ప్రతినిధి జూలై 16 ( తెలంగాణ పత్రిక ) తెలంగాణ :**గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ సమావేశం స్థానిక వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా యూనియన్ ధర్మారం మండల అధ్యక్షులు ఆకుల రాజయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు
అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ.జిల్లా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా పంచాయతీ నే నమ్ముకుని సేవలు చేస్తున్నారని వారికీ కనీస వేతనాలు గాని, ఉద్యోగ భద్రత గాని లేనటువంటి పరిస్థితి దాపురించిందని, ప్రతి నెల వేతనాలు రాని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి స్వయంగా జనవరి నుండి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామన్నా హామీలే నేటికి నెరవేరలేదని, గత ప్రభుత్వంలో ఇప్పటి మంత్రులు స్వయంగా కనీస వేతనాలు అమలు చేస్తానని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తానని, ఉద్యోగ భద్రత కల్పిస్తానని, 34 రోజుల సమ్మెసందర్భంగా అనేక హామీలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలని అమలు చేస్తుందన్నారు.గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 ద్వారా నైపుణ్యం లేని పనులు చేయించడం వల్ల రాష్ట్రంలో 200 పైన కార్మికులు చనిపోయారని, ఇన్సూరెన్స్ సౌకర్యం లేక ఆ కుటుంబాలు వీధిన పడ్డాయని, పంచాయతీలలో దాదాపు 90 శాతం దళితులని వివక్షతతో మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయకుండా ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తుందని 51 జీవో సవరించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని పర్మినెంట్ చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా అనేక సమ్మెలు, పోరాటాలు, ధర్నాలు చేస్తున్నా నిప్పుల మీద నీళు చల్లిన విధంగా వేతనాలు చెల్లిస్తున్నారని, ఇచ్చే వేతనాలు కూడా 9,500 అందరికీ అందడం లేదని, ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని ముఖ్యమంత్రి స్వయంగా మా యూనియన్ తో చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రంలో అనేక మార్పులు తీసుకొస్తానన్న ప్రభుత్వం మా గ్రామ పంచాయతీ కార్మికులలో మార్పు రావాలంటే మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయడానికి మా యూనియన్ తో పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులతో చర్చలు జరిపించి,నూ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా,జిల్లా కమిటీ సభ్యులు తిట్ల శ్రీనివాస్,రామచందర్, జంగాపల్లి నరేష్,పైడిపల్లి నాగరాజు,శంకర్,కనుకయ్య,నరేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర సహాయ మంత్రి గౌరవ శ్రీ హర్ష్ మల్హోత్రా




**వాంకిడి జూలై 16 (తెలంగాణ పత్రిక) :**వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణా, మరియు రహదారుల శాఖ మాత్యులు గౌరవ శ్రీ హర్ష్ మల్హోత్రా గారు ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు శ్రీమతి గౌరవకోవ లక్ష్మి గారు మరియు జిల్లా పాలనాధికారి వెంకటేష్ ధోత్రే గారితో కలిసి సందర్శించారు. ఆసుపత్రి లోని అన్ని విభాగాలను స్వయంగా పరిశీలించి రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సదుపాయాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బంది ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అలాంటప్పుడే వాటిని సులభంగా పరిష్కారించడానికి అవకాశం ఉంటుందని గౌరవ కేంద్ర మంత్రి గారు రోగులతో అన్నారు. ఔషధ గదిలో ఔషధ వివరాలను పరిశీలించిన మంత్రి,
ప్రభుత్వం అన్ని రకాల మందులను అందిస్తున్నది కాబట్టి ప్రతి ఔషధం ఔషధీ ప్రకారం రోగులకు అందజేయాలని , వైద్యులు, నర్సులు అందుబాటులో ఉండి సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులను మెరుగైన వైద్యం అందించి రోగులతో మర్యాదగా మెలగాలని సూచించారు. సీజనల్ వ్యాధుల ,విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అనంతరం ఆస్పత్రిలో ఎంతమంది వైద్యులు, నర్సులు ఉన్నారు.మరియు ఇతర సిబ్బంది ఎంత మంది పని చేస్తున్నారని ఆసుపత్రి వైద్యుడుని ఉప్రే వినయ్ కుమార్ గారిని అడిగి తెలుసుకుని, వైద్యుల ,సిబ్బంది హాజరు పట్టిక మంత్రిగారు పరిశీలించారు. ఆసుపత్రిలో మొత్తం తిరిగి చూసి ఆసుపత్రిలో ప్రాగణం లో పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్త పడాలని ఆసుపత్రి ప్రాంగణాన్ని ,చుట్టు పక్కలను శుభ్రంగా ఉంచాలని వైద్యులకు సూచించారు.ప్రస్తుత ఆసుపత్రి భవనం శిథిలావస్థలో ఉంది కావున కొత్తగా నిర్మించిన ఆసుపత్రి భవనాన్ని త్వరిత గతిన ప్రారంభించేటట్లు చర్యలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారి వెంకటేష్ ధోత్రే గారిని ఆదేశించారు.ఆయనతోపాటు జిల్లా అదనపు పాలనాధికారి దీపక్ తీవారి (స్థానిక సంస్థలు) గారు, జిల్లా అదనపు ఎస్పీ చిత్తరంజన్ ఐ.పి.ఎస్ గారు, సంబంధిత జిల్లా అధికారులు మండల తహశీల్దార్ డి.కవిత గారు,
ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ గారు, సిఐ చంద్రశేఖర్ గారు, ఎస్సై ప్రశాంత్ గారు,కార్యదర్శి శివకుమార్ రెవిన్యూ , గ్రామ పంచాయతీ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. బహుళ ప్రయోజన కేంద్రం ప్రారంభంమండలంలోని లింబు గూడలో కేంద్ర ప్రభుత్వం 60 లక్షల నిధులతో నిర్మించిన బహుళ బహుళ ప్రయోజన కేంద్రాన్ని కేంద్ర సహాయ మంత్రి గౌరవ శ్రీ హర్ష్ మల్హోత్రా గారు ప్రారంభించారు. గిరిజన తెగ గ్రామాల్లో విద్య, వైద్యం ఇతర సేవలను ఒకే భవనంలో అందించేందుకు బహుళ ప్రయోజన కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో 1000బహుళ ప్రయోజన కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని దేశంలో గిరిజన మరియు ఇతర వర్గాలకు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని దేశం లో గిరిజనుల కోసం అనేక సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని ఆయన విలేకరులతో వెల్లడించారు.కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర , జిల్లా మరియు మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని రోడ్డుపై ధర్నా చేసిన రైతన్నలు







**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 16 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పంట పొలాలకు విద్యుత్ సరఫరా అందడం లేదంటూ కామరెడ్డి, సిద్దిపేట ప్రధాన రహదారిపై ధర్నాకు దిగిన రైతన్నలు
బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని చేపట్టిన ధర్నాకు బిఆర్ఎస్, బిజెపి మండల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గంభీరావుపేట మండల కేంద్రంలో పంట పొలాలకు విద్యుత్ సరఫరా గతంలో మాదిరిగా ఇవ్వకుండా సెస్ అధికారులు కోతలు విధించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు లో వోల్టేజ్ తో మోటార్లు,స్టార్టర్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో దుక్కి పొలాలు వేసిన నాట్లు ఎండిపోతున్నాయని తెలిపారు నీరు లేక పంట సాగును మొదలు పెట్టలేదని దుస్థితి వచ్చిందని తెలిపారు. విద్యుత్ అంతరాయం ఇలాగే ఉంటే మండలంలో వారి నాట్లు వేయకుండా బీడు భూములుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇస్తున్న 18 గంటల ఉచిత విద్యుత్ ను నిరంతరాయంగా ఇవ్వాలని ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు.విద్యుత్ అంతరాయం ఇలాగే కొనసాగితే రైతులందరం కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నా ప్రాంతానికి సెస్ ఏఈ ఆనంద్ కుమార్ చేరుకొని రైతుల సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రకటించిన విధంగా అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బంగారుపై రుణాలు ఇవ్వాలని యూనియన్ బ్యాంక్ ముందు సిపిఐ నాయకుల నిరసన



**వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక జులై 16:** బంగారు ఆభరణాల పై రుణాలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో రైతులు అమరచింత యూనియన్ బ్యాంకు ముందు బుధవారం నిరసన తెలిపారు. గత 20 రోజులుగా రైతులు, ఖాతాదారులు వివిధ అవసరాలపై రుణాల కోసం బ్యాంకు చుట్టూ తిరుగుతున్నారని సిపిఐ పట్టణ మాజీ కార్యదర్శి భాస్కర్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు పై రుణాలు ఇస్తామని ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తున్న యూనియన్ బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వాలంటే మాత్రం జాప్యం చేస్తున్నారని అన్నారు. అసలే వ్యవసాయానికి పెట్టుబడుల కాలం రైతులకు సీజన్ దాటిపోతుందని ఆందోళన చెందుతున్న బ్యాంకు అధికారులు చలనం లేదని ఆరోపించారు. బ్యాంకులో రుణాలు ఇవ్వకపోవడంతో రైతులు బయట అధిక వడ్డీలకు తీసుకొని ఇబ్బందుల గురవుతున్నారని ఇప్పటికైనా బ్యాంకు అధికారులు స్పందించి బంగారుపై రుణాలు ఇవ్వాలని అలాగే క్రాప్ లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం బ్యాంకు మేనేజర్ రామకృష్ణతో సిపిఐ నాయకులు సమస్యపై చర్చించారు. యూనియన్ బ్యాంకుకు అధికంగా ఖాతాదారులు ఉన్నారని గోల్డ్ లోన్ కోసం ఎక్కువగా దరఖాస్తుల వస్తున్నాయని పౌచ్'లు లేకపోవడంతోనే రుణాలు ఇవ్వడం లేదని మేనేజర్ రామకృష్ణ సిపిఐ నాయకులతో అన్నారు. పౌచులను తెప్పించి రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మేనేజర్ కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం నాయకులు ఎర్రన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య లు సమన్వయంతో పరిష్కరించుకోవాలి

- విద్యుత్ శాఖ తో స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలకు
- నిర్వహించిన కన్వర్జెన్స్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ప్రతినిధి జూలై 16 ( తెలంగాణ పత్రిక ) :**జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్న చిన్న చిన్న విద్యుత్ సమస్యలను స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యుత్ శాఖ తో స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలకు నిర్వహించిన కన్వర్జెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నూతనంగా వేసే విద్యుత్ లైన్ల ట్రాన్స్ ఫార్మర్ రోడ్డు పై రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్థానిక సంస్థ అధికారులతో సమయం తీసుకుంటూ లూజ్ వైర్, రస్టెడ్ విద్యుత్ స్తంభాలను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు విస్తరణ, డ్రైయిన్ నిర్మాణం వంటి వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన చోట విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్ పనులు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ ఈ గంగాధర్ విద్యుత్ శాఖ అధికారి, డిపిఓ వీర బుచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ లు వెంకటేష్ ,రమేష్, వెంకన్న, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపి వినతి పత్రం అందజేసిన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 16 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే సమావేశాన్ని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు బహిష్కరించి బుధవారం రోజున నిరసన తెలిపారు. మండల పరిషత్ కార్యాల యం ఆవరణలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల మూడు నెలలుగా వేతనాలు రాక కుటుంబ పోషణ భారంగా మారిందని, పిల్లలకు బుక్స్ కొనడానికి స్కూల్ ఫీజు చెల్లించడానికి కూడా డబ్బులు లేవని ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ వేతనాలు ఇప్పించగలరని, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో రాజేందర్, ఏపీఓ అరుణ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల శంకర్, కంటే ఎల్లం, దేవయ్య, అనిల్, శ్రీనివాస్, రాజం, రవికుమార్ తో పాటు పలువురు ఫీల్డ్ అసిస్టెంట్ల పాల్గొన్నారు.

# పట్టుబట్టింది ఎంబిబిఎస్ కొట్టింది పల్లె నుండి పెద్ద డాక్టర్ గా కంచు హరిప్రియ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 16 (తెలంగాణ పత్రిక) :** అన్నపురెడ్డిపల్లి : పట్టుబట్టి పల్లె నుండి పట్టణంకి వెళ్లి చదువుకొని నీట్ ఫలితాల్లో సత్తా చాటింది రజపురం గ్రామానికి చెందిన కంచు హరిప్రియ.మండల పరిధిలోని రాజపురం గ్రామానికి చెందిన కంచు వెంకటేశ్వరావు,వెంకటకుమా కుమార్తె హరిప్రియ జూన్ 14వ తేదీన విడుదల అయిన నీట్ ఫలితాల్లో 443 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 2334 జాతీయ స్థాయిలో 132582 ర్యాంకుతో ఎంబీబీఎస్ సీట్ సాధించడంతో ఆమె తల్లితండ్రులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.తల్లితండ్రులు ఎన్నో కష్టాలు పడి వారు కుమార్తెను పదవతరగతి వరకు సత్తుపల్లిలో ఇంటర్ ఖమ్మం కాలేజీలో చదివించి ఒక్క సంవత్సరం లాంగ్ టర్మ్ కోచింగ్ కు పంపించి కూతురు చిన్న నాటి కల ఎంబీబీఎస్ కోరికను తీర్చినారు.పల్లెలో పుట్టి పెరిగి ఓ మారు మూల గ్రామం రాజపురం నుండి తొలి మహిళా ఎంబిబిఎస్ సీటు సాధించిన బాలిక గా ఆమెకు పలువురు స్నేహితులు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.గ్రామంలో కొంత మంది ఆడపిల్లలకు అంచదువు ఎందుకు అని వాధించిన తండ్రి వెంకటేశ్వరావు తన కుమార్తెను ఓ డాక్టర్ గా ఎప్పటకి అయిన చూస్తా అని మనో ధైర్యం కోల్పోకుండా పట్టుబట్టి చదివించి రాష్ట్ర స్థాయిలో 2334 ర్యాంకు రావడంతో పేదరికం ఆడపిల్లకు చదువు ఎందుకు అన్నవారకి ఆమె సాధించిన ర్యాంక్ ఎంతో సంతోషంగా వుందని హర్షం వ్యక్తం చేశారు.గ్రామంలో తొలి మహిళా డాక్టర్ గా మరో నాలుగు సంవత్సరాల్లో రానుండటంతో ఆమెకు పలువురు అభినందనలు తెలియజేశారు.ఎంబిబిఎస్ పూర్తి అయిన తరువాత స్వగ్రామం కోసం పెద ప్రజల కోసం వైద్య సేవలు అందిస్తానని హరిప్రియ తెలియజేసింది.

# కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్ జులై 16 (తెలంగాణ పత్రిక ):-**హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్లోని శుభోదయ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో భూగర్భ డ్రైనేజ్ సదుపాయం ఏర్పాటు చేసి చాలా కాలం గడవడంతో పలు చోట్ల డ్రైనేజ్ మ్యాన్ హెూల్స్ ధ్వంసమై దూర్వస తో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని తెలపడం తో కార్పొరేటర్ వెంటనే సంబంధిత జలమండలి సిబ్బందితో శుభోదయ కాలనీ భూగర్భ డ్రైనేజ్ మాన్ హెూల్స్ మరమ్మతులు జరిపించాలని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో కాలనీవాసులు గాఫర్,సత్యనారాయణ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల్లో కోతలు పెట్టొద్దు సిఐటియు డిమాండ్



పోతంగల్ తెలంగాణ పత్రిక జులై 16 :పోతంగల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించే క్రమంలో కార్మికులు అత్యవసర పరిస్థితుల్లో రెండు రోజులు విధుల్లోకి రాలేకపోతే అధికారులు వేతనాల్లో కోతలు పెడుతున్నారని, వెంటనే కోతలు పెట్టిన డబ్బులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు నన్నేసాబ్, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్ డిమాండ్ చేశారు. బుధవారం పోతంగల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. అత్యవసర పరిస్థితిలో కార్మికులకు నెలకు మూడు రోజులు వేతనంతో కూడిన సెలవులు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండలాధ్యక్షుడు అర్జున్, నాయకులు సునీత, నాగేష్, కార్మికులు సాయవ్వ, గంగామణి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## అమరచింతలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జులై 16: అమరచింత మున్సిపాలిటీ పరిధిలో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో 8వ వార్డులో లబ్ధిదారులైన టువంటి వాళ్ళ ఇంటిదగ్గర భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు శ్రీలన్ గౌడ్ పాల్గొన్నారు, వారితో పాటు అమరచింత మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి , అమరచింత పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్ ,యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు శ్యాం కుమార్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జయప్రకాష్ , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి ,మక్తల్ నియోజకవర్గ సోషల్ మీడియా కార్డినేటర్ తోఫీక్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎక్స్ ఎంపీటీసీ మహంకాళి విష్ణు, వెంకటేశ్వర రెడ్డి, ఎక్స్ ఎం పి టి సి తిరుమల యాదవ్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీధర్, రవికాంత్ ,మోహన్, మమతా మోహన్, ఆశు రాకేష్ గౌడ్, వీరేశ్ గౌడ్, పాషా, బాలరాజు ఇస్మాయిల్, అబ్దుల్, శ్రీరామ నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలస్యంగానైనా సూర్య వార్తకు స్పందన



నేరేడుచర్ల: బిజూలై 16 (తెలంగాణ పత్రిక) :ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తుంటే అనువైన ప్రాంతంలో ప్రభుత్వ స్థలం లేని చోట దాతలు ముందుకు వచ్చి స్థలాలు ఇచ్చి పాఠశాల భవన నిర్మాణాలు జరుపుతుండగా వాటిని అన్యాక్రాంతం చేస్తున్నారు కొందరు ఆక్రమణదారులు. మునిసిపాలిటీ పరిధిలోని నరసయ్య గూడెం గ్రామంలో మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దాతల స్థల సహకారంతో విద్యాశాఖ నిర్మాణం చేపట్టగా కొన్ని సంవత్సరాల అనంతరం బడికి వెళ్లే బాటను కొందరు అన్యాక్రాంతం చేయగా దారి లేదన్న కారణంతో అదే గ్రామంలో కిరాయికి భవనం తీసుకొని పాఠశాల నడిపిస్తూ ఉండడంతో ఆ పాఠశాలలోని కిటికీలు తలుపులు దొంగల పాలు కాగా గొర్లకు, మేకలకు, బర్లకు ఆవాసంగా మారింది.గత సంవత్సరం డిసెంబర్ నెలలో సూర్య దినపత్రిక ఇట్టి విషయాన్ని వెలుగులోకి తీసుకురాగా బుధవారం నాడు ఆలస్యంగా నైనా స్థానిక ఎమ్మార్వో సైదులు పాఠశాల కు వెళ్లే దారి సమస్యను పరిష్కరించే దిశగా ఆ గ్రామ పెద్దలు కంప సాటి అంజయ్య , సోమేశ్వర్ , లక్ష్మీనారాయణ లతో కలిసి పాఠశాల ప్రాంతాన్ని సందర్శించి గతంలో దారి ఉన్న ప్రాంతం లో ప్రస్తుతం ఉన్న రైతులను పిలిచి మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

## సాయి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్ జూలై 16 (తెలంగాణ పత్రిక):-హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం హయత్ నగర్ జాతీయ రహదారికి ఆనుకోని ఉన్నటువంటి పాత రోడ్ సాయి కాలనీ ప్రధాన రోడ్ మార్గం లో జలమండలి అధికారులతో కలసి రోడ్ ప్రధాన మార్గం లో ఉన్నటువంటి భూగర్భ డ్రైనేజ్,మంచి నీటి పైప్ లైన్ వ్యవస్థను పరిశీలించడం జరిగింది.అదేవిధంగా పరిసరాల్లో ఉన్నటువంటి కాలనీవాసులను కాలనిలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రాజు,సూపర్వైజర్ బాలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగాదలో సీఎంఆర్ఎఫ్ చేక్కుల పంపిణీ చేసిన పర్ష హన్మాండ్లు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 16 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని శ్రీగాధ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీనీ బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీగాద గ్రామంలో ఐదు మందికి ఒక లక్ష 72,500 సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుంది అన్నారు చెక్కులు మంజూరు కి కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి ప్రత్యేకతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బద్దెల రాజు కల్వకుంట లక్ష్మణరావు భగవంతురావు గోపాలరావు.. నాయకులు శ్రీనివాస్ గౌడ్. నర్సింలు పర్స శ్రీనివాస్ స్వామి కాష గౌడ్ సిద్దా గౌడ్.. నారా గౌడ్.వెంకట్ గౌడ్ అంజా గౌడ్ మల్లేశం కత్తుల పెద్దబాబు,ప్రభాకర్.కిషన్.జలపతిరావు తదితరులు పాల్గొన్నారు

## క్రీడా స్కూల్లో సీట్ సాధించిన శాన్విక




ఇల్లంతకుంట జూలై 17 తెలంగాణ పత్రిక :ఇల్లంతకుంట మండలం సిరికొండ గ్రామానికి చెందిన శాన్విక ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయిలో స్పోర్ట్స్ లో సెలెక్ట్ అయి స్పోర్ట్స్ స్కూల్ లో సీట్ సాధించిందని మండల విద్యాశాఖ అధికారి శ్రీ చెప్యాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పోర్ట్స్ లో రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయి క్రీడాస్కూల్ లో సీట్ సాధించిందని శాన్వికను ఆదర్శంగా తీసుకుని క్రీడలలో రాణించాలని కోరారు

# మేం ప్రకృతి ప్రేమికులం పుడమి నాయకులం

- ఈ భూమిని నేలను, గాలిని, కలుషితం కాకుండా కాపాడుకుంటాం
- యంగ్ ఎర్త్ లీడర్స్,స్కూల్ ఎర్త్ క్లబ్స్




జులై 16 (తెలంగాణ పత్రిక)గరిడేపల్లి : మేం ప్రకృతి ప్రేమికులం పుడమి నాయకులం,ఈ భూమిని నేలను, గాలిని, కలుషితం కాకుండా కాపాడుకుంటాం " అని నూతనంగా ఎన్నికైన యంగ్ ఎర్త్ లీడర్స్,స్కూల్ ఎర్త్ క్లబ్ నాయకులు అన్నారు. బుధవారం గరిడేపల్లి మండల కేంద్రంలో గడ్డిపల్లి గ్రామం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో పుడమి నాయకులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డా. ప్రసన్న కుమారి పాల్గొని మాట్లాడుతూ పర్యావరణం లో అనేక రకాల మార్పులు జరుగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఎన్నో రకాల కంపెనీలు వచ్చి పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాయని దానివల్ల మానవ మనుగడే గతితప్పిపోతుందని మనం చాలా ప్రమాదకరమైన స్థితిలో ఉన్నామని రానున్న రోజుల్లో ఆక్సిజన్ కోసం యుద్ధాలు జరిగే అవకాశం ఉందని పర్యావరణాన్ని కాపాడుకొని ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదామని, మొక్కలను పెంచడం పాఠశాల నుంచే ప్రారంభించి మన గ్రామాన్ని గ్రీన్ విలేజ్ గా, గ్రీన్ పట్టణాలుగా తీర్చిదిద్ది భవిష్యత్ తరాలకు పచ్చదనాన్ని స్వచ్ఛమైన ఆక్సిజన్ ని అందించే బాధ్యత మీదే అని అన్నారు. అనంతరం మదర్ ట్రీ డిక్లరేషన్ చేసి, బేస్ లైన్ సర్వే చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన పుడమి నాయకులు మా వంతుగా పాఠశాలలో మా ఇళ్ళలో మా చుట్టుపక్క ప్రదేశాలలో మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడటంలో మా వంతు కృషి చేస్తామని, ప్లాస్టిక్ నిషేధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. నాగరాజు, విష్ణువర్ధన్, శ్రావణ్ కుమార్, శివకృష్ణ, మల్లికార్జున్ రెడ్డి, ప్రమీల, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, కత్తి కోటయ్య, స్కూల్ ఏర్త్ క్లబ్, ఎంగ్ ఎర్త్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యయత్నంకి ప్రయత్నించిన లక్ష్మీదేవిపల్లి తాజా మాజీ సర్పంచ్ భర్త

- పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర (తెలంగాణ పత్రిక జూలై 16) :గంగాధర మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ విజయలక్ష్మి భర్త రవి గత బీఆరెస్ ప్రభుత్వ హయం లో గ్రామభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పనులు చేయించారుఆనాటి బిఆరెస్ ప్రభుత్వం వారికి సకాలం లో బిల్లులు చెల్లించక పోవడం వల్ల అప్పులు తెచ్చి పనులు చేసిన సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఈ నేపథ్యం లో చేసిన పనులకు ఆనాటి బిఆరెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా మోసం చేసిందని ఆర్థిక ఇబ్బందులు భరించలేక తీవ్ర మనస్థాపం చెంది నిన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆసుపత్రిలో చకిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చు స్వయంగా బరిస్తానని వారి కుటుంబ సభ్యులకు చెప్పి ధైర్యం నింపారు వారికి ఏ సమస్య వచ్చిన తనను కుటుంబ సభ్యుడిగా బావించి చెప్పాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారుసర్పంచులకు చెల్లించే బిల్లుల విషయం లో ఆనాటి బిఆరెస్ పార్టీ అనుసరించిన నీచమైన విధానాల వల్లే ఈరోజు సర్పంచులు అప్పుల ఊబిలో చిక్కుకు పోయారు బిల్లులు చెల్లిస్తాం పనులు చేయండి అని ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం సర్పంచులను ఆర్థికంగా వాడుకుని వారికి బిల్లులు ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ బిఆరెస్ పార్టీ అని తీవ్రంగా విమర్శలు చేశారు,

## మహానంది అవార్డు గ్రహీతలకు సన్మానం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 16 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్ ను గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండల కమిటీ బుధవారం ఘనంగా శాలువాలతో సన్మానించారు. మల్లేశం యాదవ్ ఇటీవల తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో మహానంది అవార్డు సొంతం చేసుకున్నాడు. దీంతో యాదవ మండల కమిటీ ఆయనను శాలు వాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోగు లింగం యాదవ్ పెద్దవేణి వెంకట్ యాదవ్ కొండి దేవేందర్ యాదవ్ ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్ శ్రీకాంత్ యాదవ్ శ్రావణ్ యాదవ్ రాజు యాదవ్ మల్లయ్య యాదవ్ అన్వేష్ యాదవ్ యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు,బెల్టులు పంపిణీ



యాచారం జులై 16 (తెలంగాణ పత్రిక):- యాచారం మండల పరిధిలోని తక్కళ్ల పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు చింత పట్ల గ్రామానికి చెందిన పదవ తరగతి 2006-07 బ్యాచ్,ఎస్సి జెసి 2007-09 ఇంటర్ బై పిసి బ్యాచ్ వారు విద్యార్థులకు ఐడి కార్డులు,బెల్టులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి పాండు రంగారెడ్డి హాజరై,మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు నరసింహ,పంచాయతీ కార్యదర్శి గోపాల్,ఎస్ఎంఎస్సి చైర్మెన్,టీచర్లు,అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర





తెలంగాణ పత్రిక/ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు. బుధవారం జిల్లాలోని తిర్యాణి మండలం సుంగాపూర్ గ్రామంలోని శాటిలైట్ సెంటర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి జన్ మన్ పథకం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మీ లతో కలిసి హాజరు కాగా గిరిజనులు సాంప్రదాయ గుస్సాడీ నృత్యం ద్వారా స్వాగతం పలికారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సాటిలైట్ సెంటర్ పాఠశాల ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పి.వి.టి.జి.ల సాంప్రదాయ దేవతల పటాలకు, శాటిలైట్ సెంటర్ పాఠశాల స్థల ప్రదాత టేకం భీమ్ పటేల్ విగ్రహాలకు పూజలు చేసారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో భాగంగా పి.వి.టి.జి.ల కొరకు ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆధార్ కార్డులు లేని వారిని గుర్తించి వెంటనే ఆధార్ కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఆర్థిక అక్షరస్యత స్టాల్ పరిశీలించి ఆదివాసి గిరిజనులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం చేపట్టే ప్రధానమంత్రి జీవనజ్యోతి, అటల్ బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ముద్ర రుణాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ బ్యాంకు లింకేజీలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద పి.వి.టి.జి. గిరిజనులకు 11 రకాల వ్యాధుల పరీక్షలు నిర్వహించి వ్యాధి తీవ్రతను గుర్తించి అవసరమైన మందులు, శాస్త్ర చికిత్సలు అందించాలని, పి.వి.టి.జి. గ్రామాలలో మొబైల్ యూనిట్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పి.వి.టి.జి. గ్రామాలలో బహుళార్థక ప్రయోజన కేంద్రాల నిర్మాణాలు చేపట్టి ఒకే దగ్గర గిరిజనులకు సేవలు అందే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మత్స్య సంపద అభివృద్ధి దిశగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద 2 కోట్ల 50 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. తిర్యాణి మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ గా గుర్తించడం ద్వారా పి.వి.టి.జి. గ్రామాలలో రహదారులు, త్రాగునీరు, వైద్య సేవలు బహుళార్థక ప్రయోజన కేంద్రాల నిర్మాణాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి సంకల్పం గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి దిశలో ముందుకు సాగుతుందని తెలిపారు. బేటి బచావో - భేటీ పడావో క్రింద బాలికల విద్య, రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని, పిల్లలను చదివించాలని తల్లిదండ్రులను కోరారు. సాంప్రదాయ పద్ధతి, గుస్సాడీ నృత్యం ద్వారా స్వాగతం పలికిన గుస్సాడీ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జుగా, ధర్తీ ఆబ యోజన శిబిరాలు నెల రోజుల పాటు 102 గిరిజన గ్రామాలలో సదస్సులు నిర్వహించడం ద్వారా ఆధార్ కార్డు లేని వారిని గుర్తించి ఆధార్ కార్డు కొరకు నమోదు చేసుకోవడం, జాబ్ కార్డులు లేని వారిని గుర్తించడం, జన్ ధన్ ఖాతాలు తెరవడం, జనన ధ్రువీకరణ పత్రాలు, కుల ధ్రువీకరణ పత్రాలు, మహిళా సంఘాలలో లేని వారిని గుర్తించి సంఘాలలో చేర్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రి చేతుల మీదుగా ఆధార్ కార్డులు, జాబ్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు, జన్ ధన్ ఖాతా పుస్తకాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేషరావు, పంచాయతీరాజ్ ఈ. ఈ. కృష్ణ, జిల్లా అధికారులు, మండల తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేష్ సంబంధిత శాఖల అధికారులు గిరిజనులు పాల్గొన్నారు.

# మరోసారి సిట్ ముందుకు ప్రభాకర్..




హైదరాబాద్, జులై 16: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం జరిగింది. ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును మరోసారి విచారించారు సిట్ అధికారులు. ఈరోజు (బుధవారం) ఉదయం సిట్ అధికారుల ముందు ఏడోసారి విచారణకు హాజరయ్యారు ప్రభాకర్ రావు. ఈసారి విచారణలో పలు కీలక అంశాలను ప్రస్తావిస్తూ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభాకర్ రావు మూడు సెల్ ఫోన్స్‌ను వాడినట్లు గుర్తించారు. ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. తన వ్యక్తిగతమైన మొబైల్స్‌ను సిట్‌కు అందజేయాలని గతంలోనే సిట్ ఆదేశాలు ఇస్తూ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే కేవలం ఒక మొబైల్‌ను మాత్రమే సిట్ అధికారులకు ప్రభాకర్ రావు అందజేసినట్లు తెలుస్తోంది. సిట్‌కు ఇచ్చిన మొబైల్‌లో డేటా క్లియర్ చేసి ఇచ్చినట్లు సిట్ గుర్తించింది. మరో రెండు మొబైల్స్ అమెరికాలో మర్చిపోయి వచ్చానని అధికారులకు ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం.2023, నవంబర్‌లో ఫోన్ ట్యాపింగ్ జరిగింది. దాదాపు 618 మంది రాజకీయ నేతల ఫోన్లను ట్యాప్ చేశారు. ఈ క్రమంలో 2023 ఎన్నికల సమయంలో వాడిన ఫోన్‌ను అప్పగించాలని సిట్ అధికారులు ఆదేశించారు. అయితే కేవలం ఒక్క మొబైల్‌ను మాత్రమే సిట్ అధికారులకు ఇచ్చారు ప్రభాకర్. అందులోని డాటాను మొత్తం క్లియర్ చేసి ఇచ్చినట్లు సమాచారం. ఇక.. 2023 నవంబర్‌లో జరిగిన ట్యాపింగ్ వ్యవ హారంపై ప్రభాకర్‌ను సిట్ అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నా రు. నిన్న, ఈరోజు జరిగిన విచారణలో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చిట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజకీయ నే తలు ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ప్రభాకర్ రావును సిట్ ప్రశ్నిస్తోంది.